# సాక్షి 24|7

వికారాబాద్

శనివారం 6-1-2018


(Dwaraka) https://t.me/telugudailynews



బాధ్యతలు స్వీకరిస్తున్న సయ్యద్ ఉమర్ జలీల్

## కొలువుదీరిన కొత్త కలెక్టర్

- అందరికీ సంక్షేమం
- అన్నిరంగాల్లో జిల్లాను ముందుంచుతాం
- పర్యాటక అభివృద్ధిపై దృష్టిసారిస్తాం
- వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు కృషి
- కలెక్టర్‌గా సయ్యద్ ఉమర్ జలీల్

ఏ సమస్య ఉన్నా ప్రజలు ధైర్యంగా తన వద్దకు రావచ్చని కలెక్టర్ ఉమర్ జలీల్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. పారదర్శకమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

సాక్షి, వికారాబాద్:

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులకు అందేలా చూస్తానని కలెక్టర్ సయ్యద్ ఉమర్‌జలీల్ అన్నారు. నూతన కలెక్టర్‌గా శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. పేదలు, మధ్యతరగతి ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా చూస్తామని చెప్పారు. తనకు ఎస్సీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, రెవెన్యూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండేలా శక్తివంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తామని స్పష్టంచేశారు. వికారాబాద్‌లో గ్రీనరీని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపడుతామని వెల్లడించారు. జిల్లాలో అనంతగిరి అడవులు, కోట్‌పల్లి ఉన్నందున పర్యాటక అభివృద్ధిపై దృష్టిసారిస్తామన్నారు. ఎక్కువ శాతం ప్రజలు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారని,

మిగతా 2వ పేజీలో ▶



- ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు 80 వేల మంది
- జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు 180
- ఒక్కో విద్యార్థికి రూ.8 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు
- మెజార్టీ విద్యాలయాల్లో వసతులు కరువు

## అమలయ్యేనా?

- ఫీజులు పెంచొద్దని ప్రభుత్వ ఆదేశం
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు
- చదువుల ఖర్చులు భారమయ్యాయంటున్న తల్లిదండ్రులు

కొత్త నిబంధనలు విడుదలయ్యే వరకూ ప్రైవేటు స్కూళ్లలో ఫీజులు పెంచకూడదంటూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీచేసింది. మళ్లీ ఉత్తర్వులు ఇచ్చే వరకు 2018– 19 సంవత్సరానికి గాను ఈ ఏడాది (2017–18)లోని ఫీజులే వర్తిస్తాయని పేర్కొంది. అయితే ఎవరి అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు ఈ విషయాన్ని ఎంతవరకు సీరియస్‌గా తీసుకుంటాయనేది జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అబాకస్, ఐఐటీ, త్రిపుల్ ఐటీ సిలబస్ పేర్లతో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపలున్నాయి. ఇదిలా ఉండగా నిబంధనల మేరకే ఫీజులు వసూలు చేస్తున్నామని, పెరిగిన ఖర్చులు, వేతనాల చెల్లింపుతో పాఠశాలల నిర్వహణ కష్టంగా మారిందని ప్రైవేటు స్కూళ్ల యాజమాన్య సంఘం ప్రతినిధులు చెబుతున్నారు.

వివరాలు 2లో ▶

### నిర్వహణ కష్టమవుతోంది

పెరుగుతున్న వ్యయానికి అనుగుణంగా ప్రభుత్వమే ఫీజులు పెంచాలి. ప్రతి సంవత్సరం పదిశాతం ఫీజుల పెంపు సబబే. పాఠశాలల నిర్వహణ వ్యయం విపరీతంగా పెరిగింది. తక్కువ ఫీజులు వసూలు చేస్తుండటంతో టీచర్లకు వేతనాలు ఇవ్వడం కూడా కష్టంగా మారుతోంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పలు ప్రైవేటు పాఠశాలలు మూతపడే అవకాశం ఉంది. అధిక ఫీజులను వసూలు చేస్తున్నారన్న ఆరోపణల్లో నిజంలేదు.

– లూయిస్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడు



## వివక్ష వీడండి

అవగాహన సమావేశంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వెంకటరత్నం, జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం
- మహిళా రక్షణకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి: జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న చట్టాలపై గ్రామగ్రామాన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం అన్నారు. మహిళలపై వివక్ష, జోగినీ వ్యవస్థను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరానికి శుక్రవారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జెడ్పీ చైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – వికారాబాద్ అర్బన్

వివరాలు 16లో ▶

## బిల్లుల చెల్లింపులో జాప్యం



సయ్యద్ మల్కాపూర్‌లో షెడ్డును పరిశీలిస్తున్న కేంద్ర బృందం

ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పశువులు, మేకల షెడ్లకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది. నిర్మాణాలు పూర్తి చేసి ఆరు నెలలు గడుస్తున్నా బకాయిలు అందకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి రైతులు ఇబ్బంది పడుతున్నారు. వందశాతం రాయితీ వస్తుందనే ఆశతో అప్పులు తెచ్చి నిర్మాణాలు పూర్తిచేశామని, ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపోవడంతో రుణం ఇచ్చిన వారినుంచి ఒత్తిడి ఎదురవుతోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

- నిర్మాణాలు పూర్తైనా అందని బకాయిలు
- జిల్లావ్యాప్తంగా రూ.2 కోట్లు పెండింగ్
- ఆందోళనలో రైతులు, కాంట్రాక్టర్లు

పరిగి:

పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు వందశాతం రాయితీపై నిధులు కేటాయించాలని నిర్ణయించిన సర్కారు.. సొంత డబ్బులతో షెడ్లు నిర్మించిన వారికి బిల్లులు అందించడంలో జాప్యం చేస్తోంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు మేకలు, పశువుల షెడ్లతో పాటు పాఠశాలల్లో వంటగదులు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించింది. ఇంత వరకు బాగానే ఉన్నా పూర్తైన నిర్మాణాలకు బకాయిలు చెల్లించేందుకు అధికారులు కార్యాయాల చుట్టూ తిప్పించుకుంటురన్నారని రైతులు, పశుపోషకులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పశువులు, మేకల షెడ్లకు ఒక్కోదానికి రూ.49 వేలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాలల్లో నిర్మించే కిచెన్‌షెడ్లకు ఒక్కోదానికి రూ.2 లక్షలు, ఉన్నత పాఠశాల్లో నిర్మించే షెడ్లకు ఒక్కోదానికి రూ.2.5 లక్షలు చెల్లిస్తామని అధికారులు తెలిపారు. రైతులు, గుత్తేదార్లు షెడ్లు నిర్మించిన వెంటనే వారివారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులు జమచేస్తామన్నారు. పశువుల షెడ్లను బావివద్ద కానీ ఇంటి వద్ద కానీ నిర్మించుకో

మిగతా 2వ పేజీలో ▶

## 'సాక్షి టీవీ' న్యూస్ రీడర్ హరికృష్ణకు స్వర్ణ పతకం




హరికృష్ణను సత్కరిస్తున్న అతిథులు

వివేక్‌నగర్: టీవీలో వార్తలు చదివే వారికి భాషపై సాధికారితతోపాటు, స్పష్టమైన ఉచ్ఛారణ, సమయస్ఫూర్తి ముఖ్యమని వక్తలు అన్నారు. ఆరాధన సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం త్యాగరాయ గానసభలో పలు టీవీ ఛానల్స్‌కు చెందిన టీవీ న్యూస్ రీడర్లు, వాయిస్ ఓవర్‌లకు స్వర్ణ పతకాలు, ఉత్తమ న్యూస్ రీడర్స్‌కు పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది.

సాక్షి టీవీ సీనియర్ న్యూస్ రీడర్ హరికృష్ణకు కోట విజయలక్ష్మి స్వర్ణ పతకాన్ని అందజేసి సత్కరించారు. సాక్షి న్యూస్‌రీడర్ నరేష్‌ను ఉత్తమ న్యూస్ రీడర్‌గా సత్కరించారు. కార్యక్రమంలో అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్ జిల్లా జడ్జి రాధారాణి, సి.ఎల్.ఎన్.గాంధి, డి.ఎం.కె. రంగారెడ్డి, జి.హనుమంతరావు, చిల్లా రాజశేఖరరెడ్డి, లోకం కృష్ణయ్య, గుదిబండి వెంకట రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, ఆర్.భగవాన్, శైలజ, కాచం సత్యనారాయణ గుప్తా, కొత్త కృష్ణవేణి, న్యూస్ రీడర్ కోట విజయలక్ష్మి, అల్పనా చౌదరి పాల్గొన్నారు. సభకు ముందు గాయకులు రమణ, టి.లలిత, టి.వి.రావు సినీ గీతాలు ఆలపించారు.

# అమలయ్యేనా?

సాక్షి, వికారాబాద్: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టడంలేదని, దీంతో తమ పిల్లల చదువులు భారంగా మారుతున్నాయని తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు. నిబంధనలకు నీళ్లొదిలి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విషయం మండల స్థాయి విద్యాధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. అయితే మళ్లీ ఉత్తర్వులు ఇచ్చే వరకు ప్రైవేట్ పాఠశాలల్లో 2018–19 సంవత్సరానికి గాను ఈ ఏడాది (2017–18)లోని ఫీజులే వర్తిస్తాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. దీంతో ఈ విషయం మరోసారి చర్చనీయాంశమైంది. ఎవరి అనుమతి లేకుండానే ప్రస్తుతమున్న ఫీజులపై ప్రైవేటు పాఠశాలలు ఏటా 10శాతం వరకు పెంచుకోవచ్చని, అంతకంటే ఎక్కువ పెంచాలనుకుంటే మాత్రం జోనల్ రుసుముల నియంత్రణ కమిటీ (జెడ్ఎఫ్ఆర్‌సీ) ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం పొందాలని డిసెంబరు 30వ తేదీన ఆచార్య తిరుపతిరావు కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. రుసుములు తగ్గించాలని కమిటీ వేస్తే పెంచుకోవాలని సిఫారసు చేయడాన్ని పేరెంట్స్ అసోసియేషన్లు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ తరుణంలో ఫీజుల వసూలులో గత సంవత్సరం విధానాలనే కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో వారిస్థాయి, ప్రజల్లో ఉన్న పలుకుబడి ఆధారంగా ఏడాదికి రూ.8 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారు. దీంతో తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కష్టమైనా సరే డబ్బు చెల్లించడానికి తల్లిదండ్రులు వెనుకాడటం లేదని తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలుచేస్తే కఠిన చర్యలు తప్పవని, పాఠశాల గుర్తింపును రద్దు చేస్తామని సర్కారు చేస్తున్న ప్రకటనలు నీటి మూటలుగానే మారాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పాఠశాలల నిర్వహణ, క్వాలిఫైడ్ టీచర్లకు వేతనాలు చెల్లింపు తదితర ఖర్చులు పెరగడం వల్ల నిబంధనల ప్రకారం ఫీజులు వసూలు చేస్తే ఏమాలకూ సరిపోవని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం నాయకులు అన్నారు. నిబంధనల ప్రకారమే ఫీజులు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని 18 మండలాల్లో 150 వరకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలుండగా, వీటిలో సుమారు 80వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.

### నిబంధనల ప్రకారం..

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రిస్తూ ప్రభుత్వం నిబంధనలను రూపొందించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వేర్వేరుగా జాబితా ప్రకటించింది. ప్రాథమిక, ప్రాథమికోన్నతస్థాయి విద్యార్థులకు (1– 7 తరగతులకు) గ్రామీణ ప్రాంతాల్లో రూ.7,800, పట్టణ ప్రాంతాల్లో రూ.9 వేలు, ఉన్నతస్థాయి విద్యార్థుల(8– 10 తరగతులు)కు గ్రామీణ ప్రాంతాల్లో రూ.10,800, పట్టణ ప్రాంతాల్లో రూ.12 వేలు వసూలు చేయాలి.

**పరిమితికి మించి ప్రయాణం..**

జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాయి. ఇందుకుగాను బస్సులు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలకు చెందిన 180 బస్సులు రవాణాశాఖ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకున్నారు. బస్సుల స్థాయి, కెపాసిటీ ఆధారంగా 24, 36, 38, 48, 52 మంది విద్యార్థులను తీసుకెళ్లాలి. ఈ పరిమితి కూడా చాలా పాఠశాలలు పాటించడంలేదనే ఆరోపణలున్నాయి. కెపాసిటీకి మించి విద్యార్థులను బస్సుల్లో ఎక్కిస్తున్నారు. ప్రతీ బస్సులో ఒక క్లీనర్ లేదా సహాయకుడు ఉండాలి. కానీ పలు స్కూళ్లకు చెందిన వాహనాల్లో డ్రైవర్ ఒక్కరే ఉంటున్నట్లు తెలుస్తోంది. పాఠశాల బస్సులను తనిఖీ చేసి చర్యలు అధికారులు కూడా చేష్టలుడిగి కూర్చున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**వసతులు అంతంతే..**

విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించాలి. కానీ చాలా స్కూళ్లలో వసతుల లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఏదైనా అగ్నిప్రమాదం జరిగినప్పుడు మంటలను ఆర్పడానికి ఫైర్‌సేఫ్టీకి సంబంధించిన పరికరాలు లేవు. కానీ వీరికి అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇస్తున్నారు. దీనికి తోడు అనేక పాఠశాలల్లో సరైన మైదానాలు లేవు. దీంతో విద్యార్థులు ఆటాపాటలకు దూరంగా ఉంటున్నారు. సైన్స్ ల్యాబ్‌లు కూడా కనిపించవు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్‌రూంలు, మధ్యాహ్నం భోజనం చేయడానికి సరిపడా డైనింగ్ హాల్స్ లేవు. ఒక్కో తరగతి గదిలో పరిమితికి మించి కూర్చోబెడుతున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో విశాలమైన గదులు, వెలుతురు, గాలి బాగా ఉండాల్సిన చోట ఇరుకు గదుల్లోనే బోధన సాగుతోంది. సరైన వెలుతురు లేకపోవడంతో అనేక మంది విద్యార్థులు కంటి సమస్యల బారిన పడుతున్నారు.

### పర్యవేక్షణ లోపంతోనే..



ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నాయి. కార్పొరేట్ స్కూళ్లలో ఏకంగా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. పరిగిలాంటి పట్టణాల్లోనూ ఉన్నత పాఠశాల స్థాయిలో ఒక్కో విద్యార్థికి రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు తీసుకుంటున్నారు. అబాకస్, ఐఐటీ, ట్రిబుల్ ఐటీ పేరుతో అదనంగా చెల్లించాలంటున్నారు. ఈ విషయంలో అధికారుల పర్యవేక్షణా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. – టి.వెంకటేశ్, పరిగి

### మంచి నిర్ణయం



ప్రైవేటు పాఠశాలల్లో పాత ఫీజులే తీసుకోవాలని ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. అయితే సంబంధిత అధికారులు దీన్ని పక్కాగా అమలయ్యేలా చూడాలి. లేదంటే ఫీజులు తక్కువ, పాత విధానం అనేది జీవోలకే పరిమితమవుతుంది. ఈ మధ్య కాలంలో ఫీజులు భారంగా మారాయి. – ముకుంద్ స్వర్ణలత, పరిగి

### ఫీజ్ చార్ట్ ప్రదర్శించాలి



ఫీజులు నియంత్రణ పేదలకు ఎంతో అవసరం. అన్ని పాఠశాలల్లో పకడ్బందీగా దీన్ని అమలు చేయాలి. ప్రతీ పాఠశాల ఎదుట ఫీజు చార్ట్ ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలి. కొన్ని కార్పొరేట్ పాఠశాలల్లో మరీ దారుణంగా ఎల్‌కేజీ నుంచే రూ.లక్షలు వసూలు చేస్తున్నారు. దీన్ని అరికట్టడంలో విద్యాశాఖ పూర్తిగా విఫలమవుతోంది. ఈ ఫీజుల విధానం వల్ల విద్య కూడా హెచ్చుతగ్గులుగా మారుతోంది. విద్యలోనూ అసమానతలు కనిపిస్తున్నాయి. – మహ్మద్ అష్రఫ్, పరిగి

# బిల్లుల చెల్లింపులో జాప్యం

▶ మొదటి పేజీ తరువాయి

వచ్చని సూచించారు. నిబంధనల ప్రకారం 5 మీటర్ల పొడవు, మూడున్నర మీటర్ల వెడల్పుతో దీన్ని నిర్మించాలి. పశువులతో పాటు మేకలు, గొర్రె లు ఉన్న వారు అర్హులేనని చెప్పారు.

**రూ.2 కోట్లకు పైగా బకాయిలు..**

జిల్లా మొత్తంలో 2,145 పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు రైతులు దరఖాస్తు చేసుకోగా.. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించారు. ఇందులో 1,453 షెడ్లకు మంజూరు అనుమతి రావడంతో ఎనిమిది నెలల క్రితం నిర్మాణాలు ప్రారంభించారు.

వీటిలో సగానికిపైగా పూర్తి చేశారు. ఇదే సమయంలో మేకల షెడ్లకు సంబంధించి 738 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా.. 575 షెడ్లకు అనుమతి వచ్చింది. వీటిలోనూ సగానికిపైగా నిర్మాణాలు పూర్తయ్యాయి. పశువులు, మేకల షెడ్లతో పాటు జిల్లాలో 168 పాఠశాలల్లో కిచెన్ షెడ్లకు అంచనాలు పంపించగా 105 షెడ్లకు అనుమతి వచ్చింది. ఇందులోనూ చాలా వరకు పూర్తయ్యే దశలో ఉన్నాయి.

ఇలా ఒక్కోచోట పనులు పూర్తయి ఆరు నెలలు కావస్తున్నా వంటగదులు, మేకల షెడ్లు, పశువుల షెడ్లకు సంబంధించిన బిల్లులు మాత్రం లబ్ధిదారులకు అందడం లేదు. జిల్లాలో మొత్తం రూ.2 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. దీనిపై అధికారులు, సిబ్బందిని ప్రశ్నిస్తే తాము బిల్లులు చేసి పంపిచామని నిధులు విడుదలవగానే నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో చేరుతాయని చెబుతున్నారు.



పరిగి మండలం నస్కల్‌లో ఓ రైతు నిర్మించిన పశువుల షెడ్డు

### అప్పులు చేసి నిర్మించుకున్నాం

గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో పశువుల షెడ్లు మంజూరయ్యాయని ఉపాధి హామీ అధికారులు చెబితే పొలం వద్ద పశువుల పాక నిర్మించుకున్నాం. ఇందుకోసం రూ.50 వేలకు పైగానే అప్పు చేశాం. నిర్మాణం పూర్తయ్యి ఆరు నెలలు దాటింది. అప్పటినుంచి ఉపాధి హామీ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నా.. బిల్లులు చేశాం.. రాసి పంపాం అంటున్నారు. కానీ అకౌంట్‌లో డబ్బులు మాత్రం పడటం లేదు. అప్పు ఇచ్చిన వాళ్లు ఒత్తిడి చేస్తున్నారు. – భీమయ్య, బసిరెడ్డిపల్లి, పరిగి మండలం

# కొలువుదీరిన కొత్త కలెక్టర్



వెల్‌కమ్ సర్.. కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జాన్సన్

▶ మొదటి పేజీ తరువాయి

వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటునకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.

**పనులు పెండింగ్‌లో ఉండొద్దు..**

పాలన పారదర్శకంగా ఉండాలని, పనులు పెండింగ్‌లో ఉంచకూడదని అధికారులను ఆదేశించారు కలెక్టర్. పలు శాఖలపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పాలనాపరంగా పలు సూచనలు చేశారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు, బాధితులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలోనూ ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకూడదని చెప్పారు. పలు సమాజికవర్గాలకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు అర్హులైన వారికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, సిబ్బందిపై ఉందని చెప్పారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు.

**అభినందనల వెల్లువ..**

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉమర్ జలీల్‌కు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. విధుల్లో చేరేందుకు తన కుటుంబసభ్యులతో కలిసి మధ్యాహ్నం 2 గంటల సమయంలో కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అప్పటికే అక్కడ వేచివున్న ఇన్‌చార్జ్ జేసీ సంధ్యారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జాన్సన్, వికారాబాద్ ఆర్డీఓ విశ్వనాథం తదితరులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. వీరిలో వికారాబాద్ ఎమ్మెల్యే బి.సంజీవరావు, పలువురు జిల్లాస్థాయి అధికారులు ఉన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

# తప్పిన పెను ప్రమాదం

- ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలిన టిప్పర్
- విరిగిపడిన స్తంభాలు, తెగిపడిన తీగలు
- గొట్టిగఖుర్దు సమీపంలో ఘటన
- గ్రామాలకు కరెంట్ కట్


ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర విరిగిపడిన స్తంభం


పునరుద్ధరణ పనులు చేపడుతున్న విద్యుత్ సిబ్బంది

**బషీరాబాద్(తాండూరు):** ఓ టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. 11 కేవీ విద్యుత్ తీగలకు టిప్పర్ తగిలి మూడు స్తంభాలు విరిగి, తీగలు తెగి రోడ్డుమీద పడ్డాయి. ఈ క్రమంలో అటువైపు ఎవరూ లేకపోవడం పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటన బషీరాబాద్ మండలం గొట్టికఖుర్దు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. బషీరాబాద్ మండలంలోని కంసాన్‌పల్లి (ఎం) గ్రామంలో అభివృద్ధి పనుల నిమిత్తం తాండూరు నుంచి టిప్పర్ (ఏపీ 27 డబ్ల్యూ 6450)లో కంకరతో వస్తోంది. పని దగ్గర టిప్పర్‌లోని కంకరను ఖాళీ చేసి జాక్ కిందకు దించకుండా డ్రైవర్ సమృద్ధి అలాగే లారీని నడిపాడు. కంసాన్‌పల్లి– గొట్టికుర్దు మధ్యన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర రోడ్డుకు ఇరువైపుల స్తంభాలకు కలిపి ఉన్న విద్యుత్ తీగలకు టిప్పర్ వెనక భాగం తగిలింది. దీంతో మూడు స్తంభాలు దబేల్‌మని విరిగిపడ్డాయి. తీగలు తెగి రోడ్డుపై పడ్డాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉన్నా బషీరాబాద్ సబ్‌స్టేషన్‌లో ఫీజులు ట్రిప్ కావడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.


ప్రమాదానికి కారణమైన టిప్పర్

విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. బషీరాబాద్ ట్రాన్స్‌కో ఎఈ సందీప్‌కుమార్, విద్యుత్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ ప్రమాదంతో బషీరాబాద్ మండలంలోని గొట్టిగఖుర్దు, గొట్టిగకలాన్, కుప్పన్‌కోట్, కుప్పన్‌కోట్‌తండా, బాద్లాపూర్, బాద్లాపూర్‌తండాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రమాదానికి కారణమైన టిప్పర్ యజమాని అన్వర్ జరిగిన నష్టాన్ని భరిస్తానని చెప్పడంతో అధికారులు విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. 12 గంటల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈ సందీప్‌కుమార్ తెలిపారు.

# మృతుల కుటుంబాలను ఆదుకుంటాం


- మంత్రి మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి
- రోడ్డు ప్రమాద మృతుల కుటుంబానికి పరామర్శ


మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి


సంకేపల్లిగూడలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**శంషాబాద్ (చేవెళ్ల):** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాధవరెడ్డి, పూర్ణచందర్‌రావు కుటుంబాలను ఆదుకుంటామని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. షాబాద్ మండలం సంకేపల్లిగూడ గ్రామానికి చెందిన కాల్వ మాధవరెడ్డి, సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన పూర్ణచందర్‌రావు టీఆర్‌ఎస్ నాయకులు. వీరు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసి శుక్రవారం వారి కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. పార్టీలో ఉన్న వీరు టీఆర్‌ఎస్‌కు ఎనలేని సేవలు అందించారని గుర్తుచేశారు. మాధవరెడ్డి, పూర్ణచందర్‌రావు మృతి పార్టీకి తీరనిలోటని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీరి వెంట టీఆర్‌ఎస్ జిల్లా యూత్ అధ్యక్షుడు పట్నం అవినాశ్‌రెడ్డి, టీఆర్‌ఎస్ షాబాద్ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శేరిగూడెం వెంకటయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు జడల లక్ష్మీ, నాయకులు రాజేందర్‌గౌడ్, ఎస్.రాజేందర్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

## చలితీవ్రతకు వృద్ధురాలి మృతి


వృద్ధురాలి మృతదేహం

**తాండూరు:** చలి తీవ్రతను తట్టుకోలేక ఓ వృద్ధురాలు మృతిచెందిన ఘటన తాండూరులో చోటుచేసుకుంది. తాండూరు రైల్వేస్టేషన్ ఆవరణలో గుర్తు తెలియని వృద్ధురాలు ఉండేది. ప్రయాణికులు ఇచ్చేది తింటూ రైల్వేస్టేషన్‌ను ఆవాసంగా చేసుకొని జీవించేది. చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ఆమె భరించలేకపోయింది. చివరికి శుక్రవారం ఉదయం చలి తీవ్రతతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి, వృద్ధురాలి ఆచూకీ కోసం ప్రయత్నించగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. మున్సిపల్ అధికారులతో కలిసి అనాథ శవంగా వృద్ధురాలి అంత్యక్రియలు నిర్వహించారు.

# కలప లారీల పట్టివేత


కలప లారీని పట్టుకున్న వీఆర్‌ఓ


కొందుర్గు: కంకణాలపల్లిలో పట్టుబడ్డ కలస లారీ

**బంట్వారం (వికారాబాద్):** కలప అక్రమంగా తరలిస్తున్న లారీని కోట్‌పల్లి ఎస్‌ఐ ఏడుకొండలు శుక్రవారం కంకణాలపల్లిలో పట్టుకున్నారు. బంట్వారం మండలం కంకణాలపల్లి శివారులో గుర్తు తెలియని వ్యక్తులు కలప అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారం పోలీసులకు అందింది. అప్రమత్తమైన పోలీసులు శుక్రవారం సాయంత్రం కలప లారీని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. లారీని అటవీ శాఖ సిబ్బందికి అప్పగించినట్లు ఎస్‌ఐ ఏడుకొండలు తెలిపారు.

**కొందుర్గు:** అనుమతి లేకుండా కలప తరలిస్తున్న లారీని అధికారులు పట్టుకున్నారు. కొందుర్గు మండలంలోని విశ్వనాథ్‌పూర్ నుంచి తరలిస్తున్న కలప లారీని శుక్రవారం వీఆర్‌ఓ శ్రావణ్‌కుమార్ పట్టుకొని పోలీసులకు అప్పగించారు. కలపను అక్కమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు సమాచారంతో అధికారులు విశ్వనాథ్‌పూర్‌కు వెళ్లి కలప లారీని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు వీఆర్‌ఓ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**శంషాబాద్:** కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్‌లోని ఖాజీగల్లి ప్రాంతానికి చెందిన మహ్మద్ అబ్దుల్ అయూబ్ (42) లారీల వ్యాపారి. కొంత కాలంగా భార్యభర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి. దీంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల వరకు ఇంట్లో నుంచి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు తలుపు తెరిచి చూశారు. అప్పటికే అయూబ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతిచెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

## విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి


మృతి చెందిన ఆవు వద్ద రైతు

**యాచారం (ఇబ్రహీంపట్నం):** విద్యుదాఘాతంతో యాచారం మండలంలోని గునుగల్ గ్రామంలో పాడి ఆవు మృతిచెందింది. గునుగల్‌కు చెందిన అచ్చెన బీరప్ప రోజుమాదిరిగానే శుక్రవారం తన పాడిపశువులను పొలంలో మేపుతున్నాడు. ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ తీగ తెగి ఆవుపై పడింది. ఆవు అక్కడిక్కడే మృతి చెందింది. రైతు ఫిర్యాదు మేరకు మండల పశువైద్యాధికారి విజయకుమార్‌రెడ్డి పరిశీలించి వివరాలు సేకరించారు. ఆవు మృతితో రైతుకు రూ.30 వేలు నష్టపోయాడని, ప్రభుత్వం ఆదుకోవాలని గునుగల్ సర్పంచ్ అచ్చెన మల్లికార్జున్ కోరారు.

## ఆస్పత్రిలో రోగి కిడ్నాప్

**శంషాబాద్ మండలం మల్కారంలో ఘటన**
**ఆలస్యంగా వెలుగులోకి**


అరుణ (ఫైల్)

**శంషాబాద్ రూరల్ (రాజేంద్రనగర్):** మానసిక వైద్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ మహిళను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంఘటన శంషాబాద్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ అహ్మద్ పాషా వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని హబ్సిగూడకు చెందిన పండరి కూతురు అరుణ (45) కొన్నేళ్లుగా మానసిక వ్యాధితో బాధపడుతోంది. దీంతో మండలంలోని మల్కారంలో ఉన్న ఆశా రిహబిలిటీ కేంద్రంలో గతేడాది నవంబర్ 9వ తేదీన చేర్పించారు. కొన్ని రోజులకు ఆరోగ్యం కుదుటపడింది. అయితే డిసెంబర్ 31తేదీన ఆస్పత్రికి జ్యోత్స్న, రాజారం అని పేర్లు చెప్పి ఇద్దరు వచ్చారు. అరుణకు చెల్లెలు, బావ వరుస అవుతామని చెప్పి ఆమెను అదే రోజు ఆస్పత్రి నుంచి తీసుకెళ్లారు. ఇదిలా ఉండగా శుక్రవారం అరుణ తండ్రి పండరి అరుణ కోసం ఆస్పత్రి వచ్చారు. ఆమెను ఇదివరకే జ్యోత్స్న అనే మహిళ తీసుకెళ్లినట్లు ఆస్పత్రి సిబ్బంది తెలపడంతో ఆయన షాకయ్యారు. ఆ పేరుతో ఎవరూ తమకు బంధువులు లేరని, అరుణ ఇంటికి రాలేదని ఆయన చెప్పడంతో సిబ్బంది అవక్కయ్యారు. ఆస్పత్రి ప్రతినిధి సాయిసుధ శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI

(Dwaraka) https://t.me/telugudailynews

వికారాబాద్ | శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

(Dwaraka) https://t.me/telugudailynews

## వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

### వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.0°/16.2°

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 18.1 | 07.2 |
| కోల్‌కతా | 22.3 | 11.1 |
| బెంగళూరు | 27.2 | 15.5 |
| ముంబై | 29.6 | 16.8 |
| చెన్నై | 29.5 | 20.5 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట |
|---|---|---|---|
| ఒంగోలు | 31.3/20.1 | తిరుపతి | 29.9/14.2 |
| కర్నూలు | 31.2/18.1 | విజయవాడ | 29.7/17.0 |
| మహబూబ్‌నగర్ | 31.2/16.6 | ఏలూరు | 29.6/19.0 |
| కడప | 31.1/15.5 | రాజమండ్రి | 29.6/19.0 |
| ఖమ్మం | 31.0/10.4 | తాడేపల్లిగూడెం | 29.6/19.0 |
| ఆదిలాబాద్ | 31.0/06.0 | నల్లగొండ | 29.6/15.2 |
| అనంతపురం | 30.7/16.2 | కరీంనగర్ | 29.6/10.7 |
| నెల్లూరు | 30.6/20.8 | హైదరాబాద్ | 29.4/13.3 |
| నిజామాబాద్ | 30.5/15.5 | రంగారెడ్డి | 29.4/13.3 |
| మెదక్ | 30.5/11.0 | కాకినాడ | 29.0/18.4 |
| వరంగల్ | 30.2/14.0 | విశాఖపట్నం | 28.2/19.2 |
| గుంటూరు | 30.0/16.2 | శ్రీకాకుళం | 27.7/15.5 |
| చిత్తూరు | 29.9/14.2 | విజయనగరం | 27.7/15.5 |

## బుల్లితెర


W

### సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం



**మూవీస్ నౌ**
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2




**హెచ్‌బీవో**
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



**స్టార్ మూవీస్**
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్




**మా మూవీస్**
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



**జీ సినిమా**
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

# నువ్వుల సాగు.. లాభాలు బాగు

- తక్కువ నీటి వినియోగంతో అధిక విస్తీర్ణంలో సాగు
- యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు
- ప్రస్తుతం పంట సాగుకు అనువైన సమయం






నవాబుపేట: ప్రస్తుతం నువ్వుల పంట సాగుకు అనువైన సమయం. తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో సాగు చేయవచ్చు. రైతులు యాసంగి పంటగా నువ్వులను సరైన యాజమాన్య పద్ధతులతో సాగు చేస్తే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని వికారాబాద్ ఏడీఏ దివ్యజ్యోతి తెలిపారు.

### యాజమాన్య పద్ధతులు

ఒక ఎకరానికి 2 కిలోల నువ్వు విత్తనం సరిపోతుంది. విత్తనాలను పది కిలోల ఇసుకలో కలిపి, చాళ్లలో విత్తడానికి ముందు విత్తనశుద్ధికి థైరాం, లేదా క్యాప్టాన్ మందు పొడిని 3 గ్రాములు కిలో విత్తనానికి కలపాలి. నువ్వులో కలుపు నివారణకు విత్తనం నాటిన రెండు రోజులలోపు పెండిమిథాలిన్ మందును 30 శాతం 1250 మిల్లీలీటర్లకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. విత్తనం వరుస వరుసకు మధ్యన 15 సెంటీమీటర్లు ఉండే విధంగా విత్తనం విత్తాలి. తెలంగాణలో శ్వేతాతిల్, రాజేశ్వరి, హీమా రకాల విత్తనాలు అనువైనవి.

### ఎరువుల యాజమాన్యం

ఎకరానికి 4 టన్నుల పశువుల ఎరువు వేయాలి. దుక్కిలో 16కిలోల నత్రజని ఎరువులు, 8 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాష్ వేయాలి. సస్యరక్షణ చర్యలు నువ్వు పంటకు ఎక్కువగా రసం పీల్చే పురుగులు, ఆకుముడత, కాయతొలుచు పురుగు, కోడు ఈగ ఆశించి నష్టపరుస్తాయి. రసం పీల్చే పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీటర్లు లేదా అసిఫేట్ 1.5 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.4 మిల్లి లీటర్లు చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఆకుముడత కాయతొలుచు, కోడు ఈగ పురుగు నివారణకు క్లోరోపైరిఫాస్ 2 మిల్లీ లీటర్లు, బైపెన్‌త్రిన్ 1 మి.లీటర్, నోవల్యూరాన్ 1 మి.లీటర్ చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

### తెగుళ్ల నివారణ

నువ్వు పంటలో ప్రధానంగా బూడిద తెగులు, అల్టానేరియా ఆకుమచ్చ తెగులు, కాండం, వేరు కుళ్లు తెగులు, వెర్రి తెగులు ఎక్కువగా ఆశించి నష్టపరుస్తాయి. బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం 500 గ్రాములు లేదా 250 గ్రాముల మైకోబ్యూటానిల్ ఒక ఎకరానికి 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు నివారణకు మ్యాన్‌కోజెబ్ 2.5 గ్రాములు ఒక లీటర్ నీటితో లేదా కర్బండిజం ఒక గ్రాము ఒక లీటర్ నీటితో కలిపి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. వెర్రి తెగులు రసం పీల్చే పురుగుద్వారా వ్యాప్తి చెందుతుంది. ఇది సోకిన మొక్కలు కనిపించిన వెంటనే పీకి కాల్చివేయాలి.

### తక్కువ నీటితో నువ్వు పంట సాగు



రైతులు నువ్వుల సాగు చేపడితే మంచి లాభాలు సాధించవచ్చు. వరి సాగుకు అధికంగా నీరు వాడాల్సి ఉంటుంది. మెట్ట పంటల సాగు వల్ల తక్కువ నీరు అవసరం ఉంటుంది. నువ్వుల పంటకు పెట్టుబడులు తక్కువ అవసరం. యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చు. – వికారాబాద్ ఏడీఏ దివ్యజ్యోతి



**చికెన్ (సుగుణ)**

| స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|
| 170 | 190 |

## తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాం.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

**గదుల వివరాలు:**

| | | |
|---|---|---|
| ఉచిత గదులు | – | ఖాళీ లేవు |
| రూ.50 గదులు | – | ఖాళీ లేవు |
| రూ.100 గదులు | – | ఖాళీ లేవు |
| రూ.500 గదులు | – | ఖాళీ లేవు |

**సేవలు**

| | | |
|---|---|---|
| సహస్ర దీపాలంకరణ | – | ఖాళీ లేవు |
| వసంతోత్సవం | – | ఖాళీ లేవు |
| ఆర్జిత బ్రహ్మోత్సవం | – | ఖాళీ లేవు |



## రేపు ఇస్కాన్ ఆధ్వర్యంలో రథయాత్ర




మాట్లాడుతున్న విదేశీ భక్తురాలు నిత్యకిశోర్ మాతాజీ

పంజగుట్ట: ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన 9వ వార్షిక రథయాత్ర ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ కూకట్‌పల్లి మేనేజర్ శ్రీ మహా శృంగదాస స్వామి తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూకట్‌పల్లి హైదర్‌నగర్ మైసమ్మ దేవాలయం వద్ద మధ్యాహ్నం 1:25 రథయాత్ర ప్రారంభమవుతుందని, జేఎన్‌టీయూ, హౌసింగ్‌బోర్డు, వివేకానందనగర్, కూకట్‌పల్లి మెట్రో షాపింగ్‌మాల్ మీదుగా సాయంత్రం 6:30కి మెట్రో మార్వెల్ గార్డెన్‌కు చేరుకుంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇస్కాన్ వ్యవస్థాపకులు ఆచార్య ప్రభుపాదస్వామి జీవిత చరిత్ర ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియా, అమెరికా, బ్రెజిల్, రష్యా నుంచి 20 మంది భక్తులతో పాటు దక్షిణ భారతదేశం నుంచి పలువురు హాజరు కానున్నట్లు తెలిపారు. సాయంత్రం 8:15 నుండి మహా హారతి, చప్పన్ బోగ్ జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన భక్తులు జీవనాథ్ దాస్, నిత్యకిశోర్ మాతాజీ, గిరి గోవర్ధన్ దాస్, నిత్యానంద ప్రభు, గోవింద వల్లభ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యం

**మేషం:** ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

**వృషభం:** పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



**మిథునం:** బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

**కర్కాటకం:** కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

**సింహం:** అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

**కన్య:** కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

**తుల:** ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

**వృశ్చికం:** నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

**ధనుస్సు:** శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

**మకరం:** బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

**కుంభం:** కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

**మీనం:** విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు



(Dwaraka) https://t.me/telugudailynews

## రోడ్డుపైనే బస్సుల హాల్టింగ్



**ధారూరు:** కొన్ని డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు మండల కేంద్రంలోని బస్టాండులోకి వెళ్లడంలేదు. రోడ్డుపై ఆగిన బస్సును ఎక్కేందుకు ప్రయాణికులు పరుగులు తీయాల్సి వస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ 2 డిపో బస్సులు, కర్ణాటక రాష్ట్ర బస్సులు బస్టాండులోకి వెళ్లకుండా రోడ్డుపైనే నిలబడి వెళ్లడంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నాయి. అన్ని బస్సులు బస్టాండులోకి వెళ్లేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

# కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలి

- ఎమ్మెల్యే సంజీవరావు
- కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరావు

**ధారూరు:** మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో వికారాబాద్ ఎమ్మెల్యే బీ.సంజీవరావు కంది కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిందన్నారు. నియోజకవర్గంలో వికారాబాద్, ధారూరు, మర్పల్లి మండల కేంద్రాల్లో కందులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మద్దతు ధరతో రైతుల కందులు ప్రభుత్వం కొంటోందన్నారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని కందులను అందులోనే విక్రయించాలని ఆయన సూచించారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు. పీఏసీఎస్ చైర్మన్ జే.హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు 12 శాతం తేమ గల కందులను తీసుకురావాలని, క్వింటాల్‌కు రూ.5,450 మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఒక్కో రైతు రోజుకు 25 క్వింటాళ్ల వరకు తీసుకురావచ్చని ఆయన సూచించారు. రైతులు వీఆర్‌ఓ ద్వారా ధ్రువీకరణ పత్రాన్ని, పట్టాదారు పాసు బుక్కు, బ్యాంకు ఖాతా బుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాంరెడ్డి, జిల్లా సభ్యుడు రాజేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సంతోష్‌కుమార్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి హరిణి, డీసీసీబీ ఏజీఎం సతీష్‌రెడ్డి, డైరెక్టర్లు సత్యనారాయణగౌడ్, మల్లారెడ్డి, సీఈఓ నర్సింహులు, ఏఎంసీ కార్యదర్శి దూండానాయక్, పార్టీ నాయకులు అంజయ్య, రాములు, చెన్నయ్య, రాంచంద్రయ్య, చిన్నయ్యగౌడ్, యాత్రాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న స్వచ్ఛసర్వేక్షన్ సర్వే



పారిశుద్ధ్య పనులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది



రోడ్డు పక్కన శుభ్రం చేసి ముగ్గులు వేసిన దృశ్యం

**వికారాబాద్ అర్బన్:** వికారాబాద్ మున్సిపల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే రెండో రోజు కొనసాగింది. మొదటి రోజు పట్టణంలోని పలు వార్డుల ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన ఢిల్లీ బృందం సభ్యులు రెండో రోజు పారిశుద్ధ్య నిర్వహణకు మున్సిపల్ అధికారులు చేపట్టిన కార్యక్రమాలను శుక్రవారం తనిఖీ చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా చేపట్టిన పలు కార్యక్రమాల డాక్యుమెంటేషన్‌ను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా నిర్వహించింది. ఢిల్లీ బృందం సభ్యులకు ఎక్కడ అపరిశుభ్రత కనిపించకుండా జాగ్రత్త పడే ప్రయత్నం చేసింది. ప్రధానంగా మున్సిపల్ స్థలాలను, రోడ్డు పక్కనే ఉన్న ఖాళీ స్థలాలను శుభ్రపరుస్తూ అందంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు.

## న్యూస్ బాక్స్

### చెత్త కుండీల ఏర్పాటు



కొత్తగా ఏర్పాటు చేసిన చెత్త కుండీలు

వికారాబాద్ అర్బన్:

మున్సిపల్ పరిధిలోని పలు కూడళ్ల వద్ద చెత్త కుండీలను ఏర్పాటుచేశారు. ప్రజల రద్దీ ఎక్కు వగా ఉండే చోట వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా చెత్తకుండీల్లోనే వేయాలని సూ చించారు. ప్రతిచోట రెండు చెత్త కుండీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఒకదాంట్లో తడి, మరో దాంట్లో పొడి చెత్త వేయాలన్నారు. ప్రధానంగా పట్టణం లోని ఎంఆర్‌పీ చౌరస్తా, ఏసీఆర్ కళాశాల, బీజేఆర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా, గాంధీ గంజ్, గాంధీ పార్కు, మున్సిపల్ కార్యాలయం సమీపంలో ప్రస్తుతానికి చెంత కుండీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తరువాత పట్టణంలోని మిగతా చోట్ల కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం



సంగెంకుర్దులో పాఠశాల ప్రహరీ ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

**యాలాల:** పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొన్నారు. మండలంలోని మల్‌రెడ్డిపల్లి, సంగెంకుర్దు, యాలాల గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీని ప్రారంభించారు. యాలాల మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద పీట వేయనున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయన్నగౌడ్, మాజీ ఎంపీపీ పురుషోత్తంరావు, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్‌లు విజయలక్ష్మి, హన్మంతు, నర్సమ్మ, ఎంపీటీసీలు శంకర్, రూపవతి, సుభాన్‌రెడ్డి పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### అందుబాటులో లేరు



**ధారూరు:** మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో రెండు నెలల నుంచి వ్యవసాయ అధికారి అందుబాటులో ఉండడంలేదు. రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు క్రిమి సంహారక మందులు, పరికరాల గురించి కార్యాలయానికి వెళ్తే సమాధానం చెప్పే అధికారి లేదు. అధికారి ఉందని చెప్పడమే తప్పా ఇంత వరకు రాలేదు.

**- మహ్మద్ బాబాఖాన్, ధారూరు**

### అసంపూర్తిగా రోడ్డు పనులు



ధారూరు: మండల కేంద్రంలోని ఫారెస్టు కార్యాలయం నుంచి కుమ్మరి లక్ష్మయ్య ఇంటి వరకు సీసీ రోడ్డును నిర్మించాలి. మధ్యలో దాదాపు 500 మీటర్లు సీసీ రోడ్డు వేయకుండా వదిలేశారు. దీంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డును సంపూర్ణంగా నిర్మించేందుకు తగిన నిధులు కేటాయించి బాగు చేయించాలి.

**- కుమ్మరి రాము, ధారూరు**

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో


సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
జాకీర్
9705188854

## జన్ అధికార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా జయసింహ

**హైదరాబాద్:** తెలంగాణలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ పార్టీ గ్రామ స్థాయి నుంచి పోరాడుతుందని జన్ అధికార్ పార్టీ (లోక్ తాంత్రిక్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎస్.జయసింహ అన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపకులు, పార్లమెంట్ సభ్యులు రాజేష్ రంజన్ యాదవ్ (పప్పు యాదవ్) చేతులమీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను వేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్‌తో పాటు పలు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తామని ఆయన ప్రకటించారు.

## నేటి నుంచి ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ

**హైదరాబాద్:** హింసను ప్రేరేపించే నాయకత్వాన్ని మాదిగజాతి ఏనా డో మరచిపోయిందని, నేడు వి ద్య, అభివృద్ధి, ఓటు చైతన్యం క ల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోందని టీఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. శుక్రవారం విద్యానగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో జన్ను కనకరాజు మాదిగ, సురేందర్ మాదిగతో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 6, 7తేదీల్లో నాగార్జునసాగర్‌లో దాదాపు 2 వేల మంది ముఖ్య నాయకులతో మాదిగలకు రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ తరగతుల్లో గద్దర్, కె.శ్రీనివాస్, డాక్టర్ కొల్లూరి చిరంజీవి, అల్లం నారాయణ, సుభద్ర తదితరులు పాల్గొంటారన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్
Services

BUSINESS OFFER
■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947.
[H-695590]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశ్చింతగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ /డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# సిండికేట్



తాండూరులో కంది కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి(ఫైల్)

**తాండూరు:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి. క్షేత్ర స్థాయి అధికారులు కాసుల కక్కుర్తితో రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. కంది రైతుకు మద్దతు కరువైంది. కంది దిగుబడులు మార్కెట్‌కు రావడంతో సిండికేట్‌కు తెరలేపారు వ్యాపారస్తులు. గతంలో కంది, మినుము పంటల సీజన్‌లో ఫిక్సింగ్ వ్యాపారంలో దళారులు రైతుల నుంచి రూ.కోట్లల్లో కొల్లగొట్టారు. తిరిగి కంది సీజన్ ప్రారంభం కావడడంతో మార్కెటింగ్ శాఖల అధికారులు, వ్యాపారులు మాఫియాగా మారారు. కంది పంట కొనుగోలు విషయంలో ఇప్పటికే మార్కెట్ కమిటీలో ఫిక్సింగ్ దందాకు తెరలేపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంది రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో మద్దతు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. జిల్లాలో కొడంగల్‌లో మినహా కొనుగోలు కేంద్రాలు ఎక్కడ ప్రారంభించక పోవడం అధికారుల పనితీరుకు అద్దంపడుతోంది.

జిల్లాలోని 18 మండలాల్లో 55,241 హెక్టార్లలో రైతులు కందిని సాగు చేస్తున్నారు. అందులో ప్రధానం గా తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల్లోనే అత్యధికంగా కంది సాగు చేస్తున్నారు. జిల్లాలో నే తాండూరు వ్యవసాయ మార్కెట్ యార్డు పం ట కొనుగోళ్లలో రాష్ట్రంలోనే టాప్ టెన్ స్థానంలో నిలిచింది. అయితే తాండూరు వ్యవసాయ మా ర్కెట్‌లో రైతులు పండించిన కందులు క్వింటాలుకు గరిష్ట ధర రూ.4561, కనిష్ట ధర రూ.4000, సగటు ధర రూ.4230 చొప్పున కందులు కొనుగోలు చేస్తున్నారు. కందుల సీజ న్ ప్రారంభమైన నాటినుంచి వ్యాపారులంతా సిండికేట్‌గా మారి ఒకే ధరకు కందులు కొంటు న్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల కు మద్దతు ధరలు దక్కవని తెలుసుకాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కందులు క్వింటాలుకు రూ.5450 చొప్పున కొనుగోలు చేసేందుకు జిల్లాలో తాండూరు. వికారాబాద్, పరిగి, కొడంగల్, కోట్‌పల్లి, ధారూర్, కుల్కచర్లలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసింది. అందుకోసం తాండూరులో ఈనెల 25వ తేదీన డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాన్ని రవాణ శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు.

### మార్కెట్ యార్డులో 16 వేల క్వాంటాళ్ల కందుల కొనుగోళ్లు

గతేడాది ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన కంది పంట దిగుబడులు తాం డూరు మార్కెట్ గత నెల నుంచి పోటె త్తాయి. సీజన్ ప్రారంభం అయిన నాటి నుంచి శుక్రవారం వరకు 16 వేల క్వింటాళ్లు తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కొనుగోళ్లు చేసింది. దీంతో మార్కెట్‌లో ప్రభుత్వ మద్దతు ధర కన్నా కింటాలుకు రూ.1500 వరకు రైతులు నష్టపోతున్నారు. దీంతో రైతులకు మద్దతు ధర అందక రూ.2.40 కోట్ల వరకు రైతులు నష్టపోయారు.



తెరుచుకోని కంది కొనుగోలు కేంద్రం

### రైతులకు మద్దతు కరువు..

జిల్లాలో కందులను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం మద్దతు ధర రూ.5450 నిర్ణయించింది. అందుకోసం మార్క్‌ఫెయిడ్, డీసీఎంఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. జిల్లాలో మొత్తం 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. మొదట 7 కేంద్రాలను గతేడాది డిసెంబర్‌లో ప్రారంభించారు. మద్దతు ధర కంది కొనుగోలు కేంద్రాలను మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఘనంగా ప్రారంభోత్సవాలు చేశారు. 10 నుంచి 15 రోజులు గడుస్తున్నా కొడంగల్ మినహా ఏఒక్క కేంద్రంలో కూడా కందులను కొనుగోలు చేయడం లేదు.

### దళారుల కోసమే..

రైతులకు మద్దతు ధరకు ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాలు దళారులకు మేలు చేకూరేలా అధికారులు వ్యవహరిస్తున్నారు. రెండు నెలల క్రితం మినుము, పెసర కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన సమయంలో పంటలు మొత్తం మార్కెట్‌లో, దళారులకు విక్రయించాక కేంద్రాలను ప్రారంభించారు. దీంతో దళారులు రైతుల పేరిట జోరుగా వ్యాపారం సాగించారు. కంది కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కూడా కొనుగోళ్లను ప్రారంభించక పోవడంతో చీకటి వ్యాపారానికి అధికారులు, దళారులు తెర లేపారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### రెండు మూడు రోజుల్లో..

జిల్లాలో ఇప్పటి వరకు ఏడు కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాము. కేంద్రాలు ప్రారంభించినా పలు సమస్యల కారణంగా ఆలస్యమైంది. రెండు మూడు రోజుల్లో రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేస్తాము.

– జ్యోతి, మార్క్‌ఫెడ్ మెనేజర్, వికారాబాద్ జిల్లా

# గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్‌రెడ్డి

**అనంతగిరి(వికారాబాద్):**

జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి అన్నివిధాలా చర్యలు తీసుకుంటుంన్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్‌రెడ్డి అన్నారు. జిల్లాలోని కేంద్ర గ్రంథాలయంలో జిల్లా పాలకవర్గ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. అంశాలపై పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్పల్లిలోని గ్రంథాలయం శిథిలావస్థకు చేరడంతో కొత్తగా నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని దౌల్తాబాద్, దోమలో అద్దె గృహాల్లో గ్రంథాలయాలు కొనసాగుతున్నందుకు కొత్త భవనాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం ఎదుట రోడ్డుకు ఉన్న స్థలంలో దుకాణాల సముదాయ భవనం నిర్మించేందుకు చర్యలు గైకొంటుంన్నామన్నారు. అందుకు గాను కోటి 20 లక్షలతో గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లలో సెటర్లు నిర్మించనున్నామన్నారు. పరిగిలో గ్రంథాలయ పరిధిలోని సెటర్లు ఎన్నో ఏళ్లుగా నామినల్ కిరాయిలతోనే కొనసాగుతోందని, త్వరలో బహిరంగవేలం వేసి దుకాణాల అద్దెను పెంచేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో అన్ని రకాల మౌళిక వసతులు కల్పించనున్నామన్నారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో వాటర్ ఫిల్టర్లను పెడుతామన్నారు. ప్రభుత్వ హైస్కూళ్లలో, కళాశాలలో బీడీసీ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో మరో 20 గ్రామాల్లో బీడీసీ సెంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 107 పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. గ్రంథాలయాలకు గ్రామ పంచాయతీల నుంచి రావాల్సిన సెస్ సుమారు 8–10ఏళ్ల నుంచి రావడంలేదని, సుమారు రూ.50కోట్ల వరకు ఉంటుందని అన్నారు. అందుకుగాను వెంటనే తమకు ఇవ్వాలని కోరుతు ఆయా మండలాల ఈఓఆర్డీలకు లెటర్స్ పంపుతున్నామని, ఈ విషయంపై త్వరలో ఈఓఆర్డీలతో సమావేశం ఏర్పాటు చేయనున్నామన్నారు. జిల్లా గ్రంథాలయ ఆవరణలో వైఫై సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవరావు మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి తాను అన్ని విధాలా సహకరిస్తానన్నారు. విద్యార్థులు, యువకులు గ్రంథాలయాలను సందర్శించి బాగా చదవుకుని మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని సూచించారు. లైబ్రరికి రావాల్సిన సెస్ విషయంలో అధికారులతో మాట్లాడి వచ్చేలా కృషి చేసి గ్రంథాలయాలను అభివృద్ధి శాఖ కృషి చేస్తామన్నారు. సెస్ నిధులు వస్తే ఎలాంటి ఆర్థిక కొదవ ఉండదని, అన్ని విధాలా అభివృద్ధి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కార్యదర్శి రాణి, సభ్యులు దయాకర్‌రెడ్డి, మొగులప్ప, యాదయ్య, శోభారాణి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## సంఘాలన్నింటిని సంఘటితం చేస్తాం:టీమాస్



పరిగిలో మాట్లాడుతున్న డాక్టర్ సాధు సత్యనాథన్

**పరిగి:** ప్రజా, కుల సంఘాలన్నింటినీ సంఘటితం చేసి ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని టీమాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ సాధు సత్యనాథన్ అన్నారు. పరిగిలో ఏర్పాటు చేసిన టీ–మాస్ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా శుక్రవారం హాజరయ్యార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీమాస్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. పాలక వర్గాల కుట్రలతో సమాజం పేద ధనికులుగా చీలిపోయిందని, మెజార్టీలుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఇంకాఎంత కాలం పాలితుల పాత్రలో ఉండాలని ఆయన ప్రశ్నించారు. 93 శాతం ఉన్న ఈ వర్గాలకు అధికారం ఇందక రుణాలు అందని ద్రాక్షగానే మారిందన్నారు. 7 శాతం మైనార్టీ వర్గమైన అగ్రవర్ణాలే దశాబ్దాలుగా పాలిస్తున్నారని తెలిపారు. అగ్రవర్ణాల కుట్రపూరిత పాలనతో సమాజం పేద, ధనిక వర్గాలుగా మారిందన్నారు. రోజురోజకు పేదలు మరింత పేదలుగా దనికులు మరింత ధనికులుగా మారుతున్నారని తెలిపారు. కుల, ప్రజా సంఘాలనే ఏక చేసేందుకు అవగాహణ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇందుకోసం జనవరి మాసం మొత్తం జనంలోనే టీమాస్ ఉంటుందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయటంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.వెంకటయ్య, పీ.మల్లేశ్, గోవింద్, మొగులయ్య, వనజ, మంగమ్మ, వెంకటేష్‌గౌడ్, ముకుంద్ నాగేశ్వర్, రవీంద్ర, గౌస్,రాములు, లాజర్, రవిందర్, రాజు, ఆనంద్, శ్రీనివాస్, కృష్ణ, అబీబ్, మంజిల్, చందర్, చైన్‌సింగ్, నర్సమ్మ, సూజాత, అనసూజ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews




## గల్ఫ్‌లో 87,64,829 మంది భారతీయులు

గల్ఫ్ దేశాల సహకారమండలిలోని (గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్ –జీసీసీ) ఆరు దేశాలలో ప్రవాస భారతీయుల జనాభా 87 లక్షల 64 వేల 829కు చేరిందని లోక్ సభలో జితేంద్ర చౌదరి అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ డిసెంబరు 27న లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సౌదీ అరేబియాలో 32,53,901 మంది, యూఏఈలో 28 లక్షలు, కువైట్‌లో 9,17,970, ఒమన్‌లో 7,83,040, ఖతార్‌లో 6.97 లక్షలు, బహరేన్‌లో 3,12,918 మంది ప్రవాస భారతీయులు ఉన్నారని తెలిపారు. ఆరు గల్ఫ్ దేశాలలో 11,774 మంది భారత సంతతి ప్రజలు ఉన్నట్టు చెప్పారు. ప్రపంచంలోని 208 దేశాలలో ఎన్నారైలు, పీఐఓలు కలిపి 3 కోట్ల 12 లక్షల 33 వేల 234 మంది భారత ప్రవాసులున్నారని ప్రకటించారు. ఇందులో  కోటి 33 లక్షల 27 వేల 438 మంది ప్రవాస భారతీయులు, కోటి 79లక్షల 5వేల 796 మంది భారత సంతతి ప్రజలు ఉన్నారని వివరించారు.

## ప్రవాసీ భారతీయ దివస్‌కు భారత సంతతి పార్లమెంటేరియన్లు

జనవరి 9న ఢిల్లీలో నిర్వహించనున్న ప్రవాసీ భారతీయ దివస్‌కు ప్రపంచంలోని వివిధ దేశాలలో ఉన్న భారత సంతతికి చెందిన 285 మంది పార్లమెంటేరియన్లను భారత ప్రభుత్వం ఆహ్వానించింది. ఇప్పటివరకు 125 మంది పార్లమెంటేరియన్లు తమ సమ్మతిని తెలియజేశారని విదేశాంగ శాఖలోని ప్రవాసీ భారతీయ వ్యవహారాల శాఖ కార్యదర్శి జ్ఞానేశ్వర్ మూలే తెలిపారు. భారత ప్రభుత్వం దౌత్యాన్ని ప్రజాపక్షం చేసిందని, భారత సంతతితో పరస్పరం అభిప్రాయాలను పంచుకోవడం, మాతృభూమితో వారి బంధాన్ని దృఢపరచడం తమ లక్ష్యమని అయన అన్నారు. విదేశాల్లోని భారతీయుల కోసం తక్షణం స్పందించే ఆన్‌లైన్ వ్యవస్థ 'మదద్' (కాన్సులర్ సర్వీసెస్ మేనేజ్‌మెంట్ సిస్టం) ద్వారా 26 వేల ఫిర్యాదులు వచ్చాయని, ఇందులో 21 వేలు పరిష్కరించామని వివరించారు.

## ఖతార్‌లో ఎన్నారైలకు దౌత్య సేవలు

ఖతార్ దేశ రాజధాని దోహాలోని ఇండియన్ ఎంబసీ (భారత దౌత్య కార్యాలయం) అధికారులు ఈనెల 12న శుక్రవారం అల్ బనూష్ క్లబ్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కాన్సులర్ క్యాంపు (దౌత్య సేవల శిబిరం) నిర్వహిస్తారు. ఎన్నారైలు వారి పాస్‌పోర్ట్, దౌత్య సంబంధ సేవలు గురించి, వేతనాలు తదితర సమస్యల గురించి అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చు. మరిన్ని వివరాలకు ఎంబసీ హెల్ప్‌లైన్ నంబర్ **+97455808254** ఇ–మెయిల్: labour.doha@mea.gov.inకు సంప్రదించవచ్చు.

## సౌదీలో 'ప్రవాసీ ప్రజావాణి'

సౌదీ అరేబియాలోని జిద్దా ఇండియన్ కాన్సులేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈనెల 12న శుక్రవారం 'కాన్సులేట్ ఎట్ యువర్ డోర్' (మీ ముంగిట్లోకి దౌత్య కార్యాలయం) కార్యక్రమాన్ని భారత దౌత్య అధికారులు నిర్వహిస్తున్నారు. అభాలోని ఖమీస్ ముషాయిత్‌లో 054 6722909, మక్కాలోని ఇండియన్ హజ్ మిషన్‌లో 012 5603580, నజరాన్‌లో 017 5221949 నంబర్లలో సంప్రదించవచ్చు.

**సేకరణ: మంద భీంరెడ్డి, అధ్యక్షులు, ప్రవాసీ మిత్ర**

# నిర్దిష్ట విధానం కావాలి

- శిక్షణ లేక కూలీలుగా వెళ్తున్న యువత
- సరైన ఉపాధి దొరకక అఘాయిత్యాలు
- కేరళ తరహా విధానం రూపొందించాలి
- వలసదారుల సంక్షేమ, హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు

**ఉపాధి వేటలో ఎడారి దేశాల బాటపడుతున్న నిరుద్యోగ యువత కొందరు నకిలీ ఏజంట్ల చేతుల్లో మోసపోయి నష్టపోతుంటే.. మరికొందరు జీతాలు సరిగా రాక.. అప్పులు తీరక.. అనారోగ్య కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వలసదారుల సంక్షేమ, హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు అన్నారు. ఇక్కడి నుంచి వెళ్లేవారికి స్కిల్ డెవలప్‌మెంట్ లేకపోవడంతో ఎక్కువ శాతం కూలీ పనులే చేస్తున్నారని అన్నారు. గల్ఫ్ బాధితుల పక్షాన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కేంద్రంగా పోరాటాలు చేస్తున్న నర్సింహనాయుడు తన అభిప్రాయాలను 'సాక్షి'తో పంచుకున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..**

**- కొండవీటి సురేష్‌కుమార్, ఆర్మూర్**

గల్ఫ్ దేశాలతో పాటు ఇరాన్, ఇరాక్, అఫ్ఘానిస్తాన్, ఇజ్రాయిల్, సింగపూర్, మలేసియా తదితర దేశాలకు తెలంగాణ నుంచి యువత ఉపాధి కోసం వెళ్తున్నారు. కానీ నిరక్షరాస్యులు, శిక్షణ లేనివారు కావడంతో 90 శాతం మంది కూలీలుగానే వెళ్తున్నారు. కేరళ రాష్ట్రీయులు మాత్రం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలు పూర్తి చేసుకొని గల్ఫ్ దేశాలకు వెళ్లడంతో మంచి ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. మనవారికి సరైన శిక్షణ లేక పనులు సరిగా దొరకడం లేదు. దీంతో చేసిన అప్పులు తీరక స్వదేశానికి వచ్చిన వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గల్ఫ్ దేశాల్లోని మృతదేహాలను స్వదేశాలకు తరలించడానికి నెలల తరబడి ఎదురు చూసే దయనీయ స్థితిని చూశాము. 2013లో వలసదారుల సంక్షేమ, హక్కుల వేదికను ఏర్పాటు చేసి కొన్ని గల్ఫ్ బాధితుల కుటుంబాలకు ప్రతి నెల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాము. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో గల్ఫ్ మృతుల కుటుంబాలకు లక్ష రూపాయల పరిహారాన్ని అందజేసేవారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచు తామని ఎన్నికల సమయంలో ప్రకటించినా ఇప్పటికీ అమలు కాలేదు. అంతే కాదు.. గత ప్రభుత్వాలు ఇచ్చిన తరహాలో లక్ష రూపాయలు కూడా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన 2 జూన్ 2014 నుంచి 2 అక్టోబర్ 2017 నాటికి 431 మంది తెలంగాణ ప్రజలు గల్ఫ్‌లో మృత్యువాత పడ్డట్లు రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ధ్రువీకరించింది. వీరిలో ఒక్క కుటుంబానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయమూ అందజేయలేదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కలగజేసుకొని మృతదేహాలను వెంటనే స్వగ్రామాలకు చేర్చుతున్నప్పటికీ వారి కుటుంబాలకు భరోసా కల్పించడంలో విఫలమవుతుతోంది.



కోటపాటి నర్సింహనాయుడు

### కేరళ, పంజాబ్ తరహాలో..

గల్ఫ్ దేశాల్లో సంక్షోభం గురించి తెలియక ఉపాధి వేటలో ఏడారి దేశాలకు వెళ్లి కష్టాలపాలవుతున్న రాష్ట్ర నిరుద్యోగులను ఆదుకోవడానికి ఒక ప్రత్యేక విధానమంటూ లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది. కేరళ, పంజాబ్ రాష్ట్రాల తరహాలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం, గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం, ప్రతి ఏటా వంద కోట్ల రూపాయల నిధిని కేటాయించడం లాంటి చర్యలు తీసుకోవాలి. నకిలీ ఏజంట్లను కఠినంగా శిక్షించడంతో పాటు ప్రత్యేక వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే విదేశాల్లో ఉద్యోగావకాశాలను తెలియపరచాలి. యువతకు అందుకు తగ్గ శిక్షణ ఇచ్చి ఉపాధి కోసం విదేశాలకు పంపే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. గల్ఫ్ దేశాల్లో అనారోగ్యం, ఉద్యోగపరంగా సమస్యలతో నష్టపోయి తిరిగి స్వదేశానికి వచ్చిన వారికి పావలా వడ్డీతో రుణాలు అందజేసి స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించి వారి జీవితాలకు భరోసా కల్పించాలి. గల్ఫ్ దేశాలలో సంపాదించి తెలంగాణ రాష్ట్రానికి మన వాళ్లు ప్రతీ నెల పంపిస్తున్న డబ్బుపై పన్నుల రూపంలో వందల కోట్ల రూపాయలను ఆర్జిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితుల సంక్షేమం గురించి కూడా ఆలోచించాలి. గల్ఫ్ మృతుల కుటుంబాలకు పింఛన్‌ను అందజేయాలి.

# వైద్యం అందని దైన్యం

- దుబాయ్‌లో గాయపడిన సిరిసిల్లవాసి
- అచేతనంగా స్వగ్రామానికి
- ఆదుకునే వారి కోసం ఎదురుచూపు

**పాలమాకుల శేఖర్, సిరిసిల్లటౌన్:**

నా పేరు చిలుముల చంద్రశేఖర్. మాది సిరిసిల్ల పట్టణం బీవైనగర్. స్వర్ణకారుడిగా పనిచేస్తూ నా భార్య అరుణ, కొడుకులు సాయికుమార్, తేజలను పోషించుకునే వాడిని. పదేళ్ల క్రితం కులవృత్తికి పనులు తక్కువయ్యాయి. పిల్లల భవిష్యత్తు కోసం దుబాయ్ పోయి సంపాదించాలనుకున్న. కోనరావుపేట మండలం కనగర్తికి చెందిన ఓ ఏజెంటు రూ.1.30లక్షలను తీసుకుని దుబాయ్‌కి పంపిండు. అక్కడ ఆంధ్రాకు చెందిన అన్‌లైసెన్స్‌డ్ ఏజెంటు నన్ను మూడు నెలలు ఏ పనీ లేకుండా తిప్పిండు. చేతిల డబ్బుల్లేకుండా అక్కడ చాలా రోజులు పస్తులుంటూ.. తెలుగు వారి వద్ద తలదాచు కునేటోన్ని. ఆ తర్వాత ఏమైందో గానీ అతని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఎక్కడికో పారిపోయిండు. అక్కడ మనవాళ్లు నా పరిస్థితి తెలుసుకుని ఎక్కడైనా పని ఉంటే చెప్పేటోళ్లు. లేకుంటే రూములోనే ఉండేటోన్ని. కొద్ది రోజులకు మన తెలుగోళ్ల సాయంతో ఓ కంపెనీలో చేరాను. మూడున్నర సంవత్సరాలు కార్పెంటర్ పనిచేసిన. యజమానులు జీతం సరిగా ఇవ్వక పోయేటోళ్లు. కంపెనీలో చేరేటప్పుడు నెలకు రూ.1200 దర్‌హమ్‌లు ఇస్తానన్నరు. కానీ నాలుగు నెల్లకోసారి కూడా జీతం ఇచ్చేటోళ్లు కాదు.  తర్వాత ఖల్లవెళ్లి వీసాతో కార్పెంటర్ పనులే చేసేటోన్ని. నన్ను అక్కడ పనిలో పెట్టిన సబ్‌కాంట్రాక్టర్ నాకు డబ్బులు సరిగా ఇచ్చేటోడు కాదు. కచ్చితంగా జీతం ఇవ్వాలని నిలదీస్తే.. జైలుకు పంపుతానని బెదిరించిండు. ఇట్లా నేను అక్కడ ఏజెంట్ల వద్ద రూ.23వేల దర్‌హమ్స్  మునిగాను. డిసెంబర్ 5న ఓ భవనంలో సీలింగ్ పనులు చేస్తూ నిచ్చెన జారీ కిందపడి పోయాను. సబ్‌కాంట్రాక్టర్ ఆసుపత్రికి తీసుకుపోయిండు. కేవలం మందులు మాత్రమే ఇప్పించిండు. కాలి ఎముక మూడుముక్కలైందని అక్కడి డాక్టర్లు చెప్పగా.. రూ.10 వేల దర్‌హమ్స్ ఖర్చుయితాయన్నరు. చేసేది లేక నా పరిస్థితిని ఇంటివాళ్లకు చెప్పుకున్నా. పొత్తూరుకు చెందిన రవీందర్‌రెడ్డికి మావాళ్లు చెబితే.. ఆయన గల్ఫ్ కార్మిక నాయకుడు అడవి పదిరకు చెందిన మహేందర్‌రెడ్డి, షార్జాలో ఉన్న ముస్తాబాద్‌కు చెందిన జనగామ శ్రీనివాస్, ఢిల్లీకి చెందిన గిరీష్‌పంత్‌కు సమాచారం ఇచ్చారు. వారి సాయంతో ఎంబసీకి పోయి నా పరిస్థితిని వివరించగా.. ఎంబసీ వారు మానవతా దృక్పథంతో ఉచిత విమాన ప్రయాణ టికెట్ ఇచ్చి పంపారు. కాలికి ఆపరేషన్ చేయించుకోవాలంటే చేతిలో చిల్లిగవ్వలేదు. మంచం పట్టిన నాకు భార్య, పిల్లలు సేవలు చేస్తున్నారు. ఇప్పుడు నేను ఎట్లా నడిచి వారిని సాదుకోవాలి. కరీంనగర్ ఆసుపత్రికి పోతే ఆరోగ్యశ్రీ ఈ ఆపరేషన్‌కు వర్తించదన్నారు. రూ.80వేలు ఖర్చవుతుందట. ప్రభుత్వం ఆదుకోవాలి.

> **ఉన్న ఊర్లో పనుల్లేక పొట్ట చేతబట్టుకుని పోయిన బడుగు జీవి అక్కడ పనికోసం ఎన్నో  అవస్థలు పడ్డాడు. ఏదో ఒక పనిలో కుదిరిన ఆయనను విధి వెంటాడింది. నిచ్చెన జారి కిందపడిపోయాడు. ఆ ప్రమాదంలో కాలు విరిగితే పనిలో పెట్టుకున్న కంపెనీ కనీసం వైద్యం కూడా చేయించలేదు. దూర దేశంలో పడిన కష్టాలు ఆయన  మాటల్లోనే..**



దుబాయ్‌లో చంద్రశేఖర్‌ను పరామర్శిస్తున్న జనగామ శ్రీనివాస్, గిరీష్‌పంత్

(Dwaraka) https://t.me/telugudailynews



# జలం.. జటిలం!

భూగర్భ జల మట్టాలు పడిపోతున్న విధానాన్ని చూపుతున్న గ్రాఫ్




| | JUN | JUL | AUG | SEP | OCT | NOV | DEC | JAN | FEB | MAR | APR | MAY |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Rainfall(17-18) | 178.3 | 97.5 | 134 | 137 | 170.2 | | | | | | | |
| Normal Water Level(mbgl) | 15.16 | 14.43 | 12.23 | 9.81 | 9.20 | 9.94 | 11.06 | 12.11 | 13.06 | 13.76 | 14.78 | 15.02 |
| Current Water Level(mbgl) | 14.47 | 13.51 | 14.22 | 11.89 | 9.42 | 10.14 | 11.74 | | | | | |

కరన్‌కోట్:

**జి**ల్లాలో భూగర్భ జలమట్టాలు క్రమంగా దిగువకు పడిపోతున్నాయి. దీంతో కలవరం మొదలైంది. గత ఏడాది నవంబర్‌తో పోలిస్తే ప్రస్తుతం సగటున 1.74 మీటర్ల లోతుకు పడిపోవడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది సెప్టెంబర్, అక్టోబర్ నెల్లలో కురిసిన వర్షాలకు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో చెరువులు, కుంటలు నిండటంతో బోరుమావుల్లో జలకళ ఉట్టిపడింది. చలికాలం మొదలవడంతోపాటు వానలు లేకపోవడంతో క్రమంగా నీటి మట్టాలు దిగువకు పడిపోతున్నాయి.ఎండాకాలం వచ్చేసరికి భూగర్భజలాలు మరింత దిగువకు పడిపోయే ప్రమాదముంది.ఈ తరుణంలో ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరాతో ఎడాపెడా నీళ్లను తోడేస్తుండటంతో జలాలు మరింత అడుగంటి జల గోస తప్పని పరిస్థితి నెలకొంది. నీటిని సమర్థంగా వినియోగించుకుంటూ వృథాను తగ్గిస్తే ఎండాకాలంలో నీటి ఇక్కట్ల నుంచి ఉపశమనం పొందొచ్చు లేదంటే గతంలోలాగా మళ్లీ కలవరం తప్పదు.జిల్లాలోని 18 మండలాలకు గాను 10 మండలాల్లో భూగర్భజలాలు ఎక్కువ లోతుకు పడిపోయాయి.అందులో 6 మండలాల్లో 15 మీటర్ల కంటే లోతులోకి వెళ్లడం గమనార్హం. ఎక్కువ లోతుకు జలాలు పడిపోయిన మండలాలుగా బంట్వారం మొదటి స్థానంలో ఉండగా మర్పల్లి, పరిగి, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్, బొంరాస్‌పేట్ మండలాలు ఆ తరువాత స్థానంలో ఉన్నాయి. మండలాల్లో బోరుబావుల్లో నీటి లభ్యత పరిమాణం మూడు నెలలుగా క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం 0.11 మీటర్లు త గ్గమఖం పట్టయి. ఎండాకాలంలో భూగర్భ జ లాలు మరింత లోతుకు పడిపోయి గడ్డు పరిస్థితులు తలెత్తే ముప్పు పొంచి ఉందని సంబం ధిత అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జలగోస తప్పదా!

- తగ్గుతున్న భూగర్భ జలాలు
- ఆందోళనకరంగా నీటి మట్టాలు
- నెల రోజుల వ్యవధిలో 0.11 మీటర్లు తగ్గుముఖం

### 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరాతో..

ఈ నెల ఒకటి నుంచి 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా.. భూగర్భ జలాల వినియోగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. జిల్లాలోని 18 మండలాల పరిధిలో 54,200 వ్యవసాయ బోర్లు ఉన్నాయి. నిరాటంకంగా విద్యుత్తు సరఫరా కారణంగా భారీగా భూగర్భజలాల వినియోగం నమోదై వేగంగా లోతుకు పడిపోయే ముప్పు పొంచి ఉంది. జిల్లాలో ప్రస్తుతం 11.74 మీటర్ల లోతులో ఉన్న భూగర్భజలాలు ఎండాకాలంలో 20 మీటర్ల లోతుకు దిగజారే అవకాశం ఉన్నట్లు భూగర్భ జల వనరుల అధికారులు అంటున్నారు. ఇదే జరిగితే సగం బోరుబావుల్లో నీరు అడుగంటి వీటి కింద సాగు చేసే పంటల మనుగడపై తీవ్రప్రభావం చూపనుంది.

### డిసెంబర్‌లో మండలాల వారీగా తగ్గిన జలమట్టం

| మండలం | తగ్గిన జలమట్టం |
|---|---|
| వికారాబాద్ | 1.22 |
| పరిగి | 0.11 |
| నవాబుపేట్ | 1.88 |
| యాలాల | 0.22 |
| బషీరాబాద్ | 1.36 |
| మర్పల్లి | 0.71 |
| పెద్దేముల్ | 0.68 |
| ధారూర్ | 0.36 |
| బంట్వారం | 14.45 |
| పూడూరు | 0.33 |
| తాండూరు | 1.21 |
| బొంరాస్‌పేట్ | 1.81 |
| మోమిన్‌పేట్ | 0.49 |
| దౌల్తాబాద్ | 1.17 |
| కొడంగల్ | 1.37 |
| దోమ | 1.48 |
| కుల్కచర్ల | 0.80 |

### పొదుపుగా వినియోగించుకోవాలి

నీటి వినియోగం పెరిగినట్లుగా జలసంరక్షణ లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. రైతు మేలు కోరి రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరాను రైతులు పొదుపుగా వినియోగించుకోవాలి. జలాలు తగ్గిపోతున్న దృష్ట్యా రైతులు 7 గంటలకు మించి బోరు మోటారు నడప వద్దు. ఎడాపెడా వాడితే ఎండాకాలంలో మరింత దిగువకు మట్టాలు పడిపోయే ప్రమాదముంది.

– చంద్రారెడ్డి. జిల్లా అధికారి, భూగర్భజలశాఖ



## చలిమంట

చల్లని చలి.. వెచ్చని వేడి..
చదువుల ఝరి...

చలి విపరీతంగా పెరిగిపోవడంతో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు ఇలా చలిమంటలు వేసుకొని, పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు.

– సాక్షి, హైదరాబాద్



## గ్యాంగ్.. బ్యాంగ్

'గ్యాంగ్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ రాయదుర్గంలోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా హీరో సూర్య డ్యాన్సులతో అదరగొట్టారు. హీరోయిన్ కీర్తిసురేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

– హైదరాబాద్



# త్వరలో 'రిమోట్' సిస్టం!

- నిరంతరం విద్యుత్ సరఫరాయే లక్ష్యం
- అంతరాయం ఏర్పడితే.. క్షణాల్లో పునరుద్ధరణ
- మొదట పారిశ్రామిక రంగానికి సరఫరా చేసేందుకు సన్నాహాలు
- దశలవారీగా వ్యవసాయం, గృహ వినియోగదారులకూ అమలు

తాండూరు:

త్వరలో రిమోట్ కంట్రోల్ ద్వారా విద్యుత్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే కరెంటు సరఫరా చేసే వస్తువులకు రిమోట్ విధానం అందుబాటులోకి వచ్చింది. విద్యుత్ సరఫరాలో సమస్య వచ్చి అంతరాయం ఏర్పడితే రిమోట్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా క్షణాల వ్యవధిలో విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం పారిశ్రామిక వాడలకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్ధమైంది. గతంలో లోటు విద్యుత్‌తో ఉన్న విద్యుత్‌ను పటిష్టమైన మార్పులను తీసుకురావడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు రానున్న రోజుల్లో నిరంతర విద్యుత్ అందనుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ సరఫరా లేక గ్రామాలన్నీ అంధకారాలుగా మారుతాయని ప్రచారం జరిగింది. అయితే అందుకు భిన్నంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి విద్యుత్ వ్యవస్థను ప్రభుత్వం పటిష్ట పరచడంలో ప్రభుత్వం విజయం సాధించింది. మూడేళ్ల కాలంలో విద్యుత్ వ్యవస్థను ఆధునిక సాంకేతికంగా పటిష్ట పరిచింది. గృహ వినియోగదారులకు, రైతులకు, పారిశ్రామిక వాడలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరాయంగా ప్రభుత్వం సరఫరా చేస్తుంది. లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా మారింది. ఇప్పటికే విద్యుత్ సరఫరా అవుతున్న వినియోగదారులకు ప్రిపెయిడ్



కరంట్ విధానం అమలు చేస్తున్నారు. మరింత పటిష్టమైన విద్యుత్ సరఫరా చేసేందుకు రిమోట్ సిస్టమ్‌ను అందుబాటులో తీసుకురానుంది. వికారాబాద్ జిల్లాలో రానున్న రోజుల్లో అమలు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. జిల్లాలో మొత్తం 18 మండలాల్లో ప్రీ పెయిడ్ విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రీ పెయిడ్ విద్యుత్ సరఫరాతో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడంతో పట్టణ ప్రాంతాలలో అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరో అడుగు ముందుకు వేసి విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు టీఎస్ఎస్‌పీడీసీఎల్ సాంకేతిక విధానం అమలు చేయనున్నారు. విద్యుత్ కేంద్రాలలో రిమోట్ సిస్టమ్ ద్వారా విద్యుత్ సరఫరా చేయనున్నారు. మొదట పైలెట్ ప్రాజెక్టు ద్వారా పారిశ్రామిక వాడలకు రిమోట్ విధానం అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విద్యుత్ సరఫరా చేసే యంత్రాలు మరమ్మతులకు గురై సరఫరా నిలిచిపోతే క్షణాల వ్యవధిలో మరో ఫీడర్ ద్వారా రిమోట్ కంట్రోల్ విధానంతో వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేయనున్నారు.

## పరిశ్రమలకు మేలు..

జిల్లాలోని తాండూరు ప్రాంతంలో సిమెంట్, నాపరాతి, సుద్ద కర్మాగారాలు అధికంగా ఉన్నాయి. దీంతో తాండూరులో ప్రాంతంలో రానున్న రోజుల్లో రిమోట్ సిస్టమ్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయ, గృహ వినియోగదారులకు దశల వారీగా అమలు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

### విద్యుత్ కనెక్షన్ల వివరాలు..

జిల్లావ్యాప్తంగా విద్యుత్ కనెక్షన్లు : 2.10 లక్షలు
గృహ వినియోగదారులు: 1,57,678
వ్యవసాయం: 45,596
వ్యాపార, దుకాణాలు: 15,568
కర్మాగారాలు: 2,918
వీధి దీపాలు, ప్రభుత్వ కార్యాలయాలు: 2,703
ఆలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు: 1,475 చొప్పున కనెక్షన్లు ఉన్నాయి.

- 24 గంటల కరెంట్, ఇంటింటికీ నీళ్లిస్తున్న సర్కార్ మాదే..
- తాగునీటి స్టోరేజీ రిజర్వాయర్ల ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

# నీళ్లివ్వకుంటే ఓట్లడగం

సాక్షి, హైదరాబాద్:

నల్లాల ద్వారా ఇంటింటికీ తాగునీరు సరఫరా చేయకుంటే వచ్చే ఎన్నికల్లో ఓట్లడగబోమని చెప్పిన ధీశాలి, ధైర్యశాలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మున్సిపల్ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ ఏడాది చివరినాటికి ఔటర్ రింగ్ రోడ్డు లోపలున్న 190 గ్రామాల్లో రూ.700 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టి దాహార్తిని సమూలంగా తీరుస్తామన్నారు. తమ ప్రభుత్వం కరెంట్, తాగునీటి కష్టాలకు శాశ్వతంగా చరమగీతం పాడిందన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలో 35 మిలియన్ లీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఏడు భారీ స్టోరేజీ రిజర్వాయర్లను సాహెబ్‌నగర్ రిజర్వాయర్ వద్ద ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రేటర్‌లో విలీనమైన 11 శివారు మున్సిపల్ సర్కిళ్ల పరిధిలో రూ.1900 కోట్లతో చేపట్టిన పనులను గడువుకు మూడు నెలల ముందే పూర్తి చేశామన్నారు. పనులను సకాలంలో పూర్తిచేసిన జలమండలి ఎండీ దానకిశోర్‌ను ఆయన అభినందించారు.

రానేరాదన్న కరెంట్‌ను 24 గంటల పాటు ఇస్తూ దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపామని మంత్రి అన్నారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌ను వెనక్కు నెట్టి 3 వేల మెగావాట్ల సౌర విద్యుదుత్పత్తితో మన మొదటిస్థానంలో ఉందన్నారు. రాష్ట్రం సాకారమైనప్పుడు 4,370 మెగావాట్ల విద్యుదుత్పత్తి ఉండగా.. ప్రస్తుతం 14 వేల మెగావాట్లకు చేరిందన్నారు. పరిశ్రమలు, గృహాలకు 24 గంటలపాటు విద్యుత్ ఇచ్చేందుకు రూ.12 వేల కోట్లు ఖర్చుచేసి సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. తమకు ఢిల్లీలో బాసులు లేరని.. ప్రజలే తమకు అధిష్టానమన్నారు. గతంలో వేసవి వస్తే కరెంట్, మంచినీళ్ల సమస్యల భయంతో అసెంబ్లీ సమావేశాలను నిర్వహించేందుకు ప్రభుత్వాలు భయపడేవని..ఇప్పుడా పరిస్థితిని తమ ప్రభుత్వం సమూలంగా మార్చివేసిందన్నారు.

## 'లక్ష' లక్ష్యం పూర్తి చేస్తాం..

జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించి తీరుతామని మంత్రి కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఈ ఇల్లు విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.30 లక్షలు ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 800 గురుకులాలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై ఏటా రూ.1.20 లక్షలు ఖర్చుచేసి వసతి, విద్య, ఆహారాన్ని కార్పొరేట్ స్థాయిలో అందిస్తున్నామన్నారు. రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం రూ.25 వేల కోట్లు ఖర్చుచేసిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని..గర్భిణులకు కేసీఆర్ కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య, తీగల కృష్ణారెడ్డి, జలమండలి ఎండీఎం.దానకిశోర్ పాల్గొన్నారు.

## జూన్ 2 నాటికే ఎల్బీనగర్–అమీర్‌పేట్ మెట్రో పూర్తి

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 నాటికి ఎల్బీనగర్–అమీర్‌పేట్ మార్గంలో మెట్రో సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. నగరంలో చేపట్టిన స్కైవాక్‌లు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లలో కొన్నింటిని జూన్‌లోను, మరికొన్నింటిని ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు. గ్రేటర్ శివార్లలో మురుగు కష్టాలను తీర్చేందుకు రూ.3100 కోట్ల వ్యయంతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధంచేసి డ్రైనేజీ మాస్టర్‌ప్లాన్ అమలుకు ఈ ఏడాదిలోనే శ్రీకారం చుడతామన్నారు.




దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

## ఇండోర్ స్టేడియం ప్రారంభం

మూసారంబాగ్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో నిర్మించిన షటిల్ ఇండోర్ స్టేడియాన్ని కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మంత్రి కేటీఆర్, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి జట్టుగా, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అహ్మద్ బలాల జట్టుగా కొంతసేపు షటిల్ ఆడారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, స్థానిక కార్పొరేటర్ సునరితారెడ్డి, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, జడ్సీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



స్టేడియంలో షటిల్ ఆడుతున్న మంత్రులు

## 'డబుల్' ఇళ్లలో 3 శాతం దివ్యాంగులకే: కేటీఆర్

జనాభాలో మూడు శాతం ఉన్న దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ పథకంలో మూడు శాతం ఇళ్లను కేటాయించాలని నగర కమిషనర్‌కు మంత్రి కేటీఆర్ సూచించారు. దివ్యాంగులకు దేశంలోనే ప్రత్యేక అవసరాల ఉద్యానవనాన్ని మన నగరంలో ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. శుక్రవారం మలక్‌పేట పరిధి లోని నల్గొండ చౌరస్తాలో జాతీయ దివ్యాంగుల పార్కును మంత్రి ప్రారంభించారు. నగరంలోనే కాక రాష్ట్రంలోని మరో ఆరు కార్పొరేషన్లలో దివ్యాంగుల పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. దివ్యాంగులకు విద్య ఇన్ఫోటెక్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఐటీ పార్క్ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ మాట్లాడారు.

### ఫ్లెక్సీ ఏర్పాట్లపై మేయర్ ఆగ్రహం

మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ మూసారంబాగ్ చౌరస్తా నుంచి స్టేడియం వరకు, స్టేడియం సమీపం ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై మేయర్ రామ్మోహన్ జీహెచ్ఎంసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. వీటిని ఏర్పాటు చేయించిన స్థానిక కార్పొరేటర్ సునరితారెడ్డికి రూ.50 వేలు, మాజీ కార్పొరేటర్ అస్లాంకు రూ.25 వేలు ఫైన్ విధించినట్లు ఏఎంహెచ్‌వో డాక్టర్ ఖాద్రీ తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బోధన



గోడలపై బొమ్మలను చూపిస్తూ పలుకుతున్న విద్యార్థులు



గోడలపై గీసిన బొమ్మలు

- ఆగ్లమాధ్యమంలో పెరిగిన విద్యార్థుల సంఖ్య
- ఆకర్షిస్తున్న పాఠశాల గోడలపై బొమ్మలు
- మరింత సహకరిస్తే పాఠశాలలు పటిష్టం

**దోమ(పరిగి):** సర్కారు బడి అనగానే పరిసరాల శుభ్రత లోపించి ఉండటం, శిథిలావస్థకు చేరిన గోడలు, కంపుకొట్టే మరుగుదొడ్లు, నామమాత్రంగా సాగే విద్యాబోధన పలు అంశాలు ప్రతి ఒక్కరికీ గుర్తుకొస్తాయి. కానీ ఇందుకు విరుద్ధంగా దోమ మండలంలో కొన్ని పాఠశాలల్లో పరిస్థితులు చూస్తే తెలుస్తుంది. ఆ పాఠశాలల్లో అడుగు పెడితే పచ్చదనం పలకరిస్తుంది. రంగు రంగు బొమ్మలతో నిండిన గోడలు కళకళలాడుతాయి. బడికి రామని మారం చేసే చిన్నారుల సైతం పాఠశాలలోని వాతావరణాన్ని చూస్తే చాలు వదిలి రామని అనేలా పాఠశాలను తీర్చిదిద్దారు. బాధ్యతగా పనిచేసే ఉపాధ్యాయులు చిన్నారుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారు. పలు పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టగానే కొంతమేరా విద్యార్థుల సంఖ్య పెరిగి విజయవంతంగా ముందుకు సాగుతున్నాయి.

దోమ మండలంలో 52 ప్రాథమిక పాఠశాలలు, 10 ఉన్నత పాఠశాలలు, 8 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో గతేడాది 12 పాఠశాలలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారు. దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు గ్రామాల నుంచి ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. దీంతో ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని చేరకుంటోంది. దీనికి తోడుగా కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల కృషితో పటిష్టత ఏర్పర్చుకుంటున్నాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలు ఉపాధ్యాయుల కృషిని ప్రశాంసిస్తున్నారు.

### ప్రైవేటుకు దీటుగా..

మండలంలోని గుండాల్, దాదాపూర్, మోత్కూర్, మల్లేపల్లి, దిర్సంపల్లి, కేషలమ్మతండా, దోర్నాల్‌పల్లి, గంజిపల్లి, ఐనాపూర్, పాఠశాలలో ఆంగ్ల మధ్యమాన్ని ప్రవేశపెట్టడంతో ప్రభుత్వం గతేడాది కంటే విద్యార్థుల సంఖ్య 10శాతం పెంచాలని నిబంధనలు పెట్టడంతో అంతకుమించి పాఠశాలలో చేర్పించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సమూహికంగా కష్టపడి మిగతా వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చాలా గ్రామాల నుంచి విద్యార్థులు ప్రైవేటుకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివేందుకు గ్రామాల్లో చైతన్యం తీసుకువచ్చారు. కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులే ఆంగ్ల మధ్యమం పుస్తకాలు కొని విద్యార్థులకు ఇవ్వడంతో మరింత ఆసక్తి పెరిగింది. దీంతో ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో చాలామంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు.

### ప్రత్యేకంగా ఆకర్షణగా రకరకాల బొమ్మలు

మండలంలోని కేషలమ్మతండా, గుండాల్, మోత్కూర్, మల్లేపల్లి, దోర్నాల్‌పల్లి దాదాపూర్‌తో పాటు పాఠశాలకు వెళితే ప్రతీ తరగతి గది గోడ తలుపు ఒక విజ్ఞానపు ఘనిగా దర్శనిమిస్తున్నాయి. పాఠశాల గోడలపై విద్యార్థులకు ఉపయోగపడేలా విజ్ఞాన, భౌగోళిక, శాస్త్రీయా, చారిత్రక అంశాలకు సంబంధించిన బొమ్మలను జీవకల ఉట్టి పడేలా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయులు తరగతి గది గోడలపై ఉన్న బొమ్మల సహాయంతో పాఠ్య పుస్తకాలల్లో ఉన్న అంశాలను వివరిస్తూ విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తున్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలు మరింత పటిష్టం కావాలంటే ప్రాథమిక స్థాయి పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ స్థాయిని అమలు చేస్తే బాగుంటుందని పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయి. ఇది అమలైతే ప్రభుత్వ పాఠశాలలు మరింత పటిష్టపడుతాయని పలువురు ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ఆంగ్ల మాధ్యమానికి స్పందన



గతేడాది మండలంలో 14 పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించాం. దాదాపుగా అన్ని పాఠశాలల్లో మంచి స్పందన వచ్చింది. పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడి సహకారంతోనే ఆంగ్ల మాధ్యమం కొనసాగుతోంది. ఈ ఏడాదిలో ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

*– హరిశ్చందర్, దోమ మండల విద్యాధికారి.*

# సమైక్య పోరాటానికి సిద్ధం కావాలి

**బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అనంతరెడ్డి**

**కొడంగల్ రూరల్:** ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాల్లో పాల్గొంటూ సాధన దిశలో ఉద్యమానికి గుండెకాయలా పని చేసిన న్యాయవాదుల సమస్యలు పరిష్కరించుకునేందుకు సమైక్యంగా పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మహబూబ్‌నగర్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మున్సిఫ్ కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. సెక్షన్ 41 సీఆర్ పీసీకి రాష్ట్ర ప్రభుత్వం సవరణ చేయాలని, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేల చొప్పున స్టైఫండ్ చెల్లించాలని, ప్రతీ బార్ అసోసియేషన్‌లో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో వంద కోట్లతో లా అకాడమిని ఏర్పాటుచేసి న్యాయవాదులకు పునఃశ్చరణ తరగతులు ఏర్పాటు చేయాలని, న్యాయవాదులందరికీ ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన న్యాయవాదులకు ఇళ్ల స్థలాలను అందించాలని, డెత్, రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ.10లక్షలు చెల్లించాలని కోరారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం దిశగా ఈ నెల 20వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీ అన్నపూర్ణ గార్డెన్స్‌లో నిర్వహించనున్న సదస్సుకు అధిక సంఖ్యలో న్యాయవాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, కొడంగల్ అధ్యక్షుడు టీ.రాములు, ప్రధాన కార్యదర్శి పీ.సుధాకర్‌రెడ్డి, న్యాయవాదులు బస్వరాజ్, వెంకటయ్యగౌడ్, వెంకటయ్య, మధుసుదన్‌రెడ్డి, విఎన్.గౌడ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బార్ అసోసియేషన్ అనంతరెడ్డి

## పాఠశాలల్లో రికార్డుల పరిశీలన



ఎక్‌మామిడిలో రికార్డులు తనిఖీ చేస్తున్న సభ్యులు

**నవాబుపేట(వికారాబాద్):** మండలంలోని ఎక్‌మామిడి, ఎల్లకొండ, గంగ్యాడ, మమ్మదాన్‌పల్లి, నవాబుపేట కేజీబీవీ ఉన్నత పాఠశాలలను కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు జిల్లా మానిటరింగ్ టీం శుక్రవారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఎస్‌ఏ1, ఎఫ్ఏ పరీక్షల మూల్యాంకనం, ప్రాజెక్టు వర్కులు, ల్యాబ్ పని, స్లీప్ టెస్టులు నిర్వహించిన విధానం, దిద్దిన పేపర్లను తనిఖీ చేశారు. అలాగే 3ఆర్ఎస్, మూత్రశాలల నిర్వహణ, చెట్లు–పచ్చదనం, తాగునీరు, మధ్యాహ్న భోజనం, ప్రీటెస్టు– పెస్టు టెస్టులు నిర్వహించిన విధానం, 10 వ తరగతి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విధానాన్ని తనిఖీ చేసినట్లు మానిటరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ సభ్యులు చంద్రప్ప, అశోక్, రవి, గోపాల్, ఉపాధ్యాయులు శివకుమార్, సత్యనారాయణ, కిష్టయ్య రామకృష్ణారెడ్డి, బిచిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మారుమోగిన అయ్యప్ప శరణు గోష

**పూజల్లో జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి**


పూజలో జెడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి

**పెద్దేముల్(తాండూరు):** మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి పడి పూజ శుక్రవారం వైభవంగా నిర్వహించారు. టీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు దాసరి చిన్న నర్సింలు కుమారుడు అరుణ్ మొదటిసారి మాలవేశారు. దీంతో గ్రామంలో అయ్యప్ప స్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల అయ్యప్పలు, మాజీ స్వాములతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పంచామృతాభిషేకం, గంధాభిషేకం, పుష్పాభిషేకం, స్వామి సహస్త నామ పరాయణం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచ్ పద్మమ్మగౌడ్, ఎంపీపీ వాణిశ్రీ, కోటపల్లి వ్యవసాయ శాఖ మాజీ చైర్ పర్సన్ బుజ్జమ్మ, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విద్యాసాగర్, గెమ్యానాయక్, ఎంపీడీఓ రామహరి ప్రసన్నతో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్సరీల్లో విజిలెన్స్ అధికారి తనిఖీ


ఎండిన మొక్కలను పరిశీలిస్తున్న అధికారి

**బొంరాస్‌పేట(కొడంగల్):** మండలంలోని బొంరాస్‌పేట, బురాన్‌పూర్ హరితహారం వన నర్సరీలను అటవీశాఖ విజిలెన్స్ అధికారి విజయానంద రావు శుక్రవారం తనిఖీ చేశారు. నర్సరీల్లో ఉన్న మొక్కలు, వాటి సంరక్షణ, వాటి పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలు పరిశీలించారు. నిర్వహణ సక్రమంగా లేని కారణంగా బురాన్‌పూర్‌లో లక్ష మొక్కలు పెంచగా ఏఒక్కటి నాటక ముందే సంరక్షణలోనే పాడయ్యాయని తేలింది. అలాగే గతేడాది 37వేల మొక్కలు, అంతకుముందు ఏడాదికి చెందిన 10వేల మొక్కలను పక్కన పెట్టగా నిర్వహణ వదిలేయడంతో ఎండిపోయినట్లు తనిఖీలో తేలింది. దీనిపై స్థానిక ఫారెస్టు అధికారులను నిలదీయగా కూలీల కొరత కారణంగా నర్సరీల నిర్వహణ దెబ్బతిని మొక్కలు ఎండిపోయే దశకు చేరినట్లు అధికారికి సెలవిచ్చారు. దీనిపై విజిలెన్స్ అధికారి మండిపడ్డారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఇందులో ఫారెస్టు రేంజ్ అధికారి మహ్మద్ యూసుఫ్‌పాషా, సిబ్బంది ఉన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

# శిక్షలు పడాల్సిందే!




## వివిధ నేరాల్లో తప్పించుకుంటున్న నిందితులు

- శిక్షల శాతం పెంచడమే లక్ష్యంగా ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్
- వివిధ కేసుల దర్యాప్తులో దిశా నిర్దేశానికి ఏర్పాటు

హైదరాబాద్ : ఏదైనా ఓ నేరం జరిగినప్పుడు నిందితులు దొరకడంతో పాటు నేరగాళ్ళకు శిక్షపడితే బాధితుడికి పూర్తి న్యాయం జరిగినట్లు. అయితే అనివార్య కారణాల నేపథ్యంలో 2017కు సంబంధించి సిటీలో ఈ కన్విక్షన్ రేట్ కేవలం 29 శాతంగా నమోదైంది. కేసుల దర్యాప్తు తీరును మెరుగు పరచడం, శిక్షల శాతం పెంచడం లక్ష్యంగా నగర పోలీసు విభాగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ (ఐఎస్‌సీ) సేవలు ఆన్‌లైన్‌లోనూ ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సిటీకి మాత్రమే సేవలు అందిస్తున్న దీని పరిధిని రాష్ట్ర స్థాయికి విస్తరించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.

**కేసుల దర్యాప్తుల్లో ఎన్నో అంశాలు..**

ఏ నేరంలో అయినా ఉదంతం చోటు చేసుకోవడం... కేసు నమోదు చేయడం... సాక్ష్యాధారాలు సేకరించడం... నిందితుల్ని అరెస్టు చేయడం... న్యాయస్థానంలో అభియోగపత్రాలు దాఖలు చేయడం... ప్రధానంగా ఈ దశలే ఉంటాయి. అయితే ఒక్కో కేసులో ఒక్కో విధానాన్ని అవలంభించాల్సి ఉంటుంది. చోరీ జరిగినప్పుడు కొన్ని రకాలైన సాక్ష్యాధారాలు సేకరిస్తే, హత్య జరిగినప్పుడు మరికొన్ని రకాలైనవి సేకరించాల్సి ఉంటుంది. ఏఏ ఆధారాలు సేకరించాలి? వాటిని ఎలా భద్రపరచాలి? ఏ సమయంలో ఫోరెన్సిర్ పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపాలి? తదితర అంశాలు వేటికవే ఉంటాయి. ఈ అంశాల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, అనుభవరాహిత్యంతో నిర్వహించినా ఆ ప్రభావం కేసు విచారణపై ఉంటుంది. ఫలితంగా న్యాయస్థానంలో కేసులు వీగిపోవడంతో పాటు దోషులు సైతం నిర్దోషులుగా బయటకు వచ్చే ఆస్కారం ఉంది.

**ఆ మూడే అత్యంత కీలకం...**

ఏదైనా నేరం జరిగినప్పుడు ఘటనాస్థలి నుంచి ఆధారాలు సేకరించడం, దర్యాప్తు చేయడం నుంచి అభియోగపత్రాలు దాఖలు చేయడం వరకు మూడు కోణాలు అత్యంత కీలక భూమిక పోషిస్తుంటాయి. ప్రాథమికంగా పోలీసులకు సంబంధించిన మాన్యువల్ ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుంది. ఓపక్క దీన్ని అనుసరిస్తూనే చట్ట పరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకుంటూ వాటిని పక్కాగా అమలు చేయాల్సిందే. ఈ రెంటికీ మించి ఘటనాస్థలి నుంచి సేకరించిన సాక్ష్యాధారాలను న్యాయస్థానం పరిగణలోకి తీసుకోవాలంటే దానికీ కొన్ని నియమనిబంధనల్ని పాటించాల్సిందే. ఇలా పోలీసు, లీగల్, ఫోరెన్సిక్... ఈ మూడు కోణాలను పరిగణలోకి తీసుకుంటూ దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. అయితే కేసుల దర్యాప్తు మధ్యలోకి వచ్చేసరికో, అభియోగపత్రాలు దాఖలు చేసేప్పుడో కేసు దర్యాప్తులో ఈ మూడింటికీ మధ్య పొంతన లేకపోవడంతో అనేక ఇబ్బందులు వస్తున్నాయి. ఇలాంటి సమస్యలకు పరిష్కారంగానే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ (ఐఎస్‌సీ) రూపుదిద్దుకుంది.

**కాల్ సెంటర్ మాదిరిగా ప్రారంభమై...**

నగర పోలీసు కమిషనరేట్ కేంద్రంగా పని చేస్తున్న ఐఎస్‌సీలో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు, నిపుణులే ఉన్నారు. పదవీ విరమణ చేసిన ఇద్దరు సీనియర్ పోలీసు అధికారులు, ఇద్దరు న్యాయ నిపుణులు, మరో ఇద్దరు ఫోరెన్సిక్/క్లూస్ ఎక్స్‌పర్ట్స్‌ను నియమించారు. ఒక్కో షిఫ్ట్‌లో ముగ్గురు చొప్పున రెండు షిఫ్టుల్లో 24 గంటలూ ఐఎస్‌సీలో అందుబాటులో ఉంటున్నారు. క్షేత్రస్థాయిలో ఉండే పోలీసు అధికారులు ఘటనాస్థలికి వెళ్ళినప్పటి నుంచి ఆ కేసులో అభియోగపత్రాలు దాఖలు చేసే వరకు ఏ దశలో, ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే ఈ సెంటర్‌ను సంప్రదిస్తున్నారు. ఫోన్‌కాల్, వీడియో కాన్ఫరెన్స్, చాటింగ్‌ల ద్వారా ప్రస్తుతం రోజుకు 40 మంది వరకు ఐఎస్‌సీని సంప్రదిస్తున్నారు.

**ఆన్‌లైన్‌లోకి విస్తరించిన ఐఎస్‌సీ సేవలు...**

అన్ని సందర్భాల్లోనూ ఫోన్‌కాల్స్, వీడియో కాన్ఫరెన్స్ లేదా చాటింగ్ ద్వారా తమ సందేహాలను తీర్చుకోవడం క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు సాధ్యం కావట్లేదు. మరోపక్క దీనికీ కొంతసమయం పడుతోంది. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఉన్నతాధికారులు ఐఎస్‌సీ సేవల్ని ఆన్‌లైన్‌లోకి విస్తరించారు. కేసుల దర్యాప్తునకు సంబంధించి వివిధ దశల్లో వచ్చే సందేహాలుగా పరిగణించే 500 ప్రశ్నలు, వాటికి జవాబుల్ని రూపొందించారు. వీటితో ఏర్పాటు చేసిన డేటా బేస్‌ను హైదరాబాద్ కాప్ యాప్‌లో పొందుపరిచారు. ప్రతి పోలీసుస్టేషన్‌కు ఓ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయి అధికారులు తమకు వచ్చిన సందేహాన్ని యాప్‌లోని ఐఎస్‌సీ విభాగంలో ఎంటర్ చేస్తారు. ఆ ప్రశ్న డేటాబేస్‌లోని 500 ప్రశ్నల్లో ఒకటైతే వెంటనే సమాధానం వస్తుంది. కొత్త ప్రశ్న అయితే ఐఎస్‌సీలోని నిపుణులు దాన్ని పరిశీలించి కనిష్టంగా 3 నిమిషాల నుంచి గరిష్టంగా 12 గంటల్లో సమాధానం ఇస్తారు. ఇలా ఎదురైన కొత్త ప్రశ్నల్ని డేటాబేస్‌లో చేర్చుకుంటూ వెళ్తున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ప్రతి రోజూ 25 నుంచి 30 మంది ప్రశ్నల్ని సంధించి, సమాధానాలు తెలుసుకుంటున్నారు.

---

## మార్చి 2 నుంచి 4 వరకు క్రెడాయ్ ప్రాపర్టీ షో..




క్రెడాయ్ ప్రాపర్టీ షో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జనార్దన్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్ : దేశంలోనే హైదరాబాద్ నగరం అత్యంత మెరుగైన సదుపాయాలతో, రియల్ రంగంలో ప్రముఖ గమ్యస్థానంగా మారిందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ బి.జనార్దన్‌రెడ్డి అన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మార్చి 2 నుంచి 4వ తేదీ వరకు హైటెక్స్‌లో నిర్వహించనున్న క్రెడాయ్ ప్రాపర్టీ షో బ్రోచర్‌ను శుక్రవారం సాయంత్రం ఆయన కాకతీయ హోటల్‌లో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ..గతంతో పోల్చుకుంటే నిర్మాణ అనుమతులు మరింత వేగవంతంగా ఇస్తున్నామన్నారు. అవినీతి, వేధింపులు గణనీయంగా తగ్గాయన్నారు. 2017 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. క్రెడాయ్ నగర అధ్యక్షులు ఎస్.రాంరెడ్డి మాట్లాడుతూ.. రూ.30 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు ధరల్లో నగరవ్యాప్తంగా పలు ప్రాపర్టీలు ప్రదర్శిస్తున్నామని..సుమారు 200కు పైగా కంపెనీలు ఇందులో పాల్గొంటున్నాయన్నారు. దీన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ కార్యదర్శి రాజేశ్వర్‌తోపాటు ఆనంద్‌రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, బి.రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# ఫుల్లుగా గల్లా!

- 'మహా' సంస్థలకు కాసుల పంట
- ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా హెచ్‌ఎండీకు రూ.507 కోట్లు,
- జీహెచ్‌ఎంసీకి రూ.304 కోట్ల ఆదాయం

హైదరాబాద్ : లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్) ద్వారా హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీలకు కాసుల వర్షం కురుస్తోంది. ఈ రెండు సంస్థలకు కలిపి ఇప్పటికి దాదాపు రూ.847 కోట్ల ఆదాయం సమకూరింది. దీనిలో హెచ్‌ఎండీఏకు రూ.507 కోట్లు, జీహెచ్‌ఎంసీకి దాదాపు 340 కోట్ల ఆదాయం వచ్చిందని అధికారిక సమాచారం. ఇక నాలాల ఫీజు రూపంలో రూ.166 కోట్లు వచ్చి హెచ్‌ఎండీఏ ఖజానాలో చేరాయి. ఇప్పటివరకు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు క్లియర్ అయిన వారిలో మరో 40 శాతం మంది ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు కట్టాల్సి ఉండటం, ఇప్పటికే పరిశీలనలో ఉన్న పది వేలకుపైగా దరఖాస్తులు క్లియర్ అయితే ఈ ఆదాయం మరో రూ.400 కోట్ల వరకు చేరుకునే అవకాశముందని హెచ్‌ఎండీఏ అధికారులు లెక్కలు వేస్తున్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్వీకరణ, ఆమోదం అంతా ప్రత్యేకంగా తయారుచేయించిన సాఫ్ట్‌వేర్ సహకారంతో చేపట్టామని, అనుమతుల జారీ పక్కాగా.. పారదర్శకంగా జరుగుతుందని హెచ్‌ఎండీఏ కమిషనర్ టి.చిరంజీవులు తెలిపారు.

**మరో రూ.400 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం...**

హెచ్‌ఎండీఏ పరిధిలో అక్రమ లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు 2015 నవంబర్‌లో ప్రభుత్వం అవకాశం కల్పించింది. మళ్లీ 2016 డిసెంబర్‌లో 20 శాతం అధిక రుసుంతో మరోసారి క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇలా పాతవి, కొత్తవి కలిపి 1,75,612 దరఖాస్తులు వచ్చాయి. టైటిల్ క్లియరెన్స్, టెక్నికల్ స్క్రూటిని, సైట్ ఇన్‌స్పెక్షన్, ఫైనల్ ప్రాసెసింగ్ ఇష్యూ...ఇలా నాలుగు దశల్లో 84,705 దరఖాస్తులను ఆమోదించారు. ప్రభుత్వ భూములు, సీలింగ్, శిఖం, మాస్టర్ ప్లాన్ రోడ్స్ తదితర స్థలాల్లో ఉన్నాయనే వివిధ కారణాలతో 69,675 దరఖాస్తులను తిరస్కరించారు. సైట్ ప్లాన్, లే అవుట్ ప్లాన్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు...ఇలా వివిధ పత్రాలని ఆన్‌లైన్‌లో ఆప్‌లోడ్ చేయని 1,091 మందికి షార్ట్‌ఫాల్ నోటీసులు పంపారు. ప్రారంభ ఫీజు కట్టనివి 9710 ఉండగా, ప్రాసెస్‌లో ఉన్న 9,906 దరఖాస్తులన్నీ మాస్టర్ ప్లాన్ విభాగంలోనే పెండింగ్‌లో ఉన్నాయి. వీటి క్లియరెన్స్‌కు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసినా ఇప్పటి వరకు ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. సంక్రాంతిలోపు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నా వాస్తవ పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయి. అయితే ఈ దరఖాస్తులు క్లియర్ అవడంతో పాటు ఇప్పటికే ఫీజు ఎస్‌ఎంఎస్ అందుకున్న వారు చెల్లిస్తే ఎల్‌ఆర్‌ఎస్ ఆదాయం రూ.900 కోట్లకు చేరుకోనుంది.

**శివార్లలో ఊపందుకున్న అభివృద్ధి...**

ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా వచ్చిన నిధులను నగర శివారు గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పించేందుకు హెచ్‌ఎండీఏ వెచ్చిస్తోంది. తద్వారా శివార్లలో అభివృద్ధి వేగం పెరిగింది. ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా హెచ్‌ఎండీఏకు ఇప్పటివరకు వచ్చిన రూ.507 కోట్ల ఆదాయాన్ని ప్రజల మౌలిక వసతులకు ఖర్చుబెడుతున్నారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల స్థానిక సంస్థల నుంచి వస్తున్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాత అధికారులు అక్కడి అవసరాలకు అనుగుణంగా రోడ్ల విస్తరణ, మురుగు నీటి పారుదల, వీధి దీపాల ఏర్పాటు, సెంట్రల్ మీడియన్‌లు అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో బాగంగానే సంగారెడ్డి మున్సిపాలిటీలో రూ.10 కోట్లు, పటాన్‌చెరులో రూ.మూడు కోట్లతో రహదారుల విస్తరణ, డ్రైనేజీ, సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల వసతుల పనులు శరవేగంగా సాగుతున్నాయి. సంగారెడ్డి పట్టణంలో రూ.6.59 కోట్లతో రెండు కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు, డ్రైనేజీ ఏర్పాటు, ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. రూ1.09 కోట్లతో 2.6 కిలోమీటర్ల మేర రిచ్–1 సెంట్రల్ మీడియన్ పనులను, రూ1.09 కోట్ల వ్యయంతో 2.6 నుంచి 5.4 కిలోమీటర్ల మేర రిచ్–2 సెంట్రల్ మీడియన్ పనులు చేస్తున్నారు. 5.5 కిలోమీటర్ల మేర సెంట్రల్ మీడియన్‌లో రూ1.34 కోట్లతో వీధి దీపాలు ఏర్పాటుచేస్తున్నారు. నందిగామ గ్రామంలో రూ.48 లక్షల వ్యయంతో 400 మీటర్ల డ్రైనేజ్ లైన్, 1.3 కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు పనులు చేస్తున్నారు. రూ.3 కోట్ల 59 లక్షలతో అమీన్‌పూర్‌లో రోడ్ల పనులు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో భువనగిరి మున్సిపాలిటీల్లో సెంట్రల్ మీడియన్ నిర్మాణం, నాలుగు కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు రూ.నాలుగు కోట్ల 20 లక్షలను హెచ్‌ఎండీఏ మంజూరు చేసింది. రంగారెడ్డి జిల్లాలో తొర్రూరులోని ఇంజాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి వై జంక్షన్ వరకు బీటీ రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.రెండు కోట్ల 95 లక్షలను మంజూరు చేసింది. భువనగిరి, తొర్రూరు పనులు తొందర్లోనే మొదలవుతాయని హెచ్‌ఎండీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు చెబుతున్నారు.

**జీహెచ్‌ఎంసీకి మరింత పెరగనున్న ఆదాయం..**

జీహెచ్‌ఎంసీలో చాలా మంది దరఖాస్తుదారులు చెల్లించాల్సిన పూర్తి ఫీజులు చెల్లించకపోవడంతో ఇంకా చాలా నిధులు రావాల్సి ఉంది. అందరూ చెల్లిస్తే మూడు నాలుగు రెట్ల ఆదాయం పెరిగే అవకాశం ఉంది. వచ్చిన నిధుల్ని జీహెచ్‌ఎంసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్సార్‌డీపీ, తదితర అభివృద్ధిపనుల కోసం వినియోగిస్తున్నారు.

**హెచ్‌ఎండీఏకు ఆదాయం ఇలా...**

వచ్చిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు: **1,75,612**
ఆమోదం: **84,705**, షార్ట్‌ఫాల్ **1091**, తిరస్కరణ **69,675**
ప్రాసెస్‌లో ఉన్నవి: **9906**, ప్రారంభ ఫీజు కట్టనివి **9710**, జీహెచ్‌ఎంసీకి బదిలీ అయినవి **525**
వచ్చిన ఆదాయం: రూ. **507** కోట్లు
నాలా ఆదాయం: నాలా రూ.**166** కోట్లు

జీహెచ్‌ఎంసీకి..
మొత్తం దరఖాస్తులు: **85,004**
అనుమతుల జారీ: **13,131**
షార్ట్‌ఫాల్స్: **38,097**
తిరస్కరించినవి: **3698**
ప్రాసెస్‌లో ఉన్నవి: **8291**
ప్రారంభ ఫీజు కట్టనవి: **13,332**
హెచ్‌ఎండీఏకు బదిలీ అయినవి: **595**
వచ్చిన ఆదాయం: రూ. **340** కోట్లు

## వెండితెర



హలో: ఏషియన్ శైలజ : (వికారాబాద్) 11.15, 2.15, 6.15, 9.15

ఎంసీప : సినీమాక్స్ (వికారాబాద్) 11.00, 2.00, 6.00, 9.00

ఎంసీప :శాంత్‌మహల్ (తాండూరు) 11.00, 2.00, 6.00, 9.00



**చీరలు కట్టి నారు పెంచుతున్నారు**

ధారూరు: రబీలో వరిని సాగుచేసేందుకు మండల కేంద్రానికి చెందిన ప్రవీణ్‌గౌడ్ అనే రైతు నారు పోశారు. మొలకెత్తిన నారును అడవి పందులు నాశనం చేస్తుండడంతో, నారుమడి చుట్టూ చీరలు కట్టి అవి లోపలికి రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ధారూరు మండల కేంద్రంలో సాక్షి కెమెరాకు ఈ దృశ్యం కంటబడింది.

# ఈసారైనా అధికారులు వచ్చేనా?

నవాబుపేట: ఈసారైనా మండల సర్వ సభ్య సమావేశం సజావుగా సాగేనా.. లేదా? అనే సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి. ప్రతీ మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ సమావేశానికి మండ లంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు రావాల్సి ఉంటుంది. కానీ మండల కేంద్రంలో నిర్వహించే ఈ సమావేశానికి సగంమంది అధికారులు రావడం లేదు. సమావేశాలకు హాజరుకాని అధికారులు ప్రజలకు ఎలాంటి న్యాయం చేస్తారని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకు జరిగిన సమావే శాల్లో అధికారులను నిలదీశారు.



అధికారులు లేకపోవడంతో బయటకు వెళ్తున్న సభ్యులు (ఫైల్)

ఎమ్మెల్యే కాలె యాదయ్య సైతం సమా వేశానికి రాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. అయినా గత మూడు నెలల కిందట జరిగిన సమావేశానికి

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా మారని వైనం**

ఆర్టీసీ, రోడ్డు రవాణా, ఎక్సైజ్, ఫారెస్టు, మార్కెటింగ్, పరిశ్రమలు, ఆర్ డబ్ల్యూఎస్, తూనికలు కొలతలు, తది తర శాఖల అధికారులు హాజరుకాలేదు. వారిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు కూడా తీసుకోలేదు. దీంతో అధికారుల్లో ఎలాంటి మార్పు కనిపించ డంలేదని మండలంలోని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. శనివారం జరిగే సమావేశానికైనా అధికారులం దరూ హాజరవుతారో లేదో చూడాలి.

## న్యూస్ బాక్స్

### ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఎన్నిక

అనంతగిరి: ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన జిల్లా అధ్యక్షుడు యాదగిరి తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ, ఉపాధ్యక్షుగా సతీష్, నాగవర్ధన్, సహా య కార్యదర్శిగా పరమేశ్వరి, అనిల్, ప్రవీణ్, శ్రీనివాస్‌లతో పా టు మరో ఏడుగురిని ఆఫీస్ బేరర్స్‌గా ఎన్నుకున్నారన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో విద్యా సమస్యలపై పోరాటం చేసి మా హక్కులను కాపాడుకుంటామన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయాంబర్స్‌మెంట్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వికారాబాద్‌లో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నారు.

### పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తాండూరు రూరల్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు గ్రామజ్యోతి కార్యక్రమ ట్రైనీ ఆఫీసర్, రిటైర్డ్ ఏంఈఓ శివకుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లా పూర్‌లో గ్రామజ్యోతి కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామజ్యోతి కమిటీలు ముఖ్యమన్నారు. గ్రామస్తులు అందరూ కలిస్తేనే గ్రామం బాగుంటుందని అన్నారు. గ్రామంలోని ప్రజలు ఇళ్లవద్ద ఇష్టం వచ్చినట్లు చెత్త వేయవద్దన్నారు. గ్రామజ్యోతి కమిటీలు ఏ విధమైన పనులు చేయాలో వివరించారు. ముఖ్యంగా ఎప్పటికప్పుడు మురుగు కాల్వలను తొలగించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీల్లో గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో గ్రామజ్యోతి కమిటీలను శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

## ఇంటర్వ్యూ

**దేవయ్య**

**ఐకేపీ ఏపీఎం, ధారూరు**

**అంశం: స్త్రీనిధి రుణాల మంజూరు**



ప్రశ్న: మండలంలో స్త్రీనిధి రుణాలు మంజూరు చేస్తున్నారా?

జవాబు: అర్హతగల గ్రామ సంఘాలకు స్త్రీనిధి రుణాలు మంజూరు చేస్తాం.

ప్రశ్న: ఇప్పటివరకు ఎన్ని స్త్రీనిధి రుణాలు మంజూరు చేశారు?

జవాబు: మండలంలో నాలుగు గ్రామాల్లోని సంఘాలకు రూ.6.21 కోట్లు మంజూరయ్యాయి.

ప్రశ్న: మండలంలో రుణ లక్ష్యం ఎంత?

జవాబు: మండలంలో 414 సంఘాలకు ఈ ఏడాది రూ.7.16 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

ప్రశ్న: ఎన్ని రుణాలు మంజూరు చేశారు?

జవాబు: రూ.1.62 కోట్లు రుణాలు అందజేశాం. ఇంకా రూ.6.16 కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉంది.

ప్రశ్న: రుణాల మంజూరులో జాప్యం జరుగుతోంది ఎందుకు?

జవాబు: ధారూరు ఎస్‌బీఐ పరిధిలో బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వడంలేదు. దీనికి కారణంగా కొన్ని సంఘాలకు రుణాల మంజూరులో జాప్యం జరుగుతోంది.

ప్రశ్న: ఈ బ్యాంకు పరిధిలో ఎన్ని సంఘాలకు ఎంత రుణం ఇవ్వాల్సి ఉంది ?

జవాబు: ధారూరు ఎస్‌బీఐలో 53 సంఘాలకుగానూ రూ.2.18 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రశ్న: మొండి బకాయిలు ఎన్ని ఉన్నాయి?

జవాబు: మొండి బకాయిలు రూ.4.85 కోట్లు ఉన్నాయి.

ప్రశ్న: మొండి బకాయిలను వసూలు చేస్తున్నారా?

జవాబు: ఇప్పటి వరకు రూ.2.86 కోట్లు వసూలు చేశాం.

– ధారూరు:

## టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, నాయకులు

ధారూరు:

మండల కేంద్రంలో టీయూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ బాబుసింగ్, జిల్లా అధ్యక్షుడు ఊర్వేశ విఠల్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర్వేశ విఠల్ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన నిర్వహించ తలపెట్టిన ఆయూత ధర్మ దీక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సంఘం నాయకులు వెంకటయ్య, రాజేందర్, భాస్కర్, విష్ణువర్ధన్, జగదీష్, యాదయ్యలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు విస్మరించిన ప్రభుత్వాలు



స్టేట్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి శరణప్ప

- తాండూరులో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలి
- సమాన పనికి సమాన వేతనం కల్పించాలి
- ఏఐటీయూసీ నాయకుల డిమాండ్

కరన్‌కోట్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను విస్మరించాయని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శరణప్ప విమర్శించారు.హైదరాబాద్ లోని ఏఐటీయూసీ కేంద్ర కార్యాలయంలో శుక్ర వారం జరిగిన స్టేట్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతంలో వేలమంది కార్మికులు ఉన్న ప్రభుత్వం ఇప్పటివ రకు తాండూరులో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుచే యకపోవడం శోచనీయం అని ప్రభుత్వం వెంటనే తాండూరులో ఆస్పత్రి ఏర్పాటుకు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. తాండూరు ప్రాంత లో ఉన్న సిమెంటు కర్మాగారాల కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. కార్మికులకు ఏఐటీయూసీ అండగా ఉండి వారి తరఫున ఎల్లప్పుడూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షకార్యద ర్శులు నర్సింహన్, రత్నాకర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్ఎన్.తివారి ఉన్నారు.


(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

# లక్ష్యాల సాధనకు దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం




బొమ్మనబోయిన శ్రీనివాస్,
సీనియర్ ఫ్యాకల్టీ, హన్మకొండ


## స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

**పరిచయం:** రాజ్యం మనుగడకు ప్రధాన ఆధారం.. రాజ్యాంగం. ప్రతి ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం అత్యవసరం. ఒక దేశ ప్రభుత్వ యంత్రాంగ రథచక్రాలు సాఫీగా సాగేందుకు రాజ్యాంగ సూత్రాలు మార్గదర్శకాలుగా పనిచేస్తాయి. రాజ్యాంగం అంటే.. దేశ పాలనా స్వభావం, లక్ష్యాల సాధన కోసం దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం. ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు, ఆసక్తులు, ఆదర్శాలను రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణాన్ని, రాజ్యాంగ సభ ఉద్దేశాలను, భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలను ఈ పాఠం స్థూలంగా వివరిస్తుంది. ఈ పాఠ్యాంశ అధ్యయనం ద్వారా విద్యార్థులు భారత రాజ్యాంగ ప్రాథమిక స్వరూపాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుంటారు.

- బ్రిటీష్ సామ్రాజ్యవాద, వలసవాద పాలన నుంచి భారతదేశం 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. అయితే స్వాతంత్ర్యానికి ముందే స్వతంత్ర భారత ప్రభుత్వ పాలనా విధానాల రూపకల్పన (రాజ్యాంగం) అవసరాన్ని గుర్తించారు. అందులో భాగంగా రాజ్యాంగ రచనకు 389 మంది మేధావులతో 1946, ఆగస్టులో రాజ్యాంగ సభ (పరిషత్తు) ఏర్పడింది. వీరిలో 292 మంది వివిధ రాష్ట్రాల నుంచి, 93 మంది స్వదేశీ సంస్థానాల నుంచి, 4 గురు చీఫ్ కమిషనర్ (కేంద్రపాలిత) ప్రాంతాల నుంచి ఎన్నికయ్యారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో వివిధ వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు చెందినవారు ఉన్నారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో 26 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందినవారితోపాటు 9 మంది మహిళలు కూడా ఉన్నారు. మెజార్టీ సభ్యులు మాత్రం భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందినవారు కాగా, తర్వాత స్థానంలో ముస్లింలీగ్ పార్టీకి చెందినవారు ఉన్నారు. అయితే 1947, ఆగస్టు 14న దేశ విభజన జరిగి పాకిస్తాన్ ఆవిర్భవించింది. దాంతో పాకిస్తాన్‌కు చెందిన 90 మంది సభ్యులు తగ్గి, రాజ్యాంగ సభ సభ్యుల సంఖ్య 299కు చేరింది. రాజ్యాంగ సభ సభ్యులంతా ప్రజలతో ప్రత్యక్షంగా ఎన్నికవ్వలేదు. అయినప్పటికీ దేశ ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజ్యాంగాన్ని రచించారు. రాజ్యాంగ సభ అధ్యక్షుడిగా బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.

### ముఖ్యాంశాలు

- రాజ్యాంగంలో పొందుపరచాల్సిన వివిధ అంశాల అధ్యయనానికి కొన్ని కమిటీలను ఏర్పాటు చేశారు. వాటిలో రాజ్యాంగ ముసాయిదా (డ్రాఫ్టింగ్) కమిటీ అతి ముఖ్యమైంది. దీన్ని 1947, ఆగస్టు 29న ఏర్పాటు చేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వంలోని 6 గురు సభ్యులు గల ఈ కమిటీ రాజ్యాంగ సభ సమావేశాల చర్చల ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించింది. రాజ్యాంగం 1949, నవంబర్ 26న రాజ్యాంగ సభతో ఆమోదం పొంది 1950, జనవరి 26 నుంచి పూర్తిగా అమల్లోకి వచ్చింది. దీనికి గుర్తుగా ఏటా జనవరి 26న గణతంత్ర (రిపబ్లిక్) దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం.
- ముసాయిదా రాజ్యాంగంలో 315 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉండగా, రాజ్యాంగం ఆమోదం పొందే సమయానికి 395 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉన్నాయి. తర్వాత కాలంలో రాజ్యాంగానికి వివిధ సవరణలు చేయడంతో రాజ్యాంగ అధికరణల సంఖ్య 448కు, షెడ్యూళ్ల సంఖ్య 12కు చేరుకున్నాయి. రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల సమయం పట్టింది.
- ప్రపంచంలో రెండు రకాల ప్రభుత్వాలు ఉన్నాయి. అవి.. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ, అధ్యక్ష తరహా ప్రభుత్వ వ్యవస్థ. ఇండియాలో మొదటి పద్ధతి అమల్లో ఉంది. రెండో తరహా వ్యవస్థకు అమెరికా మంచి ఉదాహరణ.
- ఏకీకృత విధానం (ఏకకేంద్ర), సమాఖ్య విధానమనే రెండు రకాల రాజ్యాంగ రూపాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం.. సమాఖ్య లక్షణాలతోపాటు ఏకీకృత లక్షణాలు కూడా కలిగుంది. భారతదేశ రాజ్యాంగంలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల రాజ్యాంగాల్లో ఉన్న మంచి సమాఖ్య లక్షణాలు లేవు. అదే సమయంలో బ్రిటన్‌లో ఉన్న పూర్తి ఏకీకృత లక్షణాలు కూడా లేవు.
- భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం.
- భారత రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. సమాజంలోని అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను కల్పించారు.
- పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల ప్రకారం రాజ్యాంగాన్ని సవరించొచ్చు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికలో 'సామ్యవాదం, లౌకికత్వం, సమగ్రత' పదాలను చేర్చారు. ఇది రాజ్యాంగ ప్రవేశికకు చేసిన ఏకైక సవరణ.
- కేశవానంద భారతి వర్సెస్ కేరళ (1973) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక సూత్రాల గురించి ప్రస్తావించింది. వీటిని సవరించే అధికారం పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

### 4 మార్కుల ప్రశ్న

**1. రాజ్యాంగంలో మౌలిక సూత్రాలుంటాయి. అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడే సామాజిక మార్పు వస్తుంది. ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? మీ కారణాలను పేర్కొనండి?**

*(సమకాలీన అంశాలపై ప్రతిస్పందన – ప్రశ్నించడం)*

**జ:** పై వ్యాఖ్యతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. ఏ దేశ రాజ్యాంగంలోఅయినా కొన్ని మౌలిక సూత్రాలుంటాయి. అవి.. రాజ్యాంగ స్వరూపాన్ని, ఉద్దేశాలను ప్రతిబింబిస్తాయి. రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చిన మౌలిక సూత్రాల లక్ష్యాలకు అనుగుణంగా వ్యవస్థలో మార్పులు రావాలి. దీంతోపాటు ప్రజల ఆకాంక్షలు నెరవేరాల్సిన అవసరం కూడా ఉంది. ప్రజలు రాజ్యాంగ పద్ధతిలో వ్యవస్థతో తలపడినప్పుడే ఈ సామాజిక మార్పు సాధ్యమవుతుంది. నేను ఈ వాస్తవాలతో ఏకీభవించడానికి కారణాలు..

- దేశ సార్వభౌమాధికారం ప్రజల చేతిలో ఉంటుంది. ప్రజలే పాలకులు, ప్రజల కోసం ప్రజలే చట్టాలు చేసుకుంటారు. ప్రజలతో కూడిందే వ్యవస్థ. ఇలాంటి వ్యవస్థలో అభివృద్ధి పూర్వక మార్పులకు ప్రజలు సిద్ధపడాలి.
- లౌకిక, సామ్యవాద సూత్రాలు జాతీయ సమైక్యతను, ప్రజల సంక్షేమాన్ని పెంపొందిస్తాయి. పాలనా వ్యవస్థ వీటిని అమలు చేయాలి. ప్రజలు జాగరూకులై అభివృద్ధి ఫలాలను అందుకోవాలి. పాలనా వ్యవస్థ ప్రజల కోరికలు, ఆకాంక్షలను పట్టించుకోనప్పుడు ప్రజలే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.
- రాజ్యాంగ సూత్రాల ప్రకారం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందించాలి. అలాగే పౌరుల్లో సమానత్వం, సౌభ్రాతృత్వాలను పెంపొందించాలి. వీటి ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రజల జీవితాల్లో ఫలప్రదమైన మార్పులు సంభవిస్తాయి. తద్వారా సామాజిక మార్పును ఆశించవచ్చు.
- రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాలనా వ్యవస్థ విస్మరించినప్పుడు ప్రజలు సమూహంగా ఏర్పడి సామాజిక వ్యవస్థలో మార్పు కోసం ప్రజాప్రతినిధులతో కూడిన పాలనా వ్యవస్థతో తలపడాల్సి వస్తుంది. రాజ్యాంగం కూడా దీన్నే కోరుకుంటుంది. పాలనా వ్యవస్థకు సామాజిక వ్యవస్థే ఆధారం.

### 2 మార్కుల ప్రశ్నలు

**1. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలకు ఎలాంటి స్వయంప్రతిపత్తి కల్పించారో తెలపండి.**

*(సమాచార సేకరణ నైపుణ్యం)*

**జ:** భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న 40వ ప్రకరణ.. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు, గ్రామాలకు స్వయం పాలనాధికారాల గురించి ప్రస్తావించింది. దానికి అనుగుణంగా పార్లమెంట్ 1992లో 73వ రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ.. గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించింది. దీంతోపాటు గ్రామ స్వయంపాలనకు అవసరమైన అధికారాలు, విధులు, బాధ్యతలను పంచాయతీ వ్యవస్థలకు కల్పించింది. వాటిలో ముఖ్యమైనవి.. గ్రామసభ ఏర్పాటు, ప్రత్యక్ష ఎన్నికలు, సీట్ల రిజర్వేషన్, మూడంచెల వ్యవస్థ, రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు, నిర్దేశిత పదవీకాలం తదితరాలు.

**2. భారత్, అమెరికా సమాఖ్య వ్యవస్థల మధ్య ముఖ్య భేదాలను పేర్కొనండి.** *(విషయావగాహన)*

**జ:** అమెరికా, ఇండియాల్లో సమాఖ్య వ్యవస్థ అమల్లో ఉంది. ఈ దేశాల్లో అనుసరిస్తున్న సమాఖ్య విధానాల్లో స్పష్టమైన తేడాలున్నాయి. అవి..

**భారత సమాఖ్య వ్యవస్థ:** 1. ఏక పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ఏక న్యాయ వ్యవస్థ, 2. సివిల్, క్రిమినల్ చట్టాల్లో సారూప్యత, ఏక విధానం, 3. అఖిల భారత సర్వీసులు.

**అమెరికా సమాఖ్య వ్యవస్థ:**

1. ద్వంద్వ పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ప్రత్యేక న్యాయ వ్యవస్థలు. 2. చట్టాల్లో సారూప్యత, ఏక విధానం లేదు 3. ప్రత్యేకంగా వేర్వేరు సర్వీసులు.

**3. అధ్యక్ష తరహా, పార్లమెంటరీ తరహా వ్యవస్థల మధ్య తేడా ఏమిటి?**

**జ: అధ్యక్ష తరహా వ్యవస్థ:** దేశ పరిపాలనాధికారాలన్నీ అధ్యక్షుడి చేతిలోనే ఉండే ప్రభుత్వ వ్యవస్థ. అధ్యక్షుణ్ని ప్రభుత్వాధినేత, దేశాధినేత అని కూడా పిలుస్తారు. అధ్యక్షుడు ప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణాధికారిగా ఉంటాడు. **ఉదా:** అమెరికా

**పార్లమెంటరీ తరహా వ్యవస్థ:** పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా మెజారిటీ సీట్లు పొందిన పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలను మంత్రిమండలి నిర్వర్తిస్తుంది. ఈ విధంగా శాసననిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖల అధికారాల సమన్వయంతో కూడిన వ్యవస్థను పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ అంటారు. మంత్రిమండలి నాయకుడిని ప్రధానమంత్రి అంటారు. ఆయనే ప్రభుత్వాధినేతగా ఉంటారు. ఆయన సలహాలు, సూచనల మేరకే దేశాధినేత అయిన అధ్యక్షుడు (రాష్ట్రపతి) నడుచుకోవాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థలో వాస్తవ కార్యనిర్వాహణాధికారి ప్రధానమంత్రి.
**ఉదా:** బ్రిటన్, ఇండియా

### 1 మార్కు ప్రశ్నలు

**1. రాజ్యాంగ ముసాయిదా సంఘం అంటే ఏమిటి? దాని చైర్మన్ ఎవరు?**

**జ:** రాజ్యాంగ సభ నియమించిన వివిధ కమిటీల నివేదికలపై రాజ్యాంగ సభ తీసుకున్న నిర్ణయాల సారాంశం ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించే మేధావుల బృందం (కమిటీ). భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డా.బి.ఆర్. అంబేద్కర్.

**2. రాజ్యాంగ ప్రవేశిక అంటే ఏమిటి?**

**జ:** రాజ్యాంగ స్థూల స్వరూపాన్ని క్లుప్తంగా పరిచయ వాక్యాలతో చెప్పే పత్రమే రాజ్యాంగ ప్రవేశిక. ఇది రాజ్యాంగ మౌలిక సూత్రాలను తెలుపుతోంది. దీన్ని రాజ్యాంగానికి దర్పణంగా, ముందుమాటగా కూడా పేర్కొంటారు.

**3. ఏకీకృత విధానం, సమాఖ్య విధానం మధ్య ప్రధానమైన తేడా ఏమిటి?**

**జ: ఏకీకృత విధానం:** దేశ పాలనాధికారాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉండటం. ఇది ఏకకేంద్ర ప్రభుత్వ వ్యవస్థ ముఖ్య లక్షణం. **ఉదా:** బ్రిటన్.

**సమాఖ్య విధానం:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలు స్పష్టంగా విభజితమై ఉండటం.
**ఉదా:** అమెరికా, ఇండియా మొదలైనవి.

**4. ఉమ్మడి జాబితా అంటే ఏమిటో తెలపండి.**

**జ: ఉమ్మడి జాబితా:** కేంద్రానికి, రాష్ట్రాలకు ఉమ్మడిగా గల అధికారాలను తెలిపే అంశాల జాబితాను ఉమ్మడి జాబితా అంటారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రం, రాష్ట్రాల మధ్య చట్టాలు చేసే అధికారాలు విభజితమై ఉంటాయి. **ఉదా:** భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో 47 అంశాలను పేర్కొన్నారు.

**5. రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి?**

**జ:** రాజ్యాంగబద్ధంగా దేశ మౌలిక రాజ్యాంగంలో చేసే అవసరమైన మార్పునే రాజ్యాంగ సవరణ అంటారు. సవరణ అంటే రాజ్యాంగంలో అప్పటికే ఉన్న అధికరణలను తొలగించవచ్చు లేదా మార్చవచ్చు, కొత్తవాటిని చేర్చవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన రాజ్యాంగ సవరణలను చట్టసభలు ఆమోదిస్తాయి.




# 'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను'

(Dwaraka) https://t.me/telugudailynews



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
నాగార్జున ప్రభుత్వ డిగ్రీ
కళాశాల, నల్లగొండ

## మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో 'అక్షరాజ్య కూటమి'లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా' తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన 'కెమాల్' అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషే

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. 'చైనా జాతి పిత' అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లోరెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. 'నల్లచేయి' అనే గుర్తు ఉన్న 'నరోరా ఒబ్రానా సంస్థ' ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. 'మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది' అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు 'ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్'ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే 'కంకార్డేట్' అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ ఫయిస్
4) పోప్ 5వ ఫయిస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. 'యుద్ధం ప్రభువుల జాతీయ పరిశ్రమ' అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో 'షింటో' ప్రాచీన మతం. 'షింటో' అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్థ దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. 'ఆసియా ఆసియావాసులకే' అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు

23. నెపోలియన్ బోనాపార్టే 'భూఖండ విధానం' ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. 'బ్లడ్ అండ్ ఐరన్ పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. 'స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది' అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో



పోటీ పరీక్షల ప్రత్యేకం
వరల్డ్ హిస్టరీ

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన 'రహస్య పోలీస్ దళం' ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్ఫూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. 'ప్రాచ్య విజ్ఞాన కోశం' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంఫ్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లొరెన్స్ 4) రోమ్

34. 'కార్బోనరీ' అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. 'టర్కీ టర్కులకే' అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహ్ ఒక్యార్
4) జెనిట్ జౌరక్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. 'ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ' అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో 'బాక్సర్ తిరుగుబాటు' ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. 'మెయిజీ' అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా 'ప్రజా రిపబ్లిక్' ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. 'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను' అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. 'ఐరోపా జబ్బు మనిషి' అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ట్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. 'బ్యాటిల్ ఆఫ్ నేషన్స్' అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. 'పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం


57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 1 | 4) 2 | 5) 4 |
| 6) 4 | 7) 1 | 8) 1 | 9) 1 | 10) 2 |
| 11) 2 | 12) 4 | 13) 1 | 14) 3 | 15) 1 |
| 16) 2 | 17) 4 | 18) 3 | 19) 1 | 20) 1 |
| 21) 4 | 22) 3 | 23) 2 | 24) 4 | 25) 1 |
| 26) 3 | 27) 4 | 28) 1 | 29) 3 | 30) 2 |
| 31) 3 | 32) 2 | 33) 2 | 34) 3 | 35) 2 |
| 36) 1 | 37) 4 | 38) 1 | 39) 4 | 40) 1 |
| 41) 1 | 42) 4 | 43) 3 | 44) 1 | 45) 2 |
| 46) 1 | 47) 4 | 48) 1 | 49) 2 | 50) 4 |
| 51) 1 | 52) 1 | 53) 2 | 54) 3 | 55) 4 |
| 56) 1 | 57) 4 | 58) 1 | 59) 3 | |

Current Affairs Mobile App
Updated Version
Daily, Weekly, Monthly Updates and Bit banks
Also Find General Essays,
General Knowledge and Jobs
సాక్షి
SAKSHI EDUCATION

Get it on GOOGLE PLAY
Available for Windows Phone
www.sakshieducation.com

నాన్నా చెప్పవా

## బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.


## గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


## రంగులు దిద్దండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి



పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుగా కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!


పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| toy | b | o | a | t | p | p |
| boat | x | y | b | c | e | o |
| star | f | s | e | m | a | t |
| potty | s | t | a | o | c | t |
| peach | y | a | c | s | h | y |
| beach | p | r | h | y | o | t |

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



(Dwaraka) https://t.me/telugudailynews

## వైఎస్సార్‌సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా మీనాజ్



నాయకులకు కండువాలు వేసి అభినందిస్తున్న భాను పవార్

**తాండూరు:** వైఎస్సార్‌సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా మీనాజ్‌ను నియమించినట్లు ఆ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భానుపవార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ తాండూరు మండల సేవాదళ్ అధ్యక్షుడిగా ఎస్‌కే అబ్దుల్లాను కూడా నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఇరువురికి పార్టీ కండువాలతో స్వాగతం చెప్పారు. అనంతరం భాను పవార్ మాట్లాడుతూ.. పార్టీని జిల్లాలో బలోపేతం చేస్తామని చెప్పారు. గ్రామాల్లో తమ పార్టీకి మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అమ్రేశ్, అబ్దుల్లా, మహబూబ్, అజార్, ఇబ్రహీం, హుస్సేన్, మోయిన్ తదితరులు ఉన్నారు.

## బంగారు ఆభరణాల గుర్తింపుపై శిక్షణ

**సాక్షి, హైదరాబాద్:** బంగారు ఆభరణాల గుర్తింపుపై శిక్షణా తరగతులను గోల్కొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైమండ్స్ కార్యాలయంలో ఈ నెల 8వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు శుక్రవారం మేనేజర్ బషారద్ హైమద్ సిద్దిఖీ తెలిపారు. 916 కేడీఎం, హాల్‌మార్కింగ్, 24, 21, 22, 18 క్యారెట్ల గుర్తింపుపై థియరీ, ప్రాక్టికల్స్ నిర్వహించడంతో పాటు కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి గోల్డ్ అప్రయిజర్స్‌గా కో–ఆపరేటివ్ బ్యాంక్స్, ఫైనాన్స్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. 10వ తరగతి పాసై వయస్సుతో నిమిత్తం లేకుండా ఎవరైనా కోర్సులో చేరవచ్చన్నారు. వివరాలకు 92461 77335.

# స్త్రీలపై వివక్షను మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



సదస్సుకు హాజరైన మహిళలు

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ త్రిపురాన వెంకటరత్నం
- మహిళలపై దాడులు ఇంకా కొనసాగడంపై ఆందోళన
- మహిళా రక్షణకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం విశేష కృషి: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

వికారాబాద్ అర్బన్:

మహిళా చట్టాలపై గ్రామగ్రామాన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం గుర్తుచేశారు. మహిళలపై వివక్ష, జోగిని వ్యవస్థ వంటి ఆచారాలను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు.

వికారాబాద్‌లోని అంబేడ్కర్ భవనంలో ఏర్పాటుచేసిన మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు శుక్రవారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలను కాపాడేందుకు ఎన్ని చట్టాలు ఉన్నా దాడులు, అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలు ఎన్ని ఉన్నా ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదని వాపోయారు. నాటి నుంచి నేటివరకు మహిళల పట్ల లింగ వివక్ష కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా పాఠశాల నుంచి కళాశాల, ఉద్యోగ ప్రదేశాల్లో కూడా స్త్రీలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రేమ పేరుతో అమ్మాయిల ప్రాణాలు తీయడం అలవాటుగా మారిందని, వివక్ష, దాడుల నుంచి యువతులు, పిల్లలు, మహళలు రక్షించుకోవాలని సూచించారు. చట్టాలను కూడా ప్రభుత్వాలు గట్టిగా అమలుచేస్తే ప్రతి మహిళకు మేలు జరిగే అవకాశం ఉందని చెప్పారు.

**కృతజ్ఞతాభావంతో ఉండాలి..**

నేటికీ జోగిని వ్యవస్థ కొనసాగడం ఆందోళన కలిగించే అంశం అని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పేర్కొన్నారు. ఆధునిక యుగంలో ఇంకా ఇలాంటి వ్యవస్థలు కొనసాగడం దారుణమని, దేవుళ్ల పేరు మీద అమ్మాయిలను వదలడం సరికాదన్నారు. గ్రామాల్లో పెద్దలు ఇలాంటి మూఢాచారాలను పేదలపై రుద్దకూడదని సూచించారు. మహిళల పట్ల పురుషులు కృతజ్ఞతాభావంతో ఉండాలని చెప్పారు. మహిళలు అన్నీ రంగాల్లో రాణించడానికి తోడ్పడాల్సిన అవసరం ఉందని తెలిపారు. చట్టసభలు, రాజకీయాల్లో రాణించేందుకు ప్రభుత్వాలు కూడా అవకాశాలను మరింత కల్పించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళల రక్షణకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా పూర్తి రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని గుర్తుచేశారు. షీ టీంలు ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పిస్తోందని తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు అంగన్‌వాడీ, ఏఎన్‌ఎం, మహిళ సంఘాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జోత్స్న, జిల్లా మహిళ సమాఖ్య అధికారి ఇందిర, న్యాయవాది విజేత, ఎంపీపీ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందరికీ అందాలి



సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్

- కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్
- బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి సమీక్ష

**వికారాబాద్ అర్బన్:** సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలని కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తన చాంబర్‌లో జిల్లాస్థాయి అధికారులతో తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ, కాకతీయ, హరితహారం, సమగ్ర భూ సర్వేతో పాటు అన్ని రకాల పథకాలను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు కృతనిశ్చయంతో పనిచేయాలని సూచించారు. వసతిగృహాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు, బాలిక వసతిగృహాల్లో మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు పూర్తి ప్రణాళికలు తయారు చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఉత్తీర్ణత వందశాతం సాధించేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేసి కార్యాచరణ అమలుచేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. పేద ఎస్సీ, ఎస్టీలకు పంపిణీ చేసేందుకు అవసరమైన వ్యవసాయ భూమిని ఇతరుల నుంచి కొనుగోలు చేసేందుకు రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచి, కేసీఆర్ కిట్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి చెప్పారు. పంట బీమా చేసుకున్న ప్రతి రైతుకు రశీదు ఇచ్చి భీమా అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌ను కలిసి ఎస్పీ అన్నపూర్ణ జిల్లాలో అమలు చేస్తున్న భరోసా కేంద్రాలు, శాంతిభద్రతలు తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ విశ్వనాథం, వేణుమాదవరావు, డీఆర్‌డీఓ జాన్సన్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి
- యాలాలలో అభివృద్ధి పనులపై సమీక్ష



అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సునీతారెడ్డి

**యాలాల (తాండూరు):** గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేయకుండా విధులు నిర్వహించాలని అధికారులను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ఆదేశించారు. యాలాలలో విధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ డీఈ నీరజ చేపట్టిన పనులు వివరించారు. మిషన్ కాకతీయ మూడో దఫాలో మొత్తం 28 పనులకు ప్రతిపాదనలు పంపగా, ఒకటికి మంజూరు లభించిందని తెలిపారు. జుంటుపల్లి ప్రాజెక్టు కాల్వల విషయంలో తగిన చర్యలు తీసుకున్నామని, అక్కంపల్లి రైతులతో పాటు దిగువ వరకు సాగునీరు పారేలా చూస్తున్నట్లు వివరించారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మొత్తం 47 పనుల్లో భాగంగా 30 పురోగతిలో ఉన్నాయని చెప్పారు. కాగా ఇటీవల బషీరాబాద్ మండలంలో 20 మీటర్ల లోపే కొత్తగా బోర్లు ఎందుకు వేశారని డీఈని జెడ్పీ చైర్‌పర్సన్ నిలదీశారు. పంచాయతీ రాజ్ శాఖపై డీఈ గోపీనాథ్ మాట్లాడుతూ.. మొత్తం 180 పనులకు 149 పూర్తయ్యాయని, 25 పురోగతిలో ఉండగా, మిగితావి ప్రారంభం కాలేవని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో రూ.3 లక్షలతో చేపట్టబోయే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చైర్‌పర్సన్ ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యంగా ఉండకుండా వెనువెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయన్నగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సిద్రాల శ్రీనివాస్, ఎంపీడీఓ సుధాకర్, మాజీ ఎంపీపీ పురుషోత్తంరావు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు అనంతయ్య ఉన్నారు.

## ‘వినికిడి సమస్యకు ప్రెజర్ పాయింట్ థెరపీ చికిత్స’

పంజగుట్ట:

వినికిడి సమస్యతో బాధపడుతున్న వారికి మందులు, శస్త్రచికిత్స అవసరం లేకుండా ప్రెజర్‌పాయింట్ థెరపీ ద్వారా చికిత్స చేయనున్నట్లు సాయి అనన్వి క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ హన్స్ పాటిల్ తెలిపారు. ఈ నెల 9, 10వ తేదీల్లో హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్డు నం.12లోని తమ క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు కూడా చేయనున్నట్లు వెల్లడించారు. వినికిడి సమస్యతో బాధపడుతున్న సుమారు 10 వేల మందికి తాము విజయవంతంగా చికిత్స చేసినట్లు వివరించారు. సమస్య ఉన్నవారు ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి 1 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సంప్రదించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం 80088 62455 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

## అధికారుల తీరుపై దళిత సంఘాల ఆగ్రహం



మాట్లాడుతున్న న్యాయవాది భవనప్ప, దళిత ప్రజాసంఘాల నాయకులు

**బొంరాస్‌పేట(కొడంగల్):** రేగడిమైలారంలో దళితుడు మహేశ్వరం వెంకటప్ప భూతగాదాలో రాజకీయ ఒత్తిళ్లతో రెవెన్యూ నిబంధనల ఉల్లంఘన, కోర్టు ధిక్కారం చేశారని దళిత సంఘాలు ఆరోపించాయి. వెంటనే మండల అధికారులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వివిధ కుల, ప్రజా సంఘాల నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితుల భూముల్లో చోటుచేసుకున్న భూసమస్యలను రెవెన్యూ, పోలీసు అధికారులు రాజకీయ ఒత్తిళ్లు, తదితర కారణాలతో దళితులను బాధితులుగా చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయబద్ధంగా దళితులకు అన్నీ అర్హతలు ఉన్నాయని, ఈ విషయంలో హైకోర్టు, సివిల్ కోర్టుల్లో విచారణలో ఉందని తెలిపారు. న్యాయబద్ధఃగా వెంకటయ్యకు సదరు చెందాలని న్యాయవాది భవనప్ప స్పష్టం చేశారు. కోర్టులో ఉన్న భూ విషయంపై రెవెన్యూ అధికారుల, పోలీసుల అత్యుత్సాహం సరికాదని పేర్కొన్నారు. కాస్తులో ఉంటూ సాగుచేసిన భూమిలోని కందిపంటను అధికారులు శాంతిభద్రతల పేరుతో బాధితుడికి దక్కకుండా చేయడం సరికాదన్నారు. దళితుల భూమి విషయంలో సరైన న్యాయం జరగకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొనింటి చంద్రయ్య, నాయకులు డప్పు వెంకటయ్య, లక్ష్మయ్య, సీఐటీయూ డివిజన్ నాయకుడు బుస్స చంద్రయ్య, టీమాస్ ఫోరం మండల కన్వీనర్ కరుణాకర్, నాయకులు ఎరుకల సంఘం నర్సిములు, శకనప్ప, శ్రీనివాస్‌లున్నారు.

## పరస్పర సహకారంతో ముదిరాజ్‌ల అభివృద్ధి


రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ముదిరాజ్‌ను సన్మానిస్తున్న జెడ్పీ మాజీ వైస్ చైర్మన్

**కొడంగల్ రూరల్ :** పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ముదిరాజ్‌లు బలోపేతం కావాలని ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ముదిరాజ్ ఆకాంక్షించారు. మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ముదిగండ్లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటూ ముదిరాజ్‌లు రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి సాధించాలని కోరారు. అనంతరం సంఘం కోస్గి మండల ఇన్‌చార్జి అందె బాబన్న, మహబూబ్‌నగర్ జిల్లా ఫిషరీస్ సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణల ఈ సందర్భంగా సన్మానించారు.

## శిథిలమైన కమ్యూనిటీ భవనం


శిథిలమైన భవనం

**కొడంగల్ :** పట్టణంలోని తెలుగుగేరిలో బీసీ కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. ప్రమాదం జరగకముందే భవనాన్ని కూల్చి దాని స్థానంలో కొత్తగా భవనం నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఇంటర్‌లో డిగ్రీ

- ఇంటర్ కళాశాలలో డిగ్రీ తరగతులు
- భవనం లేకపోవడంతో ఏడేళ్లుగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- కొన'సా..గు'తున్న డిగ్రీ కళాశాల భవనం


బేస్‌మెంట్ లెవల్‌లో ఉన్న డిగ్రీ కళాశాల భవన పనులు



ఇంటర్ భవనంలోనే డిగ్రీ చదువులు

**కొడంగల్ :**

ఇంటర్ కాలేజీలోనే డిగ్రీ చదువులు, సొంత భవనం లేక ఇబ్బందులు, వంతుల వారీగా తరగతుల, డిగ్రీ కళాశాల భవన నిర్మాణంలో జాప్యం ఇవన్నీ కలిపితే విద్యార్థుల చదువుకు ఇక్కట్లు. ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి కృషి చేస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించడానికి బండల ఎల్లమ్మ ఆలయ సమీపంలో 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్నీ కేటాయించి రూ.2.25 కోట్లతో భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. నిధుల లేమితో పనులు ఆగినట్లు ప్రచారం జరుగుతోంది. సుమారు 450 మంది విద్యార్థులు బీఏ, బీఎస్సీ, బీజెడ్‌సీ, బీకాం చదువుతున్నారు. సొంత భవనం లేకపోవడంతో ఏడేళ్లుగా ఇంటర్మీడియేట్ కళాశాల భవనంలోనే విద్యాభ్యాసం చేస్తున్నారు. షిఫ్టింగ్ విధానంలో ఉదయం ఇంటర్మీడియేట్, మధ్యాహ్నం డిగ్రీ తరగతులు కొనసాగుతున్నాయి. కేవలం ఒక పూట మాత్రమే తరగతులు కొనసాగుతుండడంతో పూర్తిస్థాయిలో పాఠాలు సాగని పరిస్థితి ఏర్పడింది. బీఎస్సీ, బీజెడ్సీ, విద్యార్థుకు ప్రాక్టికల్ ల్యాబ్‌లు లేవు. ఏడేళ్లళ్ల కిందట అప్పటి ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా డిగ్రీ కళాశాలను మంజూరు చేశారు. కానీ అప్పటి నుంచి ఇప్పటిదాకా కళాశాల నిర్మాణం కాలేదు. దీంతో ఇంటర్ కళాశాల భవనంలోనే డిగ్రీ కొనసాగుతోంది.

## నియోజకవర్గ అభివృద్ధికి టీఆర్‌ఎస్సే అడ్డు !

**టీఆర్‌ఎస్‌పై కాంగ్రెస్ నాయకుల మండిపాటు**


మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

**కొడంగల్ రూరల్ :** దౌల్తాబాద్ మండలంలో కళాశాల నిర్మాణ పనులకు ప్రభుత్వ అనుమతి లేదని గెయిల్‌కు మద్దూరు జెడ్పీటీసీ లేఖ రాయడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. అతడు లేఖ రాయడం అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దౌల్తాబాద్ మండలంలో గెయిల్ సంస్థ ద్వారా నవంబర్ 16వ తేదీ 2017న నిధులు మంజూరుకాగా డిసెంబర్ 4వ తేదీన పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అభివృద్ధిని జీర్ణించుకోలేని మంత్రులు లక్ష్మారెడ్డి, మహేందర్‌రెడ్డి మద్దూరు జెడ్పీటీసీ అనసూయ బాల్‌సింగ్ నాయక్‌తో కలిసి గెయిల్ సంస్థకు లేఖ రాయించినట్లు ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా మద్దూరు జెడ్పీటీసీ సభ్యుడికి వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కళాశాల పనులను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. చిల్లర రాజకీయాలకు అమ్ముడుపోయిన బాల్‌సింగ్ నాయక్‌కు విద్యార్థులు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. అప్పట్లో కలెక్టర్ హామీ మేరకు పనులు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. అభివృద్ధి చేస్తామంటున్న మంత్రులు ఉత్తర ప్రగల్భాలు పలకడం మానుకోవాలని, అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గతంలో హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అసెంబ్లీలో ఐటీఐ కళాశాల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో మినీ స్టేడియం కోసం నిధులు మంజూరైనా నిర్మాణంలో అడ్డుకుంటున్నారని వాపోయారు. నియోజకవర్గంలో ఎవరేం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని, మంత్రులు అభివృద్ధిని అడ్డుకోవడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ యూసుఫ్, నందారం ప్రశాంతు, కృష్ణంరాజు, శివప్ప, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## లోకల్ వాయిస్

### చెత్త తొలగించాలి



**కొడంగల్:** పట్టణంలోని బాలాజీనగర్, కుమ్మరివాడ కాలనీల్లో ఉన్న చెత్తను తొలగించాలి. గుడి నుంచి కోస్గి వెళ్లే రోడ్డులో దుర్గంధం వెదజల్లుతోంది. దోమల బెడద అధికంగా ఉండడంతో విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉంది. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి. *– భీమయ్య, కొడంగల్*

### కందుల ధర పెంచాలి



**కొడంగల్:** ప్రభుత్వం కందుల ధరను పెంచాలి. ప్రస్తుతం మార్కెట్‌లో ఇస్తున్న మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదు. అధిక ధరలకు రైతుల నుంచి కందులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలి. *– చక్కయ్య. కొడంగల్*

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
వెంకటరమణ 9912220528

మన కొడంగల్
సాక్షి వికారాబాద్
శనివారం | జనవరి | 6 | 2018

(Dwaraka) https://t.me/telugudailynews

## న్యూస్ బాక్స్

### శిథిలావస్థలో అప్పాయిపల్లి పాఠశాల భవనం


శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం

**కొడంగల్ :** మండల పరిధిలోని అప్పాయిపల్లిలో ప్రాథమికోన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. పాఠశాలలో సుమారు 160 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కూలడానికి సిద్ధంగా ఉన్న తరగతి గదుల్లో విద్యార్థులు భయంభయంగా ఉంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

### ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

**కొడంగల్ రూరల్ :** ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) నాయకులు డిమాండ్ చేశారు. కొడంగల్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంఘం క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, గౌరవ అధ్యక్షుడు పందెం శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి కృష్ణయ్య, సభ్యులు సిద్దు మల్లేశ్, రాములు, బాల్‌రాజ్, శ్రీనివాస్, నారాయణ, చంద్రకాంత్, పూర్ణిమ, రజిత, బస్వలింగమ్మ, సుజాత, శారద పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు


ప్రహరీ ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ నీతారెడ్డి

**యాలాల:** పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొన్నారు. మండలంలోని మల్‌రెడ్డిపల్లి, సంగెంకుర్దు, యాలాల గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీని ప్రారంభించారు. మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయనున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయన్నగౌడ్, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్‌లు విజయలక్ష్మి, హన్మంతు, నర్సమ్మ, ఎంపీటీసీ సభ్యులు శంకర్, రూపవతి, సుభాన్‌రెడ్డి, నాయకులు పురుషోత్తంరావు ఉన్నారు.

# ఆరుబయటే అభ్యాసం

- కరన్‌కోట్ ఉన్నత పాఠశాలలో గదుల కొరత
- చెట్లకింద పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులు


ఆరుబయట నిర్వహిస్తున్న తరగతులు

**కరన్‌కోట్:** ప్రభుత్వ బడుల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అది నెరవేరడం లేదనే విమర్శలొస్తున్నాయి.తరగతి గదులు లేక ఆరుబయట చదువుతూ అవస్థలు పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు కాని పట్టించుకోకపోవడంపై విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాండూరు మండలం కరన్‌కోట్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 760 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఆరుబయట చెట్లకింద, వరండాల్లో తరగతులను నిర్వహిస్తున్నారు. చెట్ల కింద పాఠాలు బోధించడంతో ఎండకు, వానకు, చల్లని గాలులు వీచినపుడు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు చెట్లపై కాకులు నివాసం ఏర్పరచుకోవడంతో రెట్టలు వేస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. అదనపు తరగతి గదులు కావాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు వినతులు సమర్పించారు. అయినా ఆవేవీ కార్యరూపం దాల్చడం లేదు. కొన్ని సందర్భాల్లో హామీలు ఇచ్చినప్పటికీ వాటిని నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారు. ప్రస్తుత పాఠశాల పక్కన గదులు శిథిలావస్థలకు చేరాయి. వీటి మరమ్మతులకైనా నిధులు మంజూరు చేస్తే అదనపు గదులకు నిధులు మంజూరు అయ్యేంత వరకు కొంత ఉపయుక్తంగా ఉంటాయి. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

### అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి



ఆరుబయట కూర్చొని పాఠాలు వినడం ఇబ్బందిగా ఉంది. ఇతర తరగతులకు చెప్పే పాఠాలు మాకు వినబడటంతో ఏదీ అర్థం కావడం లేదు. దీంతో చదువులపై దృష్టి నిలపలేకపోతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. పాత గదులకు మరమ్మతుకైనా చర్యలు చేపట్టాలి.

–ప్రవీణ్, పదో తరగతి విద్యార్థి

# 'స్వచ్ఛత'లో టాప్‌టెన్ ర్యాంకు సాధిస్తాం

**తాండూరు మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు**


విలేకరులతో మాట్లాడుతున్న భోగేశ్వర్లు

**తాండూరు:** స్వచ్ఛతలో తాండూరు మున్సిపాలిటీని టాప్‌టెన్ ర్యాంకులో నిలిపేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఉన్న 4,041 మున్సిపాలిటీలలో స్వచ్ఛత విషయంలో సర్వే చేస్తోందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 73 మున్సిపాలిటీలు ఎంపికయ్యాయన్నారు. నెల రోజులుగా మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం పనులు చేపడుతున్నామన్నారు. తాండూరులో జరుగుతున్న స్వచ్ఛసర్వేక్షణ్ పనులను పరిశీలించేందుకు ఈనెల 8న కేంద్ర బృందం వస్తుందన్నారు. స్వచ్ఛతలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త సేకరణ, మరుగుదొడ్ల నిర్మాణం లాంటి వాటిని కేంద్ర బృందం పరిశీలిస్తుందన్నారు. మున్సిపల్ పరిధిలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


గ్రామజ్యోతి కమిటీలతో సమావేశమైన శివకుమార్

**తాండూరు రూరల్:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు గ్రామజ్యోతి కార్యక్రమ ట్రైనీ ఆఫీసర్, రిటైర్డ్ ఎంఈఓ శివకుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లాపూర్‌లో గ్రామజ్యోతి కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామజ్యోతి కమిటీలు ముఖ్యమన్నారు. గ్రామస్తులు అందరూ కలిస్తేనే గ్రామం బాగుంటుందని అన్నారు. గ్రామంలోని ప్రజలు ఇళ్లవద్ద ఇష్టం వచ్చినట్లు చెత్త వేయవద్దన్నారు. గ్రామజ్యోతి కమిటీలు ఏ విధమైన పనులు చేయాలో వివరించారు. ముఖ్యంగా ఎప్పటికప్పుడు మురుగుకాల్వలను తొలగించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీల్లో గర్భిణీ, బాలింతలకు పౌష్టికహారం అందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో గ్రామజ్యోతి కమిటీలను శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ యువకులు శ్రీనులతో పాటు గ్రామకమిటీ సభ్యులు పాల్గొన్నారు

### ఆసరా పింఛన్లను అందజేసిన ఎంపీడీఓ


పింఛనుదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

**బొంరాస్‌పేట:** మండల పరిధిలోని దుద్యాలలో వేలిముద్రలు సరిపోలక ఆసరా పింఛన్లు అందవారికి ఎంపీడీఓ హరినందనరావు శుక్రవారం పింఛన్ నగదును అందజేశారు. గ్రామంలో వేలిముద్రల కారణంగా ఆసరా పింఛన్లు అందని వారు 75 మంది గుర్తించారు. వారందరూ ప్రతినెలా పింఛన్లు అందక ఇబ్బందులకు గురవుతుండడంతో ఎంపీడీఓకు విన్నవించారు. ఆయన స్పందించి అందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోస్టాఫీసు సిబ్బందిని పింఛన్ల పంపిణీలో వేలిముద్రల నమూనాలు సక్రమంగా తీసుకొని అందజేయాలని సూచించారు.

### మెట్లకుంటలో వాటర్ ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట:** మండల పరిధిలోని మెట్లకుంటలో మిషన్ భగీరథలో భాగంగా వాటర్ ట్యాంకు నిర్మాణ పనులు శుక్రవారం భూమిపూజతో ప్రారంభమయ్యాయి. తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకంలో రూ.20.49, 500 నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జయకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

### పనితీరు మెరుగుపడాలి


కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ


**బొంరాస్‌పేట:** మండల పరిధిలోని దుద్యాలలో అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీఓ హరినందనరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుద్యాలలోని అంగన్‌వాడీ–4, 5 కేంద్రాల్లో రికార్డులు, విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న పౌష్టికాహారం,సరులక వివరాలను పరిశీలించి, విద్యార్థుల సంఖ్య మరింత పెంచాలని సూచించారు. ఆశించినంత లక్ష్యం అంగన్‌వాడీల్లో జరగడంలేదని ఎంపీడీఓ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలను హెచ్చరించారు.

### నేటి నుంచి యువజనోత్సవాలు

**తాండూరు టౌన్:** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆరు, ఏడు తేదీల్లో యువతీ, యువకులకు క్రీడలు నిర్వహించనున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అథ్లెటిక్స్, వాలీబాల్ విభాగాల్లో పోటీలను నిర్వహించనున్నారు. పటేల్ రవిశంకర్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో జరుగనున్న ఈ క్రీడలకు శుక్రవారం మైదానాన్ని సిద్ధం చేశారు.

హలో సాక్షి..
పరిగి:
90102 99041,
94900 20475,
గండేడ్:
94418 34777
కుల్కచర్ల:
96661 51575
దోమ:
9490728922
పూడూరు:
98490 79773





(Dwaraka) https://t.me/telugudailynews

## న్యూస్ బాక్స్

### నేడు పరిగిలో మంత్రి పర్యటన

**పరిగి:** నేడు పరిగి పట్టణంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు పరిగి బస్టాండ్‌లో అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభిస్తారు. పరిగి బస్టాండ్‌లో రూ. 57 లక్షలతో చేపట్టబోయే అదనపు ప్లాట్‌ఫాం నిర్మాణ పనులకు భూమి పూజ, 11 గంటలకు పరిగి మండల పరిధిలోని మిట్టకోడూర్ పెద్ద చెరువులో రూ.32 లక్షలతో చేపట్టబోయే మిషన్ భగీరథ పూడికతీత కార్యక్రమం ప్రారంభించనున్నారని అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

### తిర్మాలాపూర్‌లో స్వామి వివేకానంద విగ్రహ స్థాపన కోసం భూమిపూజ



తిర్మాలపూర్‌లో భూమి పూజ చేస్తున్నయువకులు

**కుల్కచర్ల:** మండల పరిధిలోని తిర్మాలాపూర్ గ్రామంలో శుక్రవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహ స్థాపన కోసం భూమిపూజ చేశారు. తిర్మాలాపూర్ ప్రధాన చౌరస్తాలో విగ్రహ స్థాపనకు భూమి పూజ చేశారు. త్వరలో విగ్రహం ఏర్పాటు చేసి ఆవిష్కరిస్తామని యువజన సంఘం సభ్యులు సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్, సత్యం, కృష్ణయ్య, శేఖర్ తదితరులు తెలిపారు.

### రేపటి నుంచి ఖుదావంద్‌పూర్‌లో క్రికెట్ టోర్నమెంట్

**పరిగి:** రేపు ఆదివారం నుంచి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. పరిగి మండలంలోని ఖుదావంద్‌పూర్‌లో నర్సింహ్మారాజు స్మారకార్థం క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నర్సింహులు, మొగులయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మొదటి బహుమతిగా రూ.10 వేలు, రెండో బహుమతిగా రూ.5 వేలు ఇస్తామని వివరించారు. వివరాలకు 87905 99215, 96184 20310 నంబర్లలో సంప్రదించవచ్చు.

### అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి



ఆర్థిక సాయం అందిస్తున్న గిర్దావర్

**కుల్కచర్ల:** మండల పరిధిలోని చౌడపూర్ గ్రామానికి చెందిన వీఆర్‌ఏ జంగయ్య (60) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ప్రభుత్వం నుంచి జంగయ్య కుటుంబానికి రెవెన్యూ గిర్దావర్ అనంతసేన్‌రావు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఇతర అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వీఆర్‌ఏల సంఘం మండల నాయకులు నర్సిములు, భీమన్న, నీలయ్య, బందయ్య తదితరులు జంగయ్య మృతికి సంతాపం ప్రకటించారు.

# మూన్నాళ్ల ముచ్చటే..



చిన్న రామయ్య తండాలో వృథాగా ఉన్న వాటర్‌ట్యాంక్

**కుల్కచర్ల:** తండాల్లో తాగునీటి కొరత తీర్చడానికి ఏర్పాటుచేసిన సోలర్ వాటర్ ట్యాంక్‌లు మూన్నాళ్ల ముచ్చటగా మారాయి. కాంట్రాక్టర్లు ట్యాంక్‌లకు నాసి రకంగా ఏర్పాటుచేయడంతో ఏర్పాటు చేసిన రెండు, మూడు నెలలకే ట్యాంకులు పలిగి నీరు అంతా కూడ వదాగా పోతుంది. మండల పరిధిలోని అనంతసాగర్ పంచాయతీ పరిధిలోని చిన్నరామయ్య తండాలో ఆరు నెలల కిందట బోరు మోటారుతో పాటు ట్యాంక్ ఏర్పాటు చేశారు. దీనికి సోలార్ కనెక్షన్ ఏర్పాటు చేశారు. ఎన్నో రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న తండావాసులు ఇక తాగునీటి ఇబ్బందులు ఉండవని అనుకున్నారు.కాని రెండు నెలలు మాత్రము బాగా కొనసాగిన అ తరువాత ట్యాంక్ నీరుకారడం ప్రారంభమైంది. దీంతో మోటారు నడచిన ఒక్క చుక్కనీరు కూడా ట్యాంక్‌లో ఉండడం లేదు. వచ్చిన నీరు వచ్చినట్లే వృథాగా పోతోంది. ఈ ట్యాంక్‌లు ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్లు రెండేళ్ల వరకు వాటి బాగోగులు చేసుకోవాలి కానీ రెండు నెలలు కూడా సక్రమంగా చూసుకోలేదు. ఇప్పటికే అనేకసార్లు కాంట్రాక్టరుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు, తండావాసులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ట్యాంక్ మరమ్మతు పనులు చేయాలని కోరుతున్నారు.

## పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం



మాదారంలో జీపీ భవనానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ వెంకటేశ్ తదితరులు

**పరిగి:** గ్రామ పంచాయతీ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్‌ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ తెలిపారు. మండల పరిధిలోని మాదారం గ్రామంలో పరిగి పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. రూ.13 లక్షల ఉపాధి హామీ నిధులతో జీపీ భవనం మంజూరయ్యిందని తెలిపారు. గ్రామాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సాధ్యమైనంతలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలన్ని ప్రజలకు అందేలా కృషి చేస్తున్నామన్నారు.

## అవగాహనతోనే హెచ్‌ఐవీ నిర్మూలన



అవగాహన సమావేశంలో పాల్గొన్న అధికారులు

**పరిగి:** సరైన అవగాహన ఉంటే హెచ్‌ఐవీ నిర్మూలన సాధ్యమని చైల్డ్ ఫౌండ్ ఇండియా సంస్థ సూపర్‌వైజర్లు ఇందిరమ్మ, సుమతి తెలిపారు. పరిగి పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్‌ఐవీ లక్షణాలు, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రెండు వారాలకు మించి ఎడతెరిపి లేకుండా దగ్గు, తెమడ ఉండడం, సాయంత్రం జ్వరంగా ఉండడం, ఆకలి మందగించడం, టీడీ తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే హెచ్‌ఐవీ టెస్టు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయమాల, ఈఓ అశోక్, ఎంపీటీసీ సభ్యుడు సమద్, సురేందర్‌కుమార్, నాయకులు అనూష, ఎదిరే కృష్ణ, మౌలాన, గుంజరి అశోక్, ముకుంద్ శేఖర్, ఆంజనేయులు, జాఫర్, సాదిక్ పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ బిల్లు కార్మికులకు శరాఘాతం

టీఎంయూ పరిగి డిపో కార్యదర్శి ప్రసాద్



డిపో ఎదుట టీఎంయూ నాయకుల నిరసన

**పరిగి:** కేంద్రం ప్రవేశపెట్టిన రోడ్డు భద్రతా బిల్లు కార్మి కులకు శరాఘాతంలాంటిదని తెలంగాణా మజ్దూర్ యూనియన్ పరిగి డిపో కార్యదర్శి ప్రసాద్ పేర్కొన్నారు. రాజ్యసభలో ప్రవేశపెట్టిన రోడ్డు సేఫ్టీ బిల్లుకు నిరసనగా శుక్రవారం టీఎంయూ నాయకులు పరిగి ఆర్టీసీ బస్ డిపో ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రబ్యాడ్జిలు ధరించి గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా బిల్లుతో ఆర్టీసీ కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని, కార్మికులకు పూర్తిగా వ్యతిరేకంగా బిల్లు ఉందని ఆరోపించారు. చాలా సందర్భాల్లో వాతావరణ పరిస్థితులు, రోడ్లు బాగాలేకపోవడం తదితర కారణాలతో ప్రమాదాలు చోటు చేసుకుంటాయని తెలిపారు. వీటన్నింటిని పక్కన పెట్టి కేవలం రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులని చేస్తూ బిల్లును రూపొందించడం తగదని మండిపడ్డారు. ఆర్టీసీ మార్గాల్లో ప్రైవేటు బస్సులకు పర్మిట్లు ఇచ్చే విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పర్మిట్లు ఇచ్చే అధికారం ప్రైవేటు యాజమాన్యాలకు కట్టబెట్టడంతో సాధారణ ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం పునరాలోచించాలని, రాజకీయ పార్టీలన్నీ రోడ్డు సేఫ్టీ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సిద్ధిఖీ, మల్లయ్య, నిరంజన్, సురేశ్‌బాబు, శ్యాంసుందర్, జంగయ్య, విశ్వనాథ్‌గౌడ్, బాలు, రాజు తదితరులు ఉన్నారు.

## క్యామ మల్లేశ్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకుల శుభాకాంక్షలు

**పరిగి:** డీసీసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యామ మల్లేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం పరిగికి చెందిన పలువురు నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పరిగి మండలం కాళ్లాపూర్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు హన్మంతు తదితరులు కలిసిన శుభాకాంక్షలు తెలిపారు.



క్యామ మల్లేశ్‌తో కాంగ్రెస్ పార్టీ నాయకులు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
జాకిర్
9705188854



మన పరిగి
సాక్షి వికారాబాద్
శనివారం | జనవరి | 6 | 2018

## వెండితెర



**ఎంసీపీ:** శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30 సెల్ 9666949797
**మాతంగి:** సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
**టూ కంట్రీస్:** భవాని 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30



## ఆయుత ధర్మ దీక్ష పోస్టర్ విడుదల

దోమ: సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి కోరారు. ఈనెల 7వ తేదీన గజ్వేల్‌లో చేపడుతున్న ఆయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను శుక్రవారం మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో ఆయన విడుదల చేసి మాట్లాడారు. ప్రతి ఒక్క సీపీఎస్ ఉద్యోగులు ఆయుత ధర్మదీక్షకు మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఖండ్యానాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, నర్సింహులు తదితరులు ఉన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

**పూడూరు:** అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సుధారాణి సూచించారు. మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో దివ్యాంగులకు బస్‌పాస్ ధరఖాస్తుల శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లో బస్‌పాస్‌లు ఇస్తామని చెప్పారు. శిబిరం 70 మంది దివ్యాంగులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన వారు ఉంటే నేరుగా బస్ డిపోలో అధికారులను సంప్రదించాలని సూచించారు. వికలత్వ సర్టిఫికెట్‌ల కోసం అర్హులైన దివ్యాంగులు ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు గాయత్రి, పరిగి డిపో మేనేజర్ మోహన్‌రావు, డీపీఎం సునీల్‌రెడ్డి, ఏపీఓ సుధాకర్, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రమేశ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## న్యూస్ బాక్స్

### ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలి

**కుల్కచర్ల:** ఏమైనా సమస్యలు ఉంటే పంచాయతీ దృష్టికి తీసుకరావాలని పీరంపల్లి సర్పంచ్ మల్లమ్మ కోరారు. పంచాయతీ గ్రామ సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీకి వచ్చిన నిధులు, ఖర్చులతో పాటు ప్రస్తుతం చేయాల్సి పనులపై చర్చించారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తుండడంతో విద్యుత్‌ను పొదుపుగా వినియోగించి ఆదా చేయాలని సూచించారు. రైతులందరూ ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలని తీర్మానం చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.2 లక్షల 50 వేలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాణ్యకం, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు వెంకటయ్య, గ్రామస్తులు నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

ఆర్ఐ సురేశ్‌కుమార్



తూకాలను పరిశీలిస్తున్న ఆర్ఐ సురేశ్‌కుమార్

**దోమ:** రేషన్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ సురేశ్‌కుమార్ హెచ్చరించారు. మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో చౌకధర దుకాణంలో శుక్రవారం రేషన్ బియ్యం తూకంలో తక్కువ వస్తున్నాయని గ్రామస్తులు గమనించారు. గ్రామస్తుల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు చౌకధర దుకాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ పాస్ విధానంతో తూకాల్లో ఎటువంటి లోపాలు జరగవని స్పష్టం చేశారు. అయినా డీలర్లు తూకాల్లో మోసాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొంతమంది లబ్ధిదారుల సరకులను తూకం వేయగా ఎటువంటి వ్యత్యాసాలు రాలేవని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి తూకంలో అనుమానాలు ఉన్నా అక్కడే తూకం వేసుకోవాలని సూచించారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం



చన్గోముల్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

**పూడూరు:** ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే దిశగా తాము పోరాడుతున్నట్లు టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊరెళ్ల విఠల్ తెలిపారు. చన్గోముల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. 2004 నుంచి నియమితులైన ప్రభు త్వ ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ అమలు చేయాలని కోరారు. ఈ విషయమై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్, రెండేళ్ల చైల్డ్‌కేర్ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంఈడీఓ, డిప్యూటీ ఈఓల పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యావ్యవస్థను పటిష్టం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అనంతమ్మ, సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్, జిల్లా కార్యదర్శులు అనిత, నర్సిములు, బస్వరాజ్, ఆరీఫ్, ప్రభాకర్, జయంతి, లక్ష్మీకాంత్, మల్లేశం, నైమత్, జలీల్, వెంకట్‌రాములు, రాంచంద్రయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రూపే కార్డులు రైతుల లావాదేవీలు సులభం

పరిగి మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు




సదస్సులో మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు

**పరిగి:** రూపే కార్డులు ఎంతో ఉపయోగకరమని పరిగి మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో పరిగిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు డిజిటల్ సేవలు, రూపే కార్డుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఇప్పటికే పీఏసీఎస్ పరిధిలో రైతులందరికీ రూపేకార్డులు అందజేసినట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు డిజిటలైజేషన్ ప్రక్రియను అందించుకోవాలని తెలిపారు. గతంలో రైతులకు సంబంధించి జీరో ఖాతాలుగా ఉన్న ఖాతాలన్నీ పొదుపు ఖాతాలుగా బ్యాంకులు మార్చాయని చెప్పారు. రైతులకు అందించే రుణాలు వారి చేతికి ఇవ్వకుండా వారి ఖాతాల్లో వేస్తామన్నారు. పంట రుణాలే కాకుండా పంట నష్టపరిహారం, బీమా, ఇతర రాయితీలు తదితర ఏ రకమైన డబ్బులు వచ్చినా వారి ఖాతాల్లో జమ చేస్తామని వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వాణిజ్య బ్యాంకులు అందించే అన్ని రకాల రుణాలు సహకార బ్యాంకుల ద్వారా కూడా రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ పరిగి శాఖ మేనేజర్ వెంకటయ్య, పీఏసీఎస్ మేనేజర్ అమర్‌నాథ్‌రెడ్డి, పీఏసీఎస్ డైరక్టర్లు చుక్కయ్య, పులీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

డాక్టర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త శివశంకర్



తొండపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు



శనగ పొలంలో రైతులకు మెలకువలు చెబుతున్న అధికారులు

**పరిగి:** శనగ పంట సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు, నాణ్యమైన విత్తనాలు పొందవచ్చని డాక్టర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త శివశంకర్, పరిగి మండల వ్యవసాయ అధికారి గంగాధర్ తెలిపారు. మండల పరిధిలోని తొండపల్లి గ్రామంలో శుక్రవారం శనగ పొలంలో ధృవీకృత విత్తనోత్పత్తి పథకం కింద రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శనగ విత్తనాలు తయారు చేసే క్రమంలో రైతులు ప్రత్యేకమైన మెలకువలు పాటించాలని సూచించారు. రైతులు తయారు చేసిన నాణ్యమైన విత్తనాలు తిరిగి వ్యవసాయ శాఖ కొనుగోలు చేస్తోందని చెప్పారు. పంట ప్రస్తుత దశలో నీటి సౌకర్యం ఉన్న రైతులు ఒక పల్చటి తడి నీరు పారిస్తే 15 శాతం వరకు దిగుబడి పెరుగుతుందని తెలిపారు. శనగపచ్చ పురుగు నివారణకు మోనొక్రొటో పాస్ మందును పిచికారి చేయాలని సూచించారు. పంటలో తెగులు నివారణకు ట్రెకో డెర్మవిరిడిని పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రవినాథ్, లావణ్య, నాయకుడు శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews



(Dwaraka) https://t.me/telugudailynews

## దారి ఇలా.. నడిచేదెలా?



పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామ పంచాయతీలోని పలు వార్డులు మురుగు నీటితో దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా పలు వార్డులోని రహదారులు నడవటానికి కూడా వీలులేకుండా మారాయి. కాల్వలు నిండి మురుగు నీరు రహదారులపై పారుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు. - పెద్దేముల్:

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9985223745

# ఆరుబయటే అభ్యాసం

- కరన్‌కోట్ ఉన్నత పాఠశాలలో గదుల కొరత
- చెట్లకింద పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులు

**కరన్‌కోట్:** ప్రభుత్వ బడుల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అది నెరవేరడం లేదనే విమర్శలొస్తున్నాయి.తరగతి గదులు లేక ఆరుబయట చదువుతూ అవస్థలు పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు కాని పట్టించుకోకపోవడంపై విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాండూరు మండలం కరన్‌కోట్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 760 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఆరుబయట చెట్లకింద, వరండాల్లో తరగతులను నిర్వహిస్తున్నారు. చెట్ల కింద పాఠాలు బోధించడంతో ఎండకు, వానకు, చల్లని గాలులు వీచినపుడు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు చెట్లపై కాకులు నివాసం ఏర్పరచుకోవడంతో రెట్టలు వేస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. అదనపు తరగతి గదులు కావాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు వినతులు సమర్పించారు. అయినా అవేవీ కార్యరూపం దాల్చడం లేదు. కొన్ని సందర్భాల్లో హామీలు ఇచ్చినప్పటికీ వాటిని నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారు. ప్రస్తుత పాఠశాల పక్కన గదులు శిథిలావస్థలకు చేరాయి. వీటి మరమ్మతులకైనా నిధులు మంజూరు చేస్తే అదనపు గదులకు నిధులు మంజూరు అయ్యేంత వరకు కొంత ఉపయుక్తంగా ఉంటాయి. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.



ఆరుబయట నిర్వహిస్తున్న తరగతులు

### అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి



ఆరుబయట కూర్చొని పాఠాలు వినడం ఇబ్బందిగా ఉంది. ఇతర తరగతులకు చెప్పే పాఠాలు మాకు వినబడటంతో ఏదీ అర్థం కావడం లేదు. దీంతో చదువులపై దృష్టి నిలపలేకపోతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. పాత గదులకు మరమ్మతుకైనా చర్యలు చేపట్టాలి. –ప్రవీణ్, పదో తరగతి విద్యార్థి

## న్యూస్ బాక్స్

### అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

**యాలాల:** పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొన్నారు. మండలంలోని మల్‌రెడ్డి పల్లి, సంగెంకుర్దు, యాలాల గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీని ప్రారంభించారు. యాలాల మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయనున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయన్నగౌడ్, మాజీ ఎంపీపీ పురుషోత్తంరావు, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్‌లు విజయలక్ష్మి, హన్మంతు, నర్సమ్మ, ఎంపీటీసీలు శంకర్, రూపవతి, సుభాన్‌రెడ్డి పాల్గొన్నారు.



సంగెంకుర్దులో పాఠశాల ప్రహరీ ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

### నేటి నుంచి యువజనోత్సవాలు

**తాండూరు టౌన్:** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆరు, ఏడు తేదీల్లో యువతీ, యువకులకు క్రీడలు నిర్వహించనున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అథ్లెటిక్స్, వాలీబాల్ విభాగాల్లో పోటీలను నిర్వహించనున్నారు. పటేల్ రవిశంకర్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో జరుగనున్న ఈ క్రీడలకు శుక్రవారం మైదానాన్ని సిద్ధం చేశారు. జాతీయ సమైక్యతను పెంపొందించుటలో భాగంగా యువతీ యువకులకు క్రీడలను ఏర్పాటుచేసినట్లు ఏబీవీపీ భాగ్ ప్రముఖ్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు.

## 'స్వచ్ఛత'లో టాప్‌టెన్ ర్యాంకు సాధిస్తాం

- తాండూరు మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు

**తాండూరు:**

స్వచ్ఛతలో తాండూరు మున్సిపాలిటీని టాప్‌టెన్ ర్యాంకులో నిలిపేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఉన్న 4,041 మున్సిపాలిటీలలో స్వచ్ఛత విషయంలో సర్వే చేస్తోందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 73 మున్సిపాలిటీలు ఎంపికయ్యాయన్నారు. నెల రోజులుగా మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం పనులు చేపడుతున్నామన్నారు. తాండూరులో జరుగుతున్న స్వచ్ఛసర్వేక్షణ్ పనులను పరిశీలించేందుకు ఈనెల 8న కేంద్ర బృందం వస్తుందన్నారు. స్వచ్ఛతలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త సేకరణ, మరుగుదొడ్ల నిర్మాణం లాంటి వాటిని కేంద్ర బృందం పరిశీలిస్తుందన్నారు. మున్సిపల్ పరిధిలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలన్నారు.



మాట్లాడుతున్న భోగేశ్వర్లు

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**తాండూరు రూరల్:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు గ్రామజ్యోతి కార్యక్రమ ట్రైనీ ఆఫీసర్, రిటైర్డ్ ఏంఈఓ శివకుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లాపూర్‌లో గ్రామజ్యోతి కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామజ్యోతి కమిటీలు ముఖ్యమన్నారు. గ్రామస్తులు అందరూ కలిస్తేనే గ్రామం బాగుంటుందని అన్నారు. గ్రామంలోని ప్రజలు ఇళ్లవద్ద ఇష్టం వచ్చినట్లు చెత్త వేయవద్దన్నారు. గ్రామజ్యోతి కమిటీలు ఏ విధమైన పనులు చేయోలో వివరించారు. ముఖ్యంగా ఎప్పటికప్పుడు మురుగుకాల్వలను తొలగించాలన్నారు. అదే విధంగా అంగన్‌వాడీల్లో గర్భిణీ, బాలింతలకు పౌష్టిక హారం అందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో గ్రామజ్యోతి కమిటీలను శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ యువకులు శ్రీనులతో పాటు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



గ్రామజ్యోతి కమిటీలతో సమావేశమైన శివకుమార్

## కార్మికుల సమస్యలు విస్మరించిన ప్రభుత్వాలు

- తాండూరులో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలి
- సమాన పనికి సమాన వేతనం కల్పించాలి
- ఏఐటీయూసీ నాయకుల డిమాండ్

**కరన్‌కోట్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను విస్మరించాయని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శరణప్ప విమర్శించారు.హైదరాబాద్‌లోని ఏఐటీయూసీ కేంద్ర కార్యలయంలో శుక్రవారం జరిగిన స్టేట్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతంలో వేలమంది కార్మికులు ఉన్న ప్రభుత్వం ఇప్పటివరకు తాండూరులో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుచేయకపోవడం శోచనీయం అని ప్రభుత్వం వెంటనే తాండూరులో ఆస్పత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాండూరు ప్రాంతంలో ఉన్న సిమెంటు కర్మాగారాల కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. కార్మికులకు ఏఐటీయూసీ అండగా ఉండి వారి తరపున ఎల్లప్పుడూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు నర్సింహన్, రత్నాకర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్ఎన్.తివారి ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో


సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
వెంకటరమణ 9912220528

## వెండితెర



హలో: శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
టైగర్ జిందాహే: శ్రీలక్ష్మీమహల్
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ: చంద్ర 11.00, 2.00, 6, 9.00
ఇఈ: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
నెపోలియన్: శివశక్తి: 11.00, 2.00, 6.00, 9.00

## న్యూస్ బాక్స్

### మల్లేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

**తాండూరు:** కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యామ మల్లేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం తాండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నయీం.. మల్లేష్‌కు పుష్పగుచ్ఛం అందించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

### జయప్రకాశ్ కుటుంబ సభ్యుల పరామర్శ



జయప్రకాశ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

**బషీరాబాద్:** గుండె పోటుతో బుధవారం మృతిచెందిన సహకార సంఘం ఉద్యోగి జయప్రకాష్ కుటుంబ సభ్యులను తాండూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం రమేష్ శుక్రవారం పరామర్శించారు. జయప్రకాశ్ భార్య వెంకటలక్ష్మి, కూతుళ్లు శిరీష, మమత, కుమారులు వేణు, మల్లికార్జున్, బావమరిది విష్ణులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు రాజరత్నం, ఎంపీటీసీ నరేస్ చౌహన్, తాండూరు పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, రామునాయక్, రాము, మోహన్, ఖాలీద్, వెంకట్‌రెడ్డి, మగ్బూల్‌కురేషీ, నారాయణ తదితరులు ఉన్నారు.



## పాఠశాలలో పందుల విహారం

ఓ ప్రభుత్వ పాఠశాల పందులకు ఆవాసంగా మారింది. విద్యాబుద్ధుల నేర్చుకునే బడిలో పందులు విచ్చలవిడిగా విహారం చేస్తున్నాయి. తరగతిగుదులు, ఆవరణలో కలియ తిరుగుతున్నాయి. ఈ దృశ్యం బషీరాబాద్ మండలం జీవన్గీ జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం 'సాక్షి' కెమెరా క్లిక్‌మంది.

– బషీరాబాద్

## అయ్యప్ప మాలధారులకు అన్నదానం



**బషీరాబాద్:** అయ్యప్ప మాలధారులకు శుక్రవారం అన్నదానం చేశారు. స్థానిక గురుస్వామి సాయిలు గౌడ్ ఆశ్రమంలో మాలధారులకు సామూహిక అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ భక్తి భావం అలవరుచుకోవాలని సూచించారు. భక్తి తోనే ముక్తి లభిస్తుందని అన్నారు. ఇందులో గురు స్వాములు చందర్, పండరీ, సునీల్, అంబణ్ణ, చందు, స్వాములు రఘుసుత్రవే, శ్యామప్ప, వెంకటయ్య, మునిస్వామి తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

- తాండూరు డీఎస్పీ రామచంద్రుడు
- తపస్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**తాండూరు:** నేటి తరం విద్యార్థులకు దేశభక్తిని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తాండూరు డీఎస్పీ రామచంద్రుడు అన్నారు. శుక్రవారం తాండూరు డీఎస్పీ కార్యాలయంలో తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) ఆధ్వర్యంలో తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ రామచంద్రుడు సంఘం ప్రతినిధులతో కలిసి క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు జాతీయ విలువలను పెంచుతూ ముందుకు సాగుతున్న తపస్ ఉపాధ్యాయ సంఘం కృషి చేయడం అభినందనీయమన్నారు. తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.రాములు మాట్లాడుతూ సమాజంలో నశించి పోతున్న విలువలను కాపాడేందుకు తపస్ కృషి చేస్తున్నదన్నారు.



డీఎస్పీ కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ రామచంద్రుడు

అనంతరం తపస్ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆనందం, జిల్లా కోశాధికారి జనార్దన్ రెడ్డి, యాలాల, తాండూరు, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మికాంత్‌రావు, నరహరిరెడ్డి, హహేష్, చంద్రశేఖర్, శఫి, లక్ష్మారెడ్డి, రాజేష్, మాణిక్‌రావు, శ్రీనివాస్, ప్రభకర్‌రావు, హన్మంతు, గోపాల్, బీజేపీ నాయకులు కృష్ణముదిరాజ్, బాలి శివకుమార్, నాయకులు విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## రేపు మెగా ఉచిత వైద్య శిబిరం

**తాండూరు:** పట్టణంలోని సాయిపూర్ నంబర్ 1 ప్రభుత్వ పాఠశాలలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అపోలో, జేకేఎంఆర్ ఫౌండేషన్, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం జరుగుతుందన్నారు. గుండె, మెదడు, కాలేయం, కిడ్నీతో పాటు పలు వ్యాధులకు సంబంధించి వైద్య నిపుణులు హాజరవుతున్నారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వీఆర్ఏ కుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించాలి

– డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం

**తాండూరు రూరల్:** కామారెడ్డి జిల్లాలో ఇసుక వ్యాపారుల చేతిలో హతమైన వీఆర్ఏ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తాండూరు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.....తెలంగాణ ప్రభుత్వంలో దాడులు ఎక్కువయ్యాయన్నారు. కామారెడ్డి జిల్లాలో ఇసుక వ్యాపారులు వీఆర్ఏను హత్యచేశారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఇసుక అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వీఆర్ఏ సాయిలు కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వెంకటేష్, రాజు, చెంద్రప్ప,కృష్ణ,నరిస్రములు,నరేందర్‌లు ఉన్నారు.

**మృతికి కారకులైన వారిని శిక్షించాలి**

**బషీరాబాద్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగాం వీఆర్ఏ బోయిని సాయిలు మృతికి కారకులైె వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బషీరాబాద్ మండల వీఆర్ఏల సంఘం డిమాండ్ చేసింది. వీఆర్ఏను ఇసుక మాఫియా.. ట్రాక్టర్‌తో ఢీకొట్టించి హత్య చేయించిందని ఆరోపించారు. దీనికి నిరసనగా వీఆర్ఎలు నల్ల బ్యాడ్జీలను ధరించి శుక్రవారం విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న వీఆర్ఏను దారుణంగా చంపడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం వెంటనే దుండగులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీనియర్ అసిస్టెంట్ రాజు, ఆర్ఐ సహదేవ్‌కు వీఆర్ఎలు వినతిపత్రం ఇచ్చారు. వీఆర్ఏల నిరసనకు వీఆర్ఓ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు అనంతయ్య, సభ్యులు కార్తిక్, గోవింద్,ముస్తఫా, ఖాజమియా, అనురాధ, రాజమణి, నర్సమ్మ, వెంకటమ్మ, శ్యామప్ప, బాలప్ప పాల్గొన్నారు.



తాండూరు రూరల్: డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు



బషీరాబాద్: సీనియర్ అసిస్టెంట్ రాజుకు వినతిపత్రం ఇస్తున్న వీఆర్ఏలు

(Dwaraka) https://t.me/telugudailynews

హలో సాక్షి..
వికారాబాద్ : 97053 48161
వికారాబాద్ అర్బన్ : 99598 42701
ధారూరు : 97053 47267
నవాబుపేట : 8978725066
మోమిన్‌పేట్ : 97053 47269
బంట్వారం : 99488 10667
మర్పల్లి : 95738 37413
అనంతగిరి : 99593 24600

సాక్షి
వికారాబాద్
మన వికారాబాద్
శనివారం | జనవరి | 6 | 2018


## రోడ్డుపైనే బస్సుల హాల్టింగ్



**ధారూరు:** కొన్ని డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు మండల కేంద్రంలోని బస్టాండులోకి వెళ్లడంలేదు. రోడ్డుపై ఆగిన బస్సును ఎక్కేందుకు ప్రయాణికులు పరుగులు తీయాల్సి వస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ 2 డిపో బస్సులు, కర్ణాటక రాష్ట్ర బస్సులు బస్టాండులోకి వెళ్లకుండా రోడ్డుపైనే నిలబడి వెళ్లడంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నాయి. అన్ని బస్సులు బస్టాండులోకి వెళ్లేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్ : 94920 28209**

# కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలి

- ఎమ్మెల్యే సంజీవరావు
- కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరావు

**ధారూరు:** మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో వికారాబాద్ ఎమ్మెల్యే బీ.సంజీవరావు కంది కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిందన్నారు. నియోజకవర్గంలో వికారాబాద్, ధారూరు, మర్పల్లి మండల కేంద్రాల్లో కందులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మద్దతు ధరతో రైతుల కందులు ప్రభుత్వం కొంటోందన్నారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని కందులను అందులోనే విక్రయించాలని ఆయన సూచించారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు. పీఏసీఎస్ చైర్మన్ జే.హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు 12 శాతం తేమ గల కందులను తీసుకురావాలని, క్వింటాల్‌కు రూ.5,450 మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఒక్కో రైతు రోజుకు 25 క్వింటాళ్ల వరకు తీసుకురావచ్చని ఆయన సూచించారు. రైతులు వీఆర్ఓ ద్వారా ధ్రువీకరణ పత్రాన్ని, పట్టాదారు పాసు బుక్కు, బ్యాంకు ఖాతా బుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాంరెడ్డి, జిల్లా సభ్యుడు రాజేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సంతోష్‌కుమార్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి హరిణి, డీసీసీబీ ఏజీఎం సతీష్‌రెడ్డి, డైరెక్టర్లు సత్యనారాయణగౌడ్, మల్లారెడ్డి, సీఈఓ నర్సింహులు, ఏఎంసీ కార్యదర్శి దూండానాయక్, పార్టీ నాయకులు అంజయ్య, రాములు, చెన్నయ్య, రాంచంద్రయ్య, చిన్నయ్యగౌడ్, యాత్రాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న స్వచ్ఛసర్వేక్షన్ సర్వే



పారిశుధ్య పనులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది



రోడ్డు పక్కన శుభ్రం చేసి ముగ్గులు వేసిన దృశ్యం

**వికారాబాద్ అర్బన్:** వికారాబాద్ మున్సిపల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే రెండో రోజు కొనసాగింది. మొదటి రోజు పట్టణంలోని పలు వార్డుల ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన ఢిల్లీ బృందం సభ్యులు రెండో రోజు పారిశుధ్య నిర్వహణకు మున్సిపల్ అధికారులు చేపట్టిన కార్యక్రమాలను శుక్రవారం తనిఖీ చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా చేపట్టిన పలు కార్యక్రమాల డాక్యుమెంటేషన్‌ను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించింది. ఢిల్లీ బృందం సభ్యులకు ఎక్కడ అపరిశుభ్రత కనిపించకుండా జాగ్రత్త పడే ప్రయత్నం చేసింది. ప్రధానంగా మున్సిపల్ స్థలాలను, రోడ్డు పక్కనే ఉన్న ఖాళీ స్థలాలను శుభ్రపరుస్తూ అందంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు.

### న్యూస్ బాక్స్

## చెత్త కుండీల ఏర్పాటు



కొత్తగా ఏర్పాటు చేసిన చెత్త కుండీలు

వికారాబాద్ అర్బన్:

మున్సిపల్ పరిధిలోని పలు కూడళ్ల వద్ద చెత్త కుండీలను ఏర్పాటుచేశారు. ప్రజల రద్దీ ఎక్కు వగా ఉండే చోట వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా చెత్తకుండీల్లోనే వేయాలని సూ చించారు. ప్రతిచోట రెండు చెత్త కుండీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఒకదాంట్లో తడి, మరో దాంట్లో పొడి చెత్త వేయాలన్నారు. ప్రధానంగా పట్టణం లోని ఎంఆర్‌పీ చౌరస్తా, ఏసీఆర్ కళాశాల, బీజేఆర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా, గాంధీ గంజ్, గాంధీ పార్కు, మున్సిపల్ కార్యాలయం సమీపంలో ప్రస్తుతానికి చెంత కుండీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తరువాత పట్టణంలోని మిగతా చోట్ల కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం



సంగెంకుర్దులో పాఠశాల ప్రహరీ ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

**యాలాల:** పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొన్నారు. మండలంలోని మల్‌రెడ్డిపల్లి, సంగెంకుర్దు, యాలాల గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీని ప్రారంభించారు. యాలాల మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద పీట వేయనున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయన్నగౌడ్, మాజీ ఎంపీపీ పురుషోత్తంరావు, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్‌లు విజయలక్ష్మి, హన్మంతు, నర్సమ్మ, ఎంపీటీసీలు శంకర్, రూపవతి, సుభాన్‌రెడ్డి పాల్గొన్నారు.

### లోకల్ వాయిస్

#### అందుబాటులో లేరు

**ధారూరు:** మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో రెండు నెలల నుంచి వ్యవసాయ అధికారి అందుబాటులో ఉండడంలేదు. రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు క్రిమి సంహారక మందులు, పరికరాల గురించి కార్యాలయానికి వెళ్తే సమాధానం చెప్పే అధికారి లేదు. అధికారి ఉందని చెప్పడమే తప్పా ఇంత వరకు రాలేదు.



**- మహ్మద్ బాబాఖాన్, ధారూరు**

#### అసంపూర్తిగా రోడ్డు పనులు

ధారూరు: మండల కేంద్రంలోని ఫారెస్టు కార్యాలయం నుంచి కుమ్మరి లక్ష్మయ్య ఇంటి వరకు సీసీ రోడ్డును నిర్మించాలి. మధ్యలో దాదాపు 500 మీటర్లు సీసీ రోడ్డు వేయకుండా వదిలేశారు. దీంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డును సంపూర్ణంగా నిర్మించేందుకు తగిన నిధులు కేటాయించి బాగు చేయించాలి.



**- కుమ్మరి రాము, ధారూరు**

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
జాకిర్ 9705188854

(Dwaraka) https://t.me/telugudailynews





హలో: ఏషియన్ శైలజ :
(వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
ఎంపీప : సినీమాక్స్
(వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
ఎంపీప :శాంత్‌మహల్
(తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



**చీరలు కట్టి నారు పెంచుతున్నారు**

ధారూరు: రబీలో వరిని సాగుచేసేందుకు మండల కేంద్రానికి చెందిన ప్రవీణ్‌గౌడ్ అనే రైతు నారు పోశారు. మొలకెత్తిన నారును అడవి పందులు నాశనం చేస్తుండడంతో, నారుమడి చుట్టూ చీరలు కట్టి అవి లోపలికి రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ధారూరు మండల కేంద్రంలో సాక్షి కెమెరాకు ఈ దృశ్యం కంటబడింది.

# ఈసారైనా అధికారులు వచ్చేనా?

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా మారని వైనం**

నవాబుపేట: ఈసారైనా మండల సర్వ సభ్య సమావేశం సజావుగా సాగేనా.. లేదా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు రావాల్సి ఉంటుంది. కానీ మండల కేంద్రంలో నిర్వహించే ఈ సమావేశానికి సగంమంది అధికారులు రావడం లేదు. సమావేశాలకు హాజరుకాని అధికారులు ప్రజలకు ఎలాంటి న్యాయం చేస్తారని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకు జరిగిన సమావేశాల్లో అధికారులను నిలదీశారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య సైతం సమావేశానికి రాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. అయినా గత మూడు నెలల కిందట జరిగిన సమావేశానికి ఆర్టీసీ, రోడ్డు రవాణా, ఎక్సైజ్, ఫారెస్టు, మార్కెటింగ్, పరిశ్రమలు, ఆర్ డబ్ల్యూఎస్, తూనికలు కొలతలు, తదితర శాఖల అధికారులు హాజరుకాలేదు. వారిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు కూడా తీసుకోలేదు. దీంతో అధికారుల్లో ఎలాంటి మార్పు కనిపించడంలేదని మండలంలోని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. శనివారం జరిగే సమావేశానికైనా అధికారులందరూ హాజరవుతారో లేదో చూడాలి.



అధికారులు లేకపోవడంతో బయటకు వెళ్తున్న సభ్యులు (ఫైల్)

## న్యూస్ బాక్స్

### ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఎన్నిక

అనంతగిరి: ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన జిల్లా అధ్యక్షుడు యాదగిరి తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా సతీష్, నాగవర్ధన్, సహాయ కార్యదర్శిగా పరమేశ్వరి, అనిల్, ప్రవీణ్, శ్రీనివాస్‌లతో పాటు మరో ఏడుగురిని ఆఫీస్ బేరర్స్‌గా ఎన్నుకున్నారన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో విద్యా సమస్యలపై పోరాటం చేసి మా హక్కులను కాపాడుకుంటామన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయాంబర్స్‌మెంట్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వికారాబాద్‌లో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నారు.

### పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తాండూరు రూరల్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు గ్రామజ్యోతి కార్యక్రమ ట్రైనీ ఆఫీసర్, రిటైర్డ్ ఏంఈఓ శివకుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లాపూర్‌లో గ్రామజ్యోతి కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామజ్యోతి కమిటీలు ముఖ్యమన్నారు. గ్రామస్తులు అందరూ కలిస్తేనే గ్రామం బాగుంటుందని అన్నారు. గ్రామంలోని ప్రజలు ఇళ్లవద్ద ఇష్టం వచ్చినట్లు చెత్త వేయవద్దన్నారు. గ్రామజ్యోతి కమిటీలు ఏ విధమైన పనులు చేయాలో వివరించారు. ముఖ్యంగా ఎప్పటికప్పుడు మురుగు కాల్వలను తొలగించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీల్లో గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో గ్రామజ్యోతి కమిటీలను శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

## ఇంటర్వ్యూ



దేవయ్య
ఐకేపీ ఏపీఎం, ధారూరు

**అంశం: స్త్రీనిధి రుణాల మంజూరు**

ప్రశ్న: మండలంలో స్త్రీనిధి రుణాలు మంజూరు చేస్తున్నారా?
జవాబు: అర్హతగల గ్రామ సంఘాలకు స్త్రీనిధి రుణాలు మంజూరు చేస్తాం.
ప్రశ్న: ఇప్పటివరకు ఎన్ని స్త్రీనిధి రుణాలు మంజూరు చేశారు?
జవాబు: మండలంలో నాలుగు గ్రామాల్లోని సంఘాలకు రూ.6.21 కోట్లు మంజూరయ్యాయి.
ప్రశ్న: మండలంలో రుణ లక్ష్యం ఎంత?
జవాబు: మండలంలో 414 సంఘాలకు ఈ ఏడాది రూ.7.16 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.
ప్రశ్న: ఎన్ని రుణాలు మంజూరు చేశారు?
జవాబు: రూ.1.62 కోట్లు రుణాలు అందజేశాం. ఇంకా రూ.6.16 కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉంది.
ప్రశ్న: రుణాల మంజూరులో జాప్యం జరుగుతోంది ఎందుకు?
జవాబు: ధారూరు ఎస్‌బీహెచ్ పరిధిలో బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వడంలేదు. దీనికి కారణంగా కొన్ని సంఘాలకు రుణాల మంజూరులో జాప్యం జరుగుతోంది.
ప్రశ్న: ఈ బ్యాంకు పరిధిలో ఎన్ని సంఘాలకు ఎంత రుణం ఇవ్వాల్సి ఉంది ?
జవాబు: ధారూరు ఎస్‌బీహెచ్‌లో 53 సంఘాలకుగానూ రూ.2.18 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.
ప్రశ్న: మొండి బకాయిలు ఎన్ని ఉన్నాయి?
జవాబు: మొండి బకాయిలు రూ.4.85 కోట్లు ఉన్నాయి.
ప్రశ్న: మొండి బకాయిలను వసూలు చేస్తున్నారా?
జవాబు: ఇప్పటి వరకు రూ.2.86 కోట్లు వసూలు చేశాం.

– ధారూరు

## టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, నాయకులు

ధారూరు:

మండల కేంద్రంలో టీయూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ బాబుసింగ్, జిల్లా అధ్యక్షుడు ఊర్రేళ్ల విఠల్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర్రేళ్ల విఠల్ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన నిర్వహించ తలపెట్టిన ఆయూత ధర్మ దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటయ్య, రాజేందర్, భాస్కర్, విష్ణువర్ధన్, జగదీష్, యాదయ్యలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు విస్మరించిన ప్రభుత్వాలు




స్టేట్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి శరణప్ప

- తాండూరులో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలి
- సమాన పనికి సమాన వేతనం కల్పించాలి
- ఏఐటీయూసీ నాయకుల డిమాండ్

కరన్‌కోట్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను విస్మరించాయని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శరణప్ప విమర్శించారు.హైదరాబాద్‌లోని ఏఐటీయూసీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన స్టేట్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతంలో వేలమంది కార్మికులు ఉన్న ప్రభుత్వం ఇప్పటివరకు తాండూరులో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుచేయకపోవడం శోచనీయం అని ప్రభుత్వం వెంటనే తాండూరులో ఆస్పత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాండూరు ప్రాంతంలో ఉన్న సిమెంటు కర్మాగారాల కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. కార్మికులకు ఏఐటీయూసీ అండగా ఉండి వారి తరపున ఎల్లప్పుడూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు నర్సింహన్, రత్నాకర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్‌ఎన్.తివారి ఉన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews